6-11Pg1exHMNWJQE.qxd:6-11Pg1exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 278 పేజీలు: 14 వెల: 6.50

**అతివాద శక్తులకు కెనడాలో ఆశ్రయం!**

**ఢిల్లీలో అదుపుతప్పిన వాయు కాలుష్యం**

5లో



## 'పట్టం' ఎవరికో?



### ఆసక్తికరంగా అమెరికా పోలింగ్

### వివిధ రాష్ట్రాలలో ఓటుహక్కు వినియోగించుకొంటున్న ప్రజలు

### డిక్స్‌విల్లేలో వెల్లడైన తొలి ఫలితం

### కమల, ట్రంప్‌కు చెరో మూడు ఓట్లు

### తుది ఫలితాలకు మరికొన్ని రోజులు పట్టే అవకాశం

**వాషింగ్టన్, నవంబరు 5:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మొదలైంది. అధ్యక్ష పదవికి డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పోటీపడుతున్నారు. మంగళవారం పోలింగ్ మొదలైన కొన్ని గంటలకే అక్కడి ఓ చిన్న కౌంటీలో కౌంటింగ్ కూడా పూర్తయింది. అమెరికా వ్యాప్తంగా అధ్యక్ష ఎన్నికలు అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం ప్రారంభం కానుండగా ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ సమయాలు వేర్వేరుగా ఉన్నాయి. అమెరికాలో వివిధ కాలమానాల ప్రకారం కొన్ని రాష్ట్రాల్లో ఉదయం ఆరు గంటలకు, మరికొన్ని రాష్ట్రాల్లో ఏడు, ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలవుతుంది. న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్రంలో ఉదయం ఆరు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా డిక్స్ విల్లే నాచ్ ప్రాంతంలో మాత్రం అతి తక్కువ ఓట్లు ఉండటంతో నవంబర్ 5వ తేదీలోకి అడుగుపెట్టిన కొన్ని గంటలకే పోలింగ్ నిర్వహించి కౌంటింగ్ కూడా పూర్తి చేశారు. మొత్తం 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్న అమెరికాలో పోలింగ్ రేపు ఉదయం 1:30 వరకు కొనసాగనుంది. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపడతారు. తుది ఫలితాలు వచ్చేందుకు కొన్ని రోజుల >>2

# సాగుకు మరింత చేయూత

### సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలి

### ప్రకృతి సేద్యానికే ముందుముందు పెద్దపీట

### రబీ నుంచి రైతులకు పాతపద్ధతిలో పంట బీమా: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతును నిలబెట్టి సాగును మరింత ప్రోత్సహించేందుకు అవసరమైనన్ని నూతన విధానాలను రాష్ట్రంలో వ్యవసాయశాఖ అమలు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. వ్యవసాయ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్షను నిర్వహించారు.నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను వినియోగించి రైతులకు సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా సిఎం అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు ఐటి ఎలా అయితే గేం ఛేంజర్ అయ్యిందో రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయం కూడా గేం ఛేంజర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రకృతి సేద్యంలో ఎపి పయనీర్‌గా నిలవాలని దీనికి టెక్నాలజీని జోడించడం ద్వారా అనూహ్య, అద్భుత ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. ప్రకృతి సేద్యం- అగ్రిడీప్ టెక్ విధానంతో దేశానికి ఎపి వ్యవసాయ రంగంలో దిక్సూచి అయ్యేలా చేయాలని అందుకు అవసరమైన ప్రణాళికలను అమలు చేయాలని సిఎం ఆదేశించారు. ఖర్చులు గణనీయంగా పెరిగి రైతులకు సాగు భారంగా మారిన పరిస్థితుల్లో టెక్నాలజీ ద్వారా ఆ ఖర్చులు తగ్గించాలని అన్నారు.

పంటల సాగులో డ్రోన్లకు కేంద్ర ప్రభుత్వం రూ.8 లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందని తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కూడా కల్పిస్తుందని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సిఎం సూచించారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు డ్రోన్‌లపై శిక్షణ ఇచ్చి డ్రోన్ పైలెట్లుగా తీర్చిదిద్దితే ఇదొక కుటీర పరిశ్రమ అవుతుందన్నారు. గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రకృతి సేద్యాన్ని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని తెలిపిన అధికారులు ప్రకృతి సేద్యంతో సాగయ్యే పంటలు సాధారణ పంటల కంటే ఎక్కువగా వరదలు, విపత్తులను తట్టుకుంటున్నట్లు పరిశీలనలో తేలిందని అధికారులు వివరించారు. రెండు నెలల క్రితం వచ్చిన భారీ వర్షాలు, వరదల సమయంలో చేసిన స్టడీలో ఈ విషయాలు వెలుగు చూశామని తెలిపారు.



ఒకే ప్రాంతంలో పక్క పక్కనే ప్రకృతిసాగు, సాధారణ సాగు చేసిన ఒకే రకమైన పంటలు వరదలకు దెబ్బతిన్న శాతాన్ని పరిశీలించి తాము ఈ అంశంపై నివేదిక సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. వరదల కారణంగా కెమికల్ ఫార్మింగ్ జరిగే పంటలు 100 శాతం దెబ్బతింటే ఆ పక్కనే ఉన్న ప్రకృతి వ్యవసాయం కింద సాగయ్యే పంట 10 శాతం మాత్రమే దెబ్బతిన్నట్లు తాము గుర్తించామని అధికారులు తెలిపారు.

ఇది చాలా కీలకమైన అంశమని రైతులను ప్రకృతి సాగు వైపు తీసుకువెళ్లడానికి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని సిఎం అన్నారు. ఇలాంటి సమాచారాన్ని ప్రజల వద్దకు చేర్చివారిని ప్రకృతి సేద్యం లాభాల గురించి తెలుసుకునేలా చేయాలని సిఎం చెప్పారు. అంతకముందు అధికారులు పంట ఉత్పత్తుల పెంపు సాగు విస్తీర్ణం పెంపు, భూసార పరీక్షలు వంటి అంశాల్లో తీసుకున్న చర్యలను సిఎంకు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా భూసారపరీక్షలు చేసి రైతులకు అవసరమైన పోషకాలు అందించే పరిస్థితి రావాలని సిఎం అన్నారు. జులై నెలలో జరిగిన పంటనష్టానికి సంబంధించి రూ.37 కోట్లు రైతులకు పరిహారం కింద చెల్లించాల్సి ఉందని అధికారులు చెప్పగా ఆ నిధులు విడుదలకు సిఎం అంగీకారం తెలిపారు. సెప్టెంబరు నెలలో వచ్చిన వరద >>2

# పోలీసు శాఖ మరింత పటిష్టం

### రాష్ట్రంలో ఎక్కడ అఘాయిత్యాలు జరిగినా కఠినంగా అణచివేస్తాం

### నార్కోటిక్స్ కట్టడికోసం మంత్రులతో సబ్‌కమిటీ

### చట్టాలకు అనుగుణంగా పనిచేయాలి: రాష్ట్ర హోంమంత్రి అనిత, డిజిపి తిరుమలరావు



ప్రతిభకనబరిచిన డీఎస్పీలకు పతకాలు అందజేస్తున్న హోం మంత్రి అనిత

**అనంతపురం, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ద్వారకా తిరుమల రావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రొబేషనరీ డీఎస్పీల దిశానిర్దేశం చేశారు.

**శాంతిభద్రతలను పరిరక్షించండి: హోంమంత్రి అనిత**

రాష్ట్ర శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించి ఇందులో భాగస్వామ్యం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఇన్ని రోజులు కష్టపడి తమ కలలు, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి విధుల్లో చేరబోతున్న నూతన డిఎస్పీలందరికీ హృదయకపూర్వక అభినందనలు తెలిపారు. పోలీసుల ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదన్నారు. ఇందులో 24 గంటల పాటు విధుల్లో ఉంటారన్నారు. బాధితుల పట్ల సానుభూతి, విధిపట్ల అంకితభావం కలిగి ఉండాలని అన్నారు. పోలీసు శాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖ నిర్వీర్యమయ్యిందన్నారు. ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైన మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే ముఖ్యమంత్రి ఆయా జిల్లాల ఎస్పీలతో >>2

## నేడు కేబినెట్ సమావేశం

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశం ఈ నెల6వ తేది బుధవారం జరుగుతుంది.ఉదయం 11గంటలకు ఈ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982బిల్లు ప్రతిపాదనపై కేబినెట్ కీలకంగా చర్యిస్తుంది. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ అక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గత ప్రభుత్వ హయంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయినట్లు ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ఇందుకు సంబంధించి పలు ఫిర్యాదులను తాజా ప్రభుత్వానికి వచ్చాయి. ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో 80శాతం భూ అక్రమణలపైనే ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రస్తుత చట్టంతో భూ అక్రమణదారులపై చర్యలు తీసుకునేందుకు ఇబ్బందులున్నాయని ప్రభుత్వ భావిస్తోంది.

దీని స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది,కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ బిల్లు-2024 తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం సిద్దమవుతుంది. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టులో బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పించడం తదిరంశాలపై మంత్రి వర్గం చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



మంగళవారం ఇంటర్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్

# మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటు

### ఇంటర్ విద్యపై సమీక్షలో మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబరు 5,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ కళాశాల్లో విద్యా ప్రమాణాల పెంపునకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు ఉండవల్లిలోని నివాసంలో ఇంటర్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కాలేజీల్లో స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాలన్నారు. ప్రవేటు కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఐఐటి, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పోటీలను దినపత్రికల్లో ప్రచురించేలా కసరత్తు చేయాలన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకుఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం వల్ల 15వేల వరకు అడ్మిషనుల పెరిగాయనే విషయాన్ని అధికారులు మంత్రికి >>2



## ప్రైవేటు ఆస్తుల స్వాధీనం హక్కు రాష్ట్రాలకు లేదు..

### సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు

### కొన్ని కేసుల్లో మినహాయింపు: సిజెఐ చంద్రచూడ్

### ప్రైవేటు ఆస్తి సమాజవనరు కాదన్న న్యాయస్థానం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8.1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించవచ్చా? అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేట్ ఆస్తి సమాజ వనరు కాదు. అన్ని ప్రైవేట్ ఆస్తులూ సమాజ వనరులే ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడింది. 1950ల్లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయీకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేట్ పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా >>2

## డిసెంబరులో లక్ష గృహప్రవేశాలు: సిఎం

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** డిసెంబరులో లక్ష గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. గృహ నిర్మాణ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 2029 నాటికి అర్హులైన అందరికీ ఇల్లు నిర్మించే లక్ష్యంతో పని చేయాలని సిఎం అన్నారు. రాష్ట్రంలో పిఎంఎవై 2.0 పథకం ప్రారంభించేందుకు కేంద్రంతో ఎంఓయూ కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక పిఎంఎవై అర్బన్ కింద 58,578 ఇళ్లు పిఎంఎవై గ్రామీణం కింద 17,197 ఇళ్లు నిర్మించినట్లు అధికారులు సిఎంకు వివరించారు.

లక్ష ఇళ్లు డిసెంబరు నాటికి పూర్తవుతాయని లబ్దిదారులకు ఇంటి తాళాలు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులకు సిఎంకు వివరించారు. 2026 నాటికి మరో 7.60 లక్షల ఇళ్లనిర్మాణం పూర్తిచేయాలని సిఎం ఆదేశించారు. డ్రోన్ల ద్వారా ఇళ్ల నిర్మాణ నాణ్యత >>2

# అసెంబ్లీ సమావేశాలు 11 నుంచి

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర 16వ శాసనసభ రెండో సమావేశాలు, శాసనమండలి 46వ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నట్టు గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. వాటి వివరాలను అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ వెల్లడించారు. రెండు సభలు కూడా ఆ రోజున ఉదయం 10 గంటలకు సమావేశమవుతాయని పేర్కొన్నారు.



# సంస్కరణలు ఇంకా ఎప్పుడు?

**భక్తులకు త్వరిత దర్శనం సాకారమవుతుందా?**

**తాగునీటి సమస్యకు ఏదీ పరిష్కారం?**

**విఐపి బ్రేక్ దర్శనాలు కుదిస్తారా! కొనసాగిస్తారా?**

**నేడు కొలువుదీరనున్న టిటిడి కొత్త బోర్డు**

**పి.పద్మనాభమ్/తిరుమల:**

ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలన వ్యవహారాలు పర్యవేక్షణతో బాటు కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కొలువుదీరుతున్న 54వ ధర్మకర్తలమండలి ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ సవాళ్లను బుధవారం తిరుమలలో ప్రమాణస్వీకారం చేయనున్న ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడుతో బాటు కొందరు పాత,కొత్త సభ్యులు ఎలా ఎదుర్కొనున్నారనేది భక్తుల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా రోజువారీగా లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నా....85వేలమందికి మహాలఘులోనే శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. సామాన్యభక్తులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఎంతో దూరం నుండి కొండకు వస్తున్నా సంతృప్తికరంగా వారికి స్వామివారి దర్శనం వీలైనంత తక్కువ సమయంలో చేయించాలనేది కొలువుదీరుతున్న బోర్డు ఆకాంక్ష.మరీ ఈ నూతన విధానం అమలుకావడానికి ఆటంకాలను అధిగమించేలా బోర్డు కార్యాచరణ రూపొందించుకోవాలి. ఇందుకు రోజువారీగా జారీ అవుతున్న విఐపి బ్రేక్ దర్శనాలను కుదించడంగానీ, లేకుంటే ఈ దర్శనాలను ఆన్‌లైన్ చేయడంగానీ చేస్తే సామాన్యభక్తులకు కొంత ఊరటకలిగించినట్లవుతుందనేది పలువురు అభిప్రాయం.

ఇప్పటికే తిరుమలలో ప్రైవేట్ పిఆర్ఒల పేరుతో అనధికారికంగా చలామణి అవుతున్న వారి ఆగడాలకు చరమగీతం పెడతారా?లేక అనధికార పిఆర్ఒలను కొనసాగిస్తారా అనేది కూడా ఇప్పుడు బోర్డు ముందు పెద్ద సవాల్. ప్రతి హిందు భక్తుడు ఒక్కసారైనా లేక వీలైతే మరొకసారి ఆపదమొక్కుల వాడు...అనాధరక్షకుడు,ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని తనివితీరా వీక్షించాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు. అయితే ఇదీ ఇప్పటి పరిస్థితుల్లో సామాన్యభక్తులకు సాధ్యం కాదనేది వినిపించే ఆవేదన. సాధారణ రోజుల్లోనేగాక వారాంతం, ప్రత్యేక పర్వది >>2



మంగళవారం మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని హౌస్ అరెస్టు చేస్తున్న పోలీసులు

## మాజీమంత్రి కాకాని హౌస్ అరెస్టు

**నెల్లూరు రూరల్ (నెల్లూరు), నవంబరు 5, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రైతులతో కలిసి కనుపూరు కాలువ పనులను పరిశీలించేందుకు వెళుతున్న కాకాని గోవర్దన్ రెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కాకాని గోవర్ధన్ రెడ్డికి వాగ్వాదం నెలకొంది. పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలు ఆయన అభిమానులు ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు. ఆయన నివాసం వద్ద కాసేపు ఉద్రికత నెలకొంది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కోసం వెళుతున్న తనని అడ్డుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని పోలీసులు ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా అవినీతిని అడ్డుకునేందుకు వెళుతున్న నన్ను ఆపడం సరైన పద్ధతి కాదని పోలీసులకు తెలిపారు.

మంగళవారం ఆయన డైకస్ రోడ్డులోని ఆయన నివాసంలో కాకాని గోవర్ధన్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి శాసన సభ్యులు చంద్రమోహన్ రెడ్డి అవినీతిని బట్టబయలు చేస్తాననితెలిసే పోలీసులు నన్ను అడ్డుకున్నారని అన్నారు. గతంలో సర్వే >>2



మంగళవారం న్యూఢిల్లీలో బౌద్ధ శిఖరాగ్ర సమావేశానికి హాజరైన రాష్ట్రపతి ముర్ము

# ఇంకా ఎప్పుడు?

>>నాల్గో తిరుమలేశుని దర్శనం కోసం అశేషసంఖ్యలో భక్తులు వస్తుంటారు. 50వేలమంది భక్తులు దాటితే ఆలయం వెలుపల కిలోమీటర్ల క్యూలైన్లు వ్యాపిస్తాయి. గంటలతరబడి నిరీక్షిస్తూ వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోనికి వేచేకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. దీన్ని మరింత తక్కువ సమయంలో సులభంగా ఆలయంలోనికి చేరుకునే విధానం అమలుచేయాల్సిన అవసరం ఉంది. ఇక భక్తుల సంఖ్యకు తగ్గట్లు వసతి కల్పన గగనంగా మారింది. 40వేలమంది భక్తులకు తిరుమలలో వసతి సౌకర్యం ఉంది. ఆ సంఖ్యదాటితే సామాన్యభక్తులు వసతికోసం తిప్పలు తప్పడంలేదు.

**శాశ్వతతాగునీటి సమస్య పరిష్కారం చూడాలి:**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది భక్తులు వస్తున్నారు. ప్రతిరోజూ 32లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. తిరుమలలోని గోగర్భండ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార ప్రాజెక్టుల 13,495గ్యాలన్ల నీటి సామర్థ్యం కలిగివున్నాయి. శేషాచలంకొండల్లోని తిరుమల ప్రాధాన్యత దృష్ట్యా శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి "బాలాజీ రిజర్వాయర్" చేపట్టాల్సిన అవసరం ఉంది 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని టిటిడి పాలకమండలి చర్చించి సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తిరుపతి కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను నిర్మిస్తే తిరుమల తాగునీటి అవసరాలకు నీటి కొరత తలెత్తదనేది భావించారు. 2018లో కొంతవరకు పనులు మొదలయ్యాయి. 2019లో ప్రభుత్వం మారడంతో ఈ రిజర్వాయర్ పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయి. 2021,2022లోనూ ఈ రిజర్వాయర్ చేపట్టాల్సిన అవసరాన్ని టిటిడి పాలకమండలి గుర్తించింది.అయితే పనులు మాత్రం చేపట్టలేదు. ప్రస్తుతం 54వ టిటిడి బోర్డు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు. ఇక శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు విరాళంగా ఇచ్చిన ఆస్తులతోపాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం చర్యలుతీసుకోవాలి. ఇందులో భాగంగా దేవునికి చెందిన ఆస్తుల అన్యాక్రాంత మైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారుచేయడంతో ఈ స్థలాలను కలిగివున్న వారిని గుర్తించి ఆ విషయం పరిశీలించాల్సి ఉంది. హిందూ ధార్మికతను ప్రపంచవ్యాప్తం చేయడానికి, టిటిడి నిర్వహిస్తున్న విద్య,వైద్యాలయాలపై కూడా నూతన బోర్డు సానుకూలంగా నిర్ణయాలు తీసుకుని మంచి చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. తిరుమల ఆలయ పవిత్రతను మరింత ఇనుమడింప జేయడానికి బిఆర్‌నాయుడు సారథ్యంలోని బోర్డు ఎలాంటి నిర్ణయాలు తీసుకోనుందనేది చూడాల్సిందే.



మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ

# సిఎంను కలిసిన ఎమ్మార్పీఎస్ నేత

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సిఎం చంద్రబాబును మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనతో పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం మంద కృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 32అంశాలపై చంద్రబాబుకు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఎస్సీ వర్గీకరణతో సహా వివిధ అంశాలపై గంటపాటు చర్చించామన్నారు.వాటిపై సిఎం చంద్రబాబు సానుకూలతను చూపించారన్నారు. ఎపిలో కూటమి గెలుపులో ఎమ్మార్పీఎస్ భాగస్వామ్యం ఉందని గుర్తించాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కలిసి నాలుగో స్తంభంగా తాము పనిచేసామన్నారు. మాదిగలకు అన్ని చోట్లా భాగస్వామ్యం కల్పించాలనేదే తమ లక్ష్యం అన్నారు. మంద కృష్ణతో పాటుగా పలువురు కీలక ఎమ్మార్పీఎస్ నేతలు చంద్రబాబును కలుసుకున్నారు.

# ఇంటర్ కళాశాల ఏర్పాటు

>>వివరించారు.వచ్చే ఏడాది 2లక్షల వరకు అడ్మిషన్లు పెరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. జూనియర్ కాలేజీల్లో వసతులు పెంచడంతోపాటు విద్యార్థుల హాజరుపై సమీక్ష, ప్రోగ్రెస్ కార్డులను అందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్,డైరెక్టర్ విజయరామ రాజు,ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా,సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**'పకడ్బందీగా మెగా డీఎస్సీకి ఏర్పాట్లు చేయండి'**

రాష్ట్రంలో టెట్ 2024విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో మెగా డిఎస్సీని పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య,ఐటీ శాఖలమంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌పై మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మెగా డిఎస్సీ నిర్వహణ విధివిధానాలపై సమావేశంలో చర్చించి సాధ్యమైనంత ఎక్కువమంది అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నదే లక్ష్యమన్నారు.రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఈనెల 11వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఇందులో భాగంగా అటెండెన్ మెరుగుదల చర్యలు తీసుకోవాలన్నారు.వచ్చే ఏడాదిజిల్లా మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ కళాశాలల్లో పాస్‌పర్సంటేజ్ మెరుగుదలపై దృష్టి సారించాలన్నారు. ఆయకుకు అవసరమైతే వెనుకబడిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర పాఠశాల విద్యకార్యదర్శి కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా,సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 'పట్టం'ఎవరికో?

>> సమయం పట్టే అవకాశం ఉంది.

**డిక్స్‌విల్లే చాన్‌లో తొలిఫలితం..**

న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్రంలోని డిక్స్‌విల్లే నాచ్‌లో తొలి ఫలితం వచ్చేసింది. అక్కడ మొత్తం ఆరుగురు ఓటర్లు ఉండగా డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌కు మూడు, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మూడు ఓట్లు వచ్చాయి. 2020లో మాత్రం డెమోక్రటిక్ అభ్యర్థి జో బైడెన్ వైపు డిక్స్‌విల్లే నాచ్ ఓటర్లు మొగ్గుచూపారు. ఆ ఎన్నికల్లో ఆయనే విజయం సాధించడం విశేషం. డిక్స్‌విల్లే నాచ్ అమెరికా, కెనడా సరిహద్దులో ఉన్న ప్రదేశం. ఇక్కడ ప్రస్తుతం ఆరుగురు ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఎలక్షన్ డే మొదలైన తర్వాత వీరంతా స్థానిక పోలింగ్ కేంద్రం వద్ద జాతీయ గీతాన్ని ఆలపించాక ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందరూ ఓటేసిన 15 నిమిషాల తర్వాత ఫలితాలు ప్రకటించారు. 1960 నుంచి అర్ధరాత్రి ఓటు హక్కు వినియోగించుకునే సంప్రదాయం ఇక్కడ కొనసాగుతోంది. దీంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో దేశంలోనే తొలి ఫలితం ఇచ్చే ప్రదేశంగా డిక్స్‌విల్లే నాచ్ పేరుగాంచింది. దేశవ్యాప్తంగా నవంబర్ 5న పోలింగ్ మొదలవగా ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ సమయాలు వేర్వేరుగా ఉన్నాయి. ఉదయం ఆరు గంటలకు కనెక్టికట్, ఇండియానా, కెంటకీ, మైన్, న్యూహ్యాంప్‌షైర్, న్యూజెర్సీ, న్యూయార్క్, వర్జీనియా మొదలవగా, ఆరున్నర గంటలకు ఒహాయో, నార్త్‌కరోలినా, వెస్ట్ వర్జీనియా, వెర్మాంట్‌లలో, ఏడుగంటలకు అలబామా, డెలవేర్, వాషింగ్టన్ డీసీ, ఫ్లోరిడా, జార్జియా, ఇల్లినోయీ, కాన్సస్, మేరీల్యాండ్, మసాచుసెట్స్, మిషిగన్, మిస్సోరి, పెన్సిల్వేనియా, రోడ్ ఐల్యాండ్, సౌతకరోలినా, టెన్నెసీ, 8 గంటలకు ఆరిజోనా, అయోవా,లూసియానా, మిన్నెసోటా,సౌత్ డకోటా, నార్త్ డకోటా, ఒక్లహోమా, టెక్సాస్, విస్కాన్సిన్‌లలో పోలింగ్ కొనసాగింది. ఒక్కో రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు వేర్వేరుగా ఉంటాయి.

# లక్ష గృహాప్రవేశాలు

>> మెజర్మెంట్స్ తీసుకునేందుకు గృహ నిర్మాణ శాఖ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిందని అధికారులు వివరించారు. ఇదే సాంకేతికతను పెద్ద లేఅవుట్లలో కూడా వినియోగించాలని సిఎం ఆదేశించారు. ఆయా శాఖల సమన్వయంతో అన్ని లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. 597 మందిని డిప్యుటేషన్ ద్వారా గృహ నిర్మాణ శాఖలోకి తీసుకునేందుకు సీఎం అంగీకారం తెలిపారు.

# కాకాని హౌస్ అరెస్టు

>> పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు ఈ నాడు సోమిరెడ్డిని అడ్డుకోలేదని తెలిపారు. ఆరోజు నేను సోమిరెడ్డిని అడ్డుకొని ఉంటే అల్లిపురం నుండి బయటకు వచ్చే పరిస్థితి కాదని తెలిపారు.

సర్వేపల్లి ఎమ్మెల్యేగా సోమిరెడ్డి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నవంబరు 11వ తేదీ వరకు టెండర్లు గడుపు ఉన్న నామమాత్రంగానే ముందుగా పనులు ప్రారంభించి ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు స్కెచ్ వేశారని అన్నారు. పోలీసులు సోమిరెడ్డి అవినీతికి భద్రత కల్పిస్తున్నారని ప్రశ్నించారు.

సోమిరెడ్డి దోపిడి ప్రజలకు తెలియజేయాలని బయలుదేరుతున్న తనను అడ్డుకోవడం కూటమి ప్రభుత్వ నైజం బయట పడిందని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లిలో ఎమ్మెల్యే అవినీతిపై పోరాటం కొనసాగుతుంది తప్ప పోలీసులు అడ్డుకున్న ఎవరు ఏమీ చేసినా అవినీతిని అరికట్టే వరకు వదిలిపెట్టె ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# మద్దెల చెరువు సూరి హత్య కేసులో భాను కిరణ్‌కు బెయిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు5:** మద్దెల చెరువు సూరి హత్య కేసులో నిందితుడు భాను కిరణ్‌కు బెయిల్ మంజూరైంది. సిఐడీ ఆమ్స్ యాక్ట్ కేసులో బెయిల్ లభించింది. అయినప్పటికీ జీవిత ఖైదు కేసులో భాను జైల్లోనే ఉండవన్నారు.సూరి హత్య కేసులో భాను కిరణ్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. భాను కిరణ్ ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో ఉన్నాడు.12 సంవత్సరాలుగా భాను కిరణ్ జైల్లో ఉంటున్నాడు. జీవిత ఖైదు కేసులో భాను కిరణ్ సుప్రీంను ఆశ్రయించాడు. స్థానిక కోర్టులో తేల్చుకోమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జీవిత ఖైదు కేసు ఈనెల 11న విచారణకు రానుంది. 2011 జనవరి 4న భానుకిరణ్ చేతిలో మద్దెలచెరువు సూరి హత్యకు గురయ్యాడు. పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు, నగరంలోని సనత్‌నగర్ నవోదయ కాలనీలో భానుకిరణ్... సూరిని కాల్చి చంపేశాడు.

# స్వాధీనం హక్కు రాష్ట్రాలకు లేదు..

>> ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి అని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది.

నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగా లేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదు అని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

# మరింత చేయూత

>> లతో రైతుల పంటనష్టానికి గాను రూ.319 కోట్లు నెలరోజుల వ్యవధిలోనే చెల్లించినట్లు అధికారులు తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటి సూచనల ప్రకారం ఈ రబీ నుంచి పాత పద్ధతిలో క్రాప్ ఇన్స్యూరెన్స్ అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు అధికారులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 928101
2nd Prize Rs.7000/- 31716
3rd Prize Rs.3500/-
00201 02227 04136 13474 31526
36471 45748 47329 53580 63928
4th Prize Rs.200/-
1469 2027 2622 2666 3026
3292 7310 7545 9529 9805
5th Prize Rs.100/-
1560 1921 2010 2960 4499
5364 6652 6762 7338 7675
6th Prize Rs.50/-
0213 2105 3854 5696 7240 8666
0314 2114 3946 5753 7274 8667
0456 2200 4030 5795 7385 8672
0466 2282 4046 5817 7516 8674
0550 2751 4068 5877 7522 8806
0605 2872 4157 5899 7827 8911
0726 3119 4406 5954 7893 9036
0815 3287 4747 6357 7903 9092
0924 3384 4833 6415 7984 9097
1128 3433 4898 6477 8052 9262
1284 3497 4945 6569 8231 9572
1402 3513 5060 6601 8233 9714
1558 3562 5091 6683 8330 9718
1641 3727 5160 6803 8419 9857
1812 3739 5566 6830 8440 9914
1950 3740 5632 6956 8445
2055 3749 5636 7053 8549

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 329569
2nd Prize Rs.7000/- 75122
3rd Prize Rs.3500/-
10650 18543 21701 28151 29361
44257 55092 57303 65726 91709
4th Prize Rs.200/-
2114 2331 2569 2695 2959
3887 7615 8524 8721 9437
5th Prize Rs.100/-
0247 0356 0745 1112 4039
5645 6026 7310 8385 9421
6th Prize Rs.50/-
0140 1973 2916 5296 6622 8310
0349 2022 2947 5298 6700 8583
0505 2113 3178 5412 6874 8619
0619 2130 3200 5484 6930 8628
0786 2147 3262 5507 7028 8789
1024 2185 3276 5570 7138 8880
1042 2209 3320 5654 7161 9047
1095 2248 3391 6025 7175 9268
1319 2480 3892 6156 7382 9378
1373 2574 4313 6191 7523 9392
1404 2576 4367 6250 7565 9573
1411 2653 4424 6265 7570 9601
1662 2691 4510 6383 7975 9602
1665 2762 4721 6538 7985 9816
1714 2768 4725 6552 8087 9944
1741 2852 4964 6566 8247
1743 2891 5149 6575 8294

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 125309
2nd Prize Rs.7000/- 26220
3rd Prize Rs.3500/-
02320 32254 45156 59818 59834
65934 71228 73237 73645 93290
4th Prize Rs.200/-
0978 2418 3801 4252 4563
4636 4938 5363 6910 7348
5th Prize Rs.100/-
0105 0504 0599 1604 1715
3094 4647 7639 7903 8717
6th Prize Rs.50/-
0042 2318 4264 6046 7706 8921
0190 2407 4266 6104 7744 8987
0284 2460 4358 6311 7745 9164
0290 2461 4386 6358 7800 9189
0531 2492 4459 6419 7878 9283
0570 2831 4684 6558 8102 9291
0590 3056 4714 6641 8118 9480
0660 3091 4784 6690 8198 9500
0753 3449 4990 6704 8229 9639
0891 3459 5381 6737 8398 9657
1051 3572 5605 6790 8516 9672
1263 3741 5607 6872 8521 9705
1494 3768 5622 6976 8569 9729
1517 3790 5634 7006 8640 9870
1527 3874 5655 7015 8765 9960
1697 3887 5859 7169 8845
1711 4155 5910 7541 8908

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 329849
2nd Prize Rs.7000/- 99750
3rd Prize Rs.3500/-
03553 09645 12658 25815 29448
37745 43323 43590 78075 81394
4th Prize Rs.200/-
0258 0385 1961 2217 2366
4936 4965 8570 9317 9970
5th Prize Rs.100/-
1013 1274 6878 7050 8543
8742 8872 9250 9265 9339
6th Prize Rs.50/-
0167 1658 3770 5588 7248 8344
0280 1802 3781 5751 7382 8462
0442 1843 3958 5920 7396 8679
0518 1850 4237 6082 7437 8751
0525 2027 4469 6173 7438 8775
0588 2087 4582 6245 7508 8780
0593 2244 4640 6285 7544 8909
0946 2336 4658 6494 7615 9185
0965 2439 4669 6788 7628 9483
1000 2661 4673 6828 7685 9517
1009 2764 4740 6845 7794 9601
1020 2915 4928 6873 7815 9602
1023 2974 5001 6952 8088 9735
1078 3200 5036 6991 8090 9745
1089 3322 5119 7057 8202 9971
1231 3356 5159 7122 8229
1377 3631 5303 7247 8261

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 752291
2nd Prize Rs.7000/- 79691
3rd Prize Rs.3500/-
17096 29337 30782 42734 48875
48893 60859 61682 62687 75837
4th Prize Rs.200/-
1387 1832 1869 4138 6858
7087 7653 9412 9648 9824
5th Prize Rs.100/-
2147 3324 3912 4376 4960
5455 5841 7322 7607 8397
6th Prize Rs.50/-
0107 1809 3347 5232 6868 8790
0124 1856 3353 5453 6892 8907
0306 1891 3396 5742 6979 8923
0390 1925 3498 5766 7092 8953
0410 1991 3536 5811 7121 9020
0429 2028 3782 5874 7559 9075
0571 2077 3831 5899 7588 9234
0772 2268 3890 5967 7719 9249
0989 2323 3895 6006 7911 9555
1141 2348 4078 6165 8140 9586
1151 2422 4095 6287 8142 9601
1172 2550 4134 6306 8162 9867
1228 2686 4137 6441 8267 9915
1589 2714 4767 6546 8323 9945
1605 2888 4848 6692 8331 9999
1688 2996 4945 6731 8422
1724 3266 4947 6771 8567

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 448457
2nd Prize Rs.7000/- 35350
3rd Prize Rs.3500/-
00727 04143 07827 37234 49484
55134 60577 60840 71988 75169
4th Prize Rs.200/-
1401 1457 2072 4319 4818
5208 6433 7139 7783 9991
5th Prize Rs.100/-
1890 3277 5384 5810 6297
7089 8178 8732 8979 9634
6th Prize Rs.50/-
0197 1061 3186 4643 6391 8777
0233 1133 3211 4685 6495 8944
0309 1459 3453 4686 6716 9041
0314 1615 3513 4820 6987 9069
0569 1725 3556 4942 7031 9258
0593 1756 3585 5045 7339 9351
0719 1815 3737 5074 7492 9356
0778 2204 3755 5110 7700 9371
0793 2434 3940 5302 7716 9387
0800 2569 3993 5411 7754 9587
0802 2664 4016 5420 7907 9592
0879 2830 4271 5452 8094 9710
0880 2848 4356 5511 8449 9842
0919 2914 4566 5543 8629 9879
0943 2962 4571 5981 8674 9982
0979 3102 4580 6129 8717
0986 3170 4604 6273 8743

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 184376
2nd Prize Rs.7000/- 51319
3rd Prize Rs.3500/-
13019 30600 44708 67003 70909
73647 75876 76034 85823 97373
4th Prize Rs.200/-
1266 4183 6265 6494 6755
6803 6910 7732 9239 9887
5th Prize Rs.100/-
0362 1599 2813 4063 5865
7117 8523 9002 9169 9944
6th Prize Rs.50/-
0022 2054 3237 4551 5494 7767
0199 2334 3277 4552 5522 8069
0241 2399 3598 4613 5609 8170
0326 2527 3608 4659 5723 8205
0595 2547 3644 4676 5777 8304
0709 2640 3695 4698 6094 8552
1013 2650 3835 4820 6399 8573
1254 2702 3889 4862 6456 8602
1278 2735 3914 4976 6546 8936
1322 2750 3928 5007 6602 8981
1552 2776 4060 5054 6727 9038
1555 2794 4186 5066 6807 9204
1667 2835 4234 5273 6810 9221
1746 2845 4300 5285 7219 9831
1882 3049 4307 5382 7254 9925
1939 3105 4430 5410 7709
2037 3156 4452 5429 7719

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 917161
2nd Prize Rs.7000/- 92750
3rd Prize Rs.3500/-
01226 01864 02191 09796 13384
27317 41684 47360 72741 98613
4th Prize Rs.200/-
1958 1964 1981 3246 3415
3529 4632 6268 7927 9350
5th Prize Rs.100/-
0299 2188 2629 4655 6122
7617 8037 8342 9117 9358
6th Prize Rs.50/-
0002 1440 3810 5644 7306 8844
0080 1490 3878 5728 7401 9070
0343 1574 3956 5760 7786 9089
0365 1694 3997 5770 7870 9101
0632 1702 4123 5858 7928 9206
0788 2046 4277 5886 7986 9267
0791 2359 4285 6062 7997 9308
0794 2686 4674 6168 8087 9311
0865 2868 4743 6264 8090 9423
0937 2951 4760 6403 8197 9572
0987 2960 4883 6448 8269 9635
1003 3275 5152 6569 8354 9819
1214 3304 5342 6622 8396 9833
1215 3355 5416 6646 8552 9929
1244 3453 5505 6680 8625 9942
1259 3665 5524 7071 8738
1346 3673 5558 7254 8832

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 571953
2nd Prize Rs.7000/- 14908
3rd Prize Rs.3500/-
02435 20809 28689 43283 62709
76239 85125 89077 93241 95563
4th Prize Rs.200/-
0127 0882 2841 3697 5760
6611 6839 8015 8718 9624
5th Prize Rs.100/-
0457 2360 2377 3004 3866
4972 5588 5849 7483 9407
6th Prize Rs.50/-
0003 2112 3351 6006 7176 8521
0024 2123 3539 6034 7307 8642
0173 2187 3745 6116 7342 8988
0386 2200 4238 6332 7350 9209
0885 2214 4366 6398 7397 9272
0987 2242 4405 6429 7485 9277
1152 2245 4616 6448 7573 9322
1244 2316 4712 6451 7672 9410
1303 2323 4865 6481 7725 9448
1411 2351 4957 6528 7744 9452
1649 2650 5211 6600 7938 9522
1687 2682 5530 6665 8032 9537
1782 2802 5622 6666 8074 9873
1797 2803 5658 6691 8125 9933
1849 3007 5736 7109 8166 9965
1863 3311 5989 7116 8172
1929 3321 6002 7159 8417

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 855655
2nd Prize Rs.7000/- 93006
3rd Prize Rs.3500/-
01551 04364 07534 32436 38579
60571 69622 71157 82910 92880
4th Prize Rs.200/-
2964 4698 5174 5359 6423
7473 7517 8065 8615 9872
5th Prize Rs.100/-
0604 0837 1882 3391 4717
5172 6430 7209 7544 9105
6th Prize Rs.50/-
0113 1751 3885 5106 6686 8781
0358 2095 3895 5134 6728 8887
0413 2097 3920 5214 6797 8916
0432 2211 3966 5303 7018 8928
0538 2410 4127 5443 7106 9017
0540 2896 4144 5526 7145 9062
0594 2949 4171 5559 7260 9079
0628 3207 4192 5916 7447 9369
0892 3336 4217 6116 7619 9376
1132 3337 4247 6174 8102 9405
1135 3389 4452 6187 8237 9561
1212 3503 4481 6300 8270 9656
1227 3543 4666 6435 8328 9904
1282 3549 4697 6436 8400 9923
1382 3566 4743 6512 8431 9957
1665 3755 4796 6603 8623
1698 3806 4904 6618 8714

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 258509
2nd Prize Rs.7000/- 72359
3rd Prize Rs.3500/-
15578 23705 31968 44552 53421
59483 69587 77492 82074 93649
4th Prize Rs.200/-
0439 0818 1310 1556 2472
3343 3475 4679 6238 9456
5th Prize Rs.100/-
1386 3102 4359 5487 6234
6475 6683 7122 8569 9768
6th Prize Rs.50/-
0042 2820 4435 6261 7366 8910
0139 2835 4588 6316 7635 9035
0166 2860 4845 6369 7667 9097
0340 2982 4890 6467 7743 9135
0875 3026 5108 6634 7788 9171
0927 3286 5169 6656 7833 9341
0946 3314 5263 6789 7926 9391
1378 3524 5273 6834 8007 9508
1398 3554 5370 6846 8023 9515
1626 3662 5444 6899 8041 9525
1868 3677 5600 6924 8097 9617
2057 3771 5625 6981 8171 9679
2087 3797 5686 7065 8183 9694
2251 4014 5834 7132 8531 9915
2400 4044 5937 7303 8645 9984
2794 4273 6077 7311 8766
2796 4300 6105 7334 8793

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 479999
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
17498 26490 31176 56909 63429
73045 84521 84666 91638 97779
4th Prize Rs.200/-
1345 2799 4158 4494 6933
7284 7507 8187 8907 8917
5th Prize Rs.100/-
3641 4064 4876 5564 5602
5690 5907 6949 7703 8839
6th Prize Rs.50/-
0153 1696 3576 4657 6603 8866
0218 1795 3676 4661 6996 8903
0269 2108 3751 4732 7094 8926
0451 2227 3756 4802 7166 9105
0556 2379 3766 4889 7298 9161
0621 2481 3850 4907 7303 9419
0845 2488 3911 5022 7330 9504
0857 2663 3939 5188 7596 9538
0877 2703 3978 5281 7695 9646
0892 2745 4008 5402 7742 9677
1230 2796 4072 5454 7745 9730
1310 3052 4188 5512 7827 9816
1388 3077 4287 5759 7858 9928
1477 3107 4377 5837 7995 9932
1541 3284 4398 6059 8242 9975
1551 3343 4482 6206 8345
1639 3492 4572 6425 8606

# మరింత పటిష్టం

>> మాట్లాడి ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. గంజాయి మత్తులో రాజకీయ ముసుగులో ఎంతో మంది నేరాలకు ఒడిగడుతున్నారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇటీవల విజయవాడలోమ వచ్చిన వరదల్లో కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు రంగంలోకి దిగి బాధిత ప్రజలకు సేవలుఅందించడం అభినందనీయమని అన్నారు.

**ప్రొబేషనరీ డీఎస్పీలకు మరుపు రానిది: డిజిపి తిరుమలరావు**

ప్రొబేషనరీ డీఎస్పీలకు మరుపురానిదని తిరుమల రావు తెలిపారు. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని సమాజంలో అడుగిడుతున్నారని అన్నారు. కానిస్టేబుల్ నుంచి సిఐల వరకు విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. దశల వారీగా నిర్వర్తించే ప్రొబేషనరీ విధుల సందర్భంగా కింది స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు ఉన్న సాధక బాధకాలు అవగతమవుతాయని అన్నారు. చట్టాల పట్ల సమగ్ర అవగాహన కలుగుతుందన్నారు నిష్పక్షపాతంగా నిర్భయంగా రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. మానవ హక్కులనుకూడా కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడూ మరువకూడదని అన్నారు. సైబర్ ఫోరెన్సిక్ విషయంలో కొత్త టూల్స్ కొనుగోలు చేసే ప్లానింగ్‌లో ఉన్నామని అన్నారు. పెరుగుతున్న వైట్ కాలర్ క్రైం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నార్కోటిక్స్‌ల కట్టడి కోసం మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. మానసికంగా వేదనకు గురిచేసే సోషల్ మీడియా క్రైం నియంత్రణకు తగు చర్యలు చేపట్టబోతున్నామని అన్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డిఎస్పీలకు హోంమంత్రి చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్, ఐజిపి వెంకట్రామిరెడ్డి, పోలీసు శాంతిభద్రతల ఐజిపి సి.హెచ్.శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డాక్టరు షిమోషి, ఉమ్మడి జిల్లాల ఎస్పీలు జగదీస్, వి.రత్న, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలువశ్రీనివాసులు, అస్మిత్‌రెడ్డి, శ్రావణి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, జడ్పీఛైర్మన్ గిరిజమ్మ, నగర మేయరు వసీం, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకో పశువుల వసతి గృహం

## ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పశుసంరక్షణలో కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాకో పశువుల వసతి గృహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. పశుసంరక్షణ వాటి పోషణకు వీలుగా వీటిని ప్రారంభించనుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల్లో ఒక్కో వసతి గృహం ఏర్పాటుకు రూ.50 లక్షలు చొప్పున ఖర్చు చేయనుంది.

జిల్లాలోని ఏ మండలంలో వసతి గృహం ఏర్పాటు చేయాలో పరిశీలించి పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రతిపాదించనున్నారు. రైతులు అత్యవసర సమయాల్లో గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు పశువులను వసతి గృహాలకు అప్పగిస్తే నిర్వాహకులు వాటి పోషణ బాధ్యత తీసుకుంటారు. ఇందుకోసం స్వల్పంగా రుసుము వసూలు చేస్తారు. అదేవిధంగా సరైన సంరక్షణ లేక వీధుల్లో తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యే పశువులను నిర్వాహకులు వసతి గృహాలకు తీసుకెళ్లి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. వీటి ద్వారా వచ్చే పేడతో ఎరువులు వంటివి తయారు చేస్తారు. పశువులను విక్రయించేందుకు రైతులు దూర ప్రాంతాల్లోని సంతలకు వెళ్లే అవసరం లేకుండా వసతి గృహాల్లోనే క్రయ విక్రయాలకు అవకాశం కల్పించనున్నారు. దీనివల్ల వారికి రవాణా ఖర్చులు తగ్గడంతోపాటు మధ్యవర్తుల బెడద తప్పనుందని పశుసంవర్ధకశాఖాధికారులు తెలిపారు.

# పెరిగిన అర్చకుల కనీస వేతనాలు: మంత్రి ఆనం

**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ విషయాన్ని మంగళవారం విడుదలచేసిన సమాచార పత్రంలో వెల్లడించారు.రూ.50వేలు ఆదాయం దాటిన ఆలయాల్లో సనిచేసే వారి వేతనాలు పెంచుతున్నట్లు తెలిపారు. అర్చకులకు రూ.15 వేల కనీస వేతనం ఇవ్వాలని సిఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయంతో 3,203 మంది అర్చకులకు లబ్ది చేకూరుతుం దని మంత్రి వివరించారు. వేదపండితులు,వేద విద్యార్థులకు నిరుద్యోగ భృతి ద్వారా నెలకు రూ.3వేల ఆర్థిక లబ్ది చేకూరుతుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
పంచమి రా.12.41
మూల ఉ.10.59
వర్జ్యం : ఉ.9.19-11.00, 2) రా.8.54-10.33
దు.ఉ.11.37-12.23
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.5.00-5.40
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు ఏర్పడినా సోదరుల సాయంతో పరిష్కరించుకొంటారు. శ్రమానంతరం కొన్ని పూర్తిచేస్తారు.

**వృషభం :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంతానం నాకు కొంతవరకు అనుకూలం.

**మిథునం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అప్రయత్నంగా పనులు పూర్తి.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. కాంట్రాక్టులు లభిస్తాయి.

**కన్య :** అందరిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. చాకచక్యంగా కొన్ని మోసాల నుండి బయటపడతారు.

**తుల :** సంతానం నాకు సాంకేతిక విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కరించు కొంటారు. రుణాలలో ఒత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**మకరం:** చేపట్టిన వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**కుంభం:** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. ఉద్యోగులకు పదవులు, హెూదాలు పొందుతారు.

**మీనం :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

6-11Pg3exHMNWJQETR.qxd:6-11Pg3exHMNWJQETR.qxd 1/1/02 6:43 AM Page 1



# రాష్ట్రంలో ప్రాంతాల వారీగా మధ్యాహ్న భోజనం మెనూ

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ప్రాంతాల వారీగా మెనూ అమలుచేస్తే బాగుంటుందని పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. ఆహారపు అలవాట్లను అనుసరించి మూడు ప్రాంతాలకు మూడు మెనూలను అమలు చేయున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై నిర్వహించిన ట్రైనింగ్ కేంద్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోన శశిధర్ మాట్లాడుతూ ఇప్పటివరకు అమలు చేస్తున్న మెనూలో పోషకాలు ఎంత వరకు ఉంటున్నాయి. కొన్నింటిని పిల్లలు ఎందుకు ఆసక్తిగా తినడం లేదనేది తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో జిల్లా నుంచి ఆరుగురు చొప్పున పాఠశాలల్లో వంట చేసేవారిని తీసుకొచ్చి, ప్రాంతాల వారీ వంటకాలతో మెనూ తయారు చేయించారు. వంట వారు తయారుచేసిన ఆహార పదార్థాలను కార్యదర్శి కోన శశిధర్ పరిశీలించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికంగా లభించే కూరగాయలతో పోషకాహారం పెడితే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది. ప్రస్తుతం ఉన్న బడ్జెట్లోనే కొత్త మెనూను రూపొందించాలి అని పేర్కొన్నారు.

# కృష్ణా నదీ యాజమాన్య మండలిపై ఒకే ధర్మాసనానికి ఏపి, టిజి ప్రభుత్వాల రిట్ పిటిషన్లు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణానది యాజమాన్య మండలి పై ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు వేర్వేరుగా దాఖలు చేసిన రెండు రిట్ పిటిషన్లపై ఒకే ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ అభయ్ ఎస్.ఒక జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. కేఆర్ఎంబీ న్యాయపరిధిపై కేంద్ర ప్రభుత్వం జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్ సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వేసిన కేసు విచారణ నుంచి గత నెల 18న జస్టిస్ సంజయ్‌కుమార్ వైదొలిగిన నేపథ్యంలో ఆ కేసు సోమవారం జస్టిస్ బి.ఆర్. గవాయి, జస్టిస్ కె.వి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. అయితే ధర్మాసనం ఇరువైపుల వాదనలు వినకుండానే కేసు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. మరో వైపు కేఆర్ఎంబీ పరిధిని నిర్దేశిస్తూ కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం శ్రీశైలం నాగార్జునసాగర్ నిర్వహణను దానికి అప్పగించేలా ఆదేశించాలంటూ ఏపీ ప్రభుత్వం జారీచేసిన మరో రిట్ పిటిషన్ సోమవారమే జస్టిస్ అభయ్ ఎస్.ఒక జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌ల ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దాఖలుచేసిన కేసు ఈ కేసులోని అంశాలు ఓవర్‌ల్యాప్ అయ్యే అవకాశమున్నట్లు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీంతో ఈ రెండు కేసులనూ ఒకే ధర్మాసనం విచారణ చేపట్టేలా లిస్ట్ చేయాలని ఈ విషయాన్ని పరిపాలనాపరంగా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీని జస్టిస్ అభయ్ ఎస్.ఒక ఆదేశించారు.

తెలంగాణ కేసు గురువారం మధ్యాహ్నం జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వం లోని ధర్మాసనం ముందుకు విచారణకు రానున్న నేపథ్యంలో ఏపీ కేసు కూడా అదే ధర్మాసనం ఎదుటకు వచ్చే అవకాశముంటుందని న్యాయవాదులు పేర్కొన్నారు.

# ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసు సుప్రీం కోర్టును ఆశ్రయించిన విద్యాసాగర్

**విజయవాడ,నవంబరు5 ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కాదంబరి జెత్వాని కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తన అరెస్ట్‌ను సమర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత నెల 10న ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టులో విద్యాసాగర్ సవాల్ చేసారు. విద్యాసాగర్ పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ అరవింద కుమార్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. ట్రయల్ కోర్టులో ఇప్పటికే బెయిల్ అప్లికేషన్ దాఖలు చేసినట్లు సుప్రీం కోర్టుకు విద్యాసాగర్ తరపు న్యాయవాదులు చెప్పారు. బెయిల్ అప్లికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని విద్యాసాగర్ న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు. మూడు వారాల్లో బెయిల్ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని లోయర్ కోర్టుకు ధర్మాసనం మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రతివాదులకు సుప్రీంకోర్టు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# తిరుమల సమాచారం

## 9న తిరుమలేశునికి పుష్పయాగం

### ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు పుష్పయాగ మహోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకు 8వతేదీ శుక్రవారం అంకురార్పణ జరుగుతుంది. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో ఉత్సవర్లకు వేదమంత్రాలతో పుష్పార్చన చేస్తారు. ఏడుకొండలస్వామికి ఈ ఏడాది జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, పరిచారకులు, భక్తుల వల్ల ఏదేని జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహించడం సంప్రదాయం. 9వతేదీ ఉదయం సంపంగిప్రాకారంలోని కల్యాణమండపంలో ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి పుష్పయాగం చేస్తారు. కల్యాణోత్సవం, ఊం జల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి.

# మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఐదేళ్ల క్రితం జరిగిన ఒక వ్యక్తి హత్య కేసులో తుని రూరల్ పోలీసులు రాజాపై కేసు నమోదు చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించగా ఎదురుదెబ్బతగిలింది. తుని నియోజకవర్గం తొండంగి మండల పాత్రికేయరంగంలో పనిచేస్తున్న కాతా సత్యనారాయణ 2019 అక్టోబరు 15 న రాత్రి 7 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై ఎస్.అన్నవరంలోని ఇంటికి వెళ్లున్నారు. అక్కడి లక్ష్మీదేవి చెరువుగట్టుపై కొందరు దుండగలు




అడ్డగించి కత్తులతో నరికి చంపారు. హత్యకు దాడిశెట్టి రాజా సూత్రధారి అనేది మృతుని కుటుంబీకుల ఆరోపణగా ఉంది. వారి ఫిర్యాదుతో తుని రూరల్ పోలీసుల కేసు నమోదు చేశారు. ఈ కేసులో దాడిశెట్టి సహా ఆరుగురిని నిందితులుగా చేర్చారు. రాజా మంత్రి అయ్యాక దర్యాప్తు ముందుకు సాగలేదు. 2023 లో ఛార్జిషీటులో ఆయన పేరు తప్పించారు. నింది తులను శిక్షించాలంటూ సత్యనారాయణ సోద రుడు, న్యాయవాది కాతా గోపాలకృష్ణ పోరా డారు. రాజాపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్‌హెచ్ఆర్‌సీతోపాటు హైకోర్టును ఆశ్రయించారు. తుని నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర వచ్చి నప్పుడు నారా లోకేశ్‌ను కలిసి న్యాయం చేయా లని విన్నవించారు. కూటమి ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని లోకేశ్ అప్పట్లో భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో దాడిశెట్టి రాజాపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# దీపం-2కు భారీ స్పందన

## 1682646 బుకింగ్, నేటివరకు 646350 సిలిండర్లు డెలివరీ చేసిన ప్రభుత్వం

## ఇప్పటివరకు రూ.16.97కోట్ల సబ్సిడీ లబ్దిదారుల ఖాతాల్లో జమ

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దీపం-2 పథకం కింద మహిళల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి భారీ స్పందన లభిస్తోందని పౌరసరఫరాశాఖాధికారులు వెల్లడించారు. గత నెలల్లో దీపావళి కానుకగా లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఇప్పటివరకు మొ త్తం 1682646 సిలిండర్లు బుకింగ్ చేసుకోగా ఇప్పటి వరకు 646350 సిలిండర్లు డెలివరీ చేయడం జరిగింది. ఇప్పటివరకు సిలిండర్స్ బుక్ చేసుకున్న లబ్దిదారులకు రూ.38.07 కోట్ల సబ్సిడి అందించాల్సి ఉండగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.16.97 కోట్ల సబ్సిడీ లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసింది. 4.11.2024 తేదీన ఒక్కరోజు దీపం-2 పథకం కింద రూ.64980 గ్యాస్ సిలిండర్లు బుక్ కాగా 17313 సిలిండర్లు డెలివరీ చేశారు. 3.11.2024 తేదీన ఒక్కరేజో 629037 సిలిండర్లు డెలివరీ చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల నిమిత్తం ఏర్పాటు చేసిన 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఇప్పటివరకు 3660 కాల్స్ రాగా వాటికి పరిష్కారం చూపడం జరిగింది.



భారత తొలి మంగళయాన్ ప్రయోగం

# మార్స్ మిషన్ ప్రయోగానికి 11 యేళ్లు పూర్తి

**శ్రీహరికోట (తడ), నవంబరు 5 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మార్స్ ఆర్బిటర్ మిషన్ (ఎంఓఎం) ప్రయోగించి 11 ఏళ్ల పూర్తయినట్లు ఇస్రో గుర్తు చేసింది. 2013లో శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి ఎక్స్ఎల్ సి25 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అప్పట్లో అతి తక్కువ ఖర్చుతో మార్స్‌ని ప్రయోగించిన దేశంగా ఇండియా ప్రశంసలు అందుకుంది. తొలి ఆసియా దేశంగాను, ప్రపంచంలోనే నాలుగవ దేశంగాను మార్స్‌ను ప్రయోగించిన సంస్థగా ఇస్రో నిలిచిపోయింది. ఈ సందర్భాన్ని రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు, అధికారులు కూడా గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**విజయవాడ,నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు వేకువ జామునే పుట్టలల్లో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. మం గళవారం కార్తీక శుద్దచతుర్ధి కావడంతో భక్తి శ్రద్దలతో నాగుల చవితిని జరుపుకున్నారు. అనేక ప్రాంతాల్లోని శ్రీనాగాలయాల్లోను, శివాలయాల ప్రాంగణాల్లో ఉన్న పుట్టల వద్ద భక్తులు బారులు తీరి శ్రీస్వామి పాలను పోసారు. అనేక చోట్ల నాగదేవతాలయాల్లోను పూజలు చేసారు. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లోను భక్తులు పూజలు చేసారుపలువురు భక్తులు పిల్లలకు పుట్టల వద్ద చేవులు కుట్టించారు. కృష్ణా జిల్లా మోపిదేవి గ్రామంలోని ప్రసిద్ద శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి దేవస్థానంలో నాగుల చవితి ఉత్సవాలు జరుగుతున్నాయి. తెల్లవారు జామున నుంచే ఇక్కడ పుట్టలో భక్తులు పాలుపోయడం ఆరంభమైంది. శాసనసభ్యులు మండలి బుద్దప్రసాద్ కుటుంబస భ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, కాకినాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని శ్రీనాగరాజు పుట్టలో భక్తులు పాలుపోసారు. గుడ్లు, తదితరాలు నైవేద్యంగా సమర్పించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు, కాకినాడ, శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం, నెల్లూరు, కడప, చిత్తూరు తదితర జిల్లాలో ప్రసిద్ద నాగాలయాల్లో చవితి వేడుకలు జరి గాయి. ఈ సందర్భంగా పుట్టల వద్ద భక్తులు బాణా సంచాను కాల్చారు. విజయవాడ నగరం లో ప్రత్యేకంగా కొన్ని ఆలయాల్లో నాగచతుర్ది వేడుకలు నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.98 to 101/2024-25 తేది: 30.10.2024
ఒక మొత్తం రూ.18.17 లక్షల కొరకు (R&B) డివిజన్‌లో 04 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీకి తేది : 07.11.2024 మ.3.00గం. నుండి 21.11.2024 మ.3.30గం. వరకు. నిట్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్స్ http://www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం, అనకాపల్లి.
DIPR.NO. 14479/CL/ADVT/1/1/2022-23 తేది: 05.11.2024

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 11.11.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #24-29, Opp. Masid, Above Jio Office, Narasannapeta, Srikakulam Dist - 532421. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
NARASANNAPETA VIZAG ARVOG BRANCH : NARA-14535, NARA-76018.
For More Details, Contact : Veera Bhararao, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

# స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ ఏర్పాటు

**విజయవాడ నవంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమో షన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈమే రకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఈ స్టేట్ ఇన్వె స్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీలో ఇండస్ట్రీస్ కమి షనర్ మెంబర్‌కన్వీనర్‌గా ఫైనాన్స్, రెవెన్యూ, ఇరిగేషన్ , ఇండస్ట్రీస్, ఇతర బాధ్యత గల డిపా ర్ట్మెంట్‌ల స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రెటరీలను సభ్యులుగా నియమించారు. ఏపీలో పెట్టుబడులు ఇతరం శాలపై సీఎం చంద్రబాబు వరుస సమీక్షల్లో భాగంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం, గ్రీన్ ఎనర్జీ, పోర్టులు, పరిశ్రమ లు, ఆటోమొబైల్, టూరిజం, ఐటి, ఎఐ రంగాల్లో పెట్టుబడులపై దృష్టి పెట్టి సీఎం చంద్రబాబు క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆయన జాతీయ, అం తర్జాతీయ స్దాయి పారిశ్రామిక సంస్థలు, ఐటి సంస్దల ప్రతినిధులతో చర్చించారు. మంగళవారం సైతం ఆయన పలువురు పారిశ్రామిక వేత్తలతో ఆయన సంప్రదింపులు చరిపారు. రాష్ట్రంలో పెట్టుబ డులను ఆకర్షించే పనిలో పడిపోయింది . కేంద్రం సైతం పెట్టుబడుల పరంగా వివిధ సంస్దలు ఏపీకి వచ్చేందుకు చర్యలు తీసుకుం టుంది. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్య టనలో పలు దిగ్గజ సంస్థలు ఆయా సంస్థలు ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో పెట్టుబ డులకు ఉన్న అవకాశాలు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు ఏపీలో ఉన్న మౌలికసదుపాయాలపై వివరిం చారు. ఇప్పుడు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీని నియమించింది ప్రభుత్వం మరోవైపు సీఎం చంద్రబాబు వివిధ శాఖలపై పాలసీల రూపకల్పనపై వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంకోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పెట్టు బడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని ఒక నిర్దిష్ట ప్రణా ళికతో అంతర్జాతీయ స్దాయిలో నిలపాలన్న లక్ష్యంతో సీఎం అడుగులు వేస్తున్నారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 11.11.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # D. No. 4-4-6, Beside Vijaya Ganpati Temple , Near Income Tax Office, Palakonda Road, Srikakulam - 532001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
SRIKAKULAM OBS ARVOG DOORSTEP : SRIK-70826, SRIK-54977, SRIK-06336, SRIK-60723, SRIK-45109. SRIKAKULAM VIZAG AROVG BRANCH: SRIK-47241, SRIK-40575, SRIK-29303, SRIK-04170, SRIK-52632, SRIK-48755, SRIK-71287, SRIK-61348, SRIK-20388, SRIK-83371, SRIK-64768, SRIK-53412, SRIK-49905, SRIK-28477, SRIK-38341, SRIK-71098, SRIK-63551, SRIK-91594, SRIK-89068, SRIK-41915, SRIK-20532, SRIK-87434, SRIK-62642, SRIK-65379, SRIK-54786, SRIK-52736, SRIK-36847, SRIK-47833, SRIK-42508, SRIK-09478, SRIK-39325, SRIK-67114.
For More Details, Contact: VEERA BHADRARAO, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

# దేశంలోనే అత్యుత్తమ క్రీడావిధానాన్ని రూపొందించాం: మంత్రి రాంప్రసాద్

**సచివాలయం,నవంబరు 5,ప్రభాతవార్త :** దేశంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించామని క్రీడా సంఘాల తోడ్పాటుతో ఇలాంటి మరిన్ని క్రీడా పోటీలు నిర్వహణ జరగడం పట్ల మంత్రి రాంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇండోర్ స్టేడియాలు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని అమరావతిలో దేశంలోని అత్యుత్తమ స్పోర్ట్స్ హబ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న వడ్లమూడి మోహనకృష్ణ మెమోరియల్ ఏపి స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ అండర్-13 క్రీడా పోటీల్లో రా ష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని తెలిపారు. మోహనకృష్ణ చిత్రపటానికి మంత్రి నివాళులరి ్పంచారు. నిర్వాహకులు మంత్రిని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నాయుడుని ఘనంగా సన్మానించారు. క్రీడాకారులకు కూటమి ప్రభుత్వ హాయాంలో అన్నివిధాల తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నాయుడు, మంత్రి రాంప్రసాద్ బాడ్మింటన్ ఆడారు.




మంత్రి రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న బ్యాడ్మింటన్ నిర్వాహకులు

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 11.11.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Kapileswarapuram Road, Ground Floor, 19-1-13, Ravulapalem Road, Mandapeta, Konaseema, Andhra Pradesh - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
MANDATPETA ARVOG F : MAND-35296, MAND-80332, MAND-70439, MAND-65866, MAND-74465, MAND-09733, MAND-66002, MAND-51758, MAND-84809, MAND-51579.
For More Details, Please Contact : JOGESWARARAO NAVARA, Mobile : 7416735560
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

# పోలసలో పోషక పదార్థాలపై పరిశోధనలకు పేటెంట్ పొందిన ప్రొఫెసర్



పేటెంట్ పత్రాన్ని చూపుతున్న ప్రొఫెసర్ పి.వి.కృష్ణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు 5,ప్రభాతవార్త:** వర్సిటీలో ప్రొపెసరగా పని చేస్తున్న పి.వి.కృష్ణ గోదావరిలో లభించే పొలస చేపల్లో ఉండే పోషక పదార్థాలపై చేసిన పరిశోధనలకు గాను పేటెంట్ హక్కులను పొందారు. ఈ మేరకు చెన్నైలోని భారత ప్రభుత్వ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పేటెంట్ కార్యాయం నుంచి అధికారిక ఆమోద ముద్ర వేస్తూ ధృవ పత్రం అందింది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు ప్రొఫెసర్ పివి కృష్ణకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పేటెంట్ హక్కు గ్రహీత ప్రొఫెసర్ పి.వి.కృష్ణ మాట్లాడుతూ పులస చేపల్లో ప్రోటీన్లు, సాచ్యూరేటెడ్, అన్‌సాచ్యూరేటెడ్ ఆమ్లాల్లో అతి ముఖ్యమైన డోకోసహెక్స యినోయిక్ ఆమ్లాల మీద పరిశోధనలు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన గత 30ఏళ్ళుగా వర్సిటీలో పరిశోధనలు కొనసాగిస్తూ 130దేశ విదేశీ జర్నల్స్‌లో ప్రచురించారు. 120సెమినార్లు, వర్క్‌షాప్‌ల్లో పాల్గొన్నారు. ఈయన పర్యవేక్షణలో 33మంది విద్యార్థులకు పిహెచ్‌డిలు ప్రదానం చేయడం జరి గింది. వీటిలో ఎక్కువగా అక్వాకల్చర్, ఫిషరీ సైన్స్ మీద పరిశోధనలు న్నాయి. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వేంక టేశ్వర్లు, జియాలజీ విభాగా ధిపతి ఆచార్య పిజి రత్నాకర్, అధ్యాపకులు పివికృష్ణకు అభినం దనలు తెలిపారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 11.11.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం 22-10-18/3, 1st Floor, Thatavarthy Vari Street, Opp. IDBI Bank, Bhimavaram - 534201. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
BHIMAVARAM ARVOG BRANCH:
BHIM-63851, BHIM-81499. TADEPALLIGUDEM ARVOG BRANCH: TADE-79589, TADE-42003, TADE-47385, TADE-09233, TADE-49103, TADE-99680.
For More Details, Call : VEERA BHADRARAO, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 11.11.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
VIJAYANAGARAM ARVOG BRANCH: VIJA-17540, VIJA-40881, VIJA-94773, VIJA-58531, VIJA-59047, VIJA-19260, VIJA-67041, VIJA-37832, VIJA-89700, VIJA-75642, VIJA-10966, VIJA-98633, VIJA-14682, VIJA-61933, VIJA-16637. VIZAG ARVOG BRANCH : VIZA-93185, VIZA-69462, VIZA-38393, VIZA-94434, VIZA-70630, VIZA-24040, VIZA-61683, VIZA-10920, VIZA-57815, VIZA-01563, VIZA-63246, VIZA-34935, VIZA-22335, VIZA-21896, VIZA-99376, VIZA-88995, VIZA-89582, VIZA-38370, VIZA-11696, VIZA-64223, VIZA-85412, VIZA-04249, VIZA-83137, VIZA-78233, VIZA-93859, VIZA-30340, VIZA-53803, VIZA-86754, VIZA-43528, VIZA-65939, VIZA-72058. DWARAKANAGAR VIZAG ARVOG DOORSTEP : DWAR-81909, DWAR-93943, DWAR-90425.
For More Details, Please Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

6-11Pg6exHMNWJQE.qxd:6-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:13 AM Page 1



# ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో మార్పులు

### రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గం
### డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించను: డిజిపి ద్వారకా తిరుమలరావు


మంగళవారం మీడియాతో మాట్లడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసులు ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండే విధంగా పోలీసు వ్యవస్థలో ఇంకా మార్పులు తీసుకొస్తున్నామని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రశ్న లేదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని, అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టిపెట్టామని తెలిపారు. అనంతపురంలో మంగళవారం నిర్వహించిన ప్రొబిషన్ డీఎస్పీ పాసింగ్ పరేడ్ హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి డిజిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణే తమ విధానం అని డిజిపి స్పష్టం చేశారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పని చేస్తామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయనని ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదని తెలిపారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కేసు పెట్టకుండా భావప్రకటన స్వేచ్ఛ అంటూ నిందితులను అరెస్టు చేయలేదని చెప్పారు. ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించడం సరికాదని అన్నారు.

తప్పు జరిగితే 30 యేళ్ల తర్వాత అయినా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపిఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వినియోగించలేదని ఏపి డిజిపి తెలిపారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని డిజిపి తెలిపారు. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు.


నాగుల చవితి సందర్భంగా అభిషేకం నిర్వహిస్తున్న ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్

## రుద్రపాదాల వద్ద వేడుకగా నాగుల చవితి

**శ్రీకాళహస్తి,నవంబరు5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో మంగళవారం నాగుల చవితి పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయాధికారులు ఏర్పాట్లను భక్తుల మనోభావాలకు అనుగుణంగా చేస్తున్నారు. దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక కేదారగౌరీ వ్రతం సందర్భంగా సమీక్షలోనే నాగుల చవితి ఏర్పాట్లను సమీక్షించారు. మంగళవారం ఉదయం నుంచి సన్నిధివీధిలోని రుద్రపాదాల చెంత వెలసిన నాగశిలల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడ నాగశిలలకు షోడషాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి, అంజనేయ శర్మ, పరిచాంకులు గోవింద్‌శర్మలు పూజలు నిర్వహించగా ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, ఎస్ఓ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు.

## నారద పుష్కరిణిలో లక్ష దీపార్చన

### విశేషంగా పాల్గొన్న మహిళలు

**శ్రీకాళహస్తి నవంబరు 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా ఊరంతా సందడి అన్నట్లు దేవస్థానం ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండ, సుబ్రమణ్యం స్వామి కొండ, భక్తకన్నప్ప కొండ, నాలుగుమాడావీధులు, అనుబంధ ఆలయాలను విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా జీవనది స్వర్ణముఖి ఒడ్డున ఇటు అటు ఏర్పాటు చేసిన అమ్మవారి దీపాల విగ్రహాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి శ్రీకాళహస్తిలోని నారద పుష్కరిణిలో లక్ష దీపార్చనకు విశేష స్పందన వచ్చింది. కాగా లక్షార్చనకు ఎంఎల్‌ఏ దంపతులు పాల్గొని ఆఖండ దీపాలను వెలిగించారు. కార్తీకమాసం దక్షిణ కైలాసాన్ని ఓసారి సందర్శిస్తే బాగుంటుందని చూసిన వారు ప్రచారం చేసే రీతిలో తీర్చిదిద్దారు.


బిక్షాల గాలిగోపురానికి విద్యుత్ దీపాల శోభ

## హత్యాచారం జరిగినట్లు టెస్టుల్లోనూ నిర్ధారణ కాలేదు:ఎస్ఐ

**యర్రావారిపాలెం, నవంబరు 5 ప్రభాతవార్త :** బాలికపై హత్యాచారం జరగలేదని ఎస్ఐ డివై స్వామి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. బాలిక పాఠశాల నుండి ఇంటికి వస్తుంటే యువకులు అడ్డగించి ప్రేమించాలని గొడవకు దిగారని అన్నారు. ఈ క్రమంలో బాలికకు గాయాలయ్యాయని తెలిపారు. మహిళా పోలీసులు, బాలిక తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టామన్నారు. బాలిక విషయంలో మీడియా, రాజకీయ నాయకులు ఇలా లేనిపోని విషయాలను ప్రచారంచేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డకు అత్యాచారం జరగకపోయినా జరిగినట్లు ప్రచారం చేసి పరువును తీయవద్దని కోరారని అన్నారు. తల్లిదండ్రులు, పోలీసులు ఎవరూ చెప్పక ముందే అత్యాచారంజరిగిందని మీడియాలో అసత్య కథనాలురాడం మంచిపద్ధతి కాదని అన్నారు.

## సివిల్ సప్లయిస్ డిటి అరెస్ట్



**పుత్తూరు, నవంబరు 5 ప్రభాతవార్త :** పుత్తూరులో పౌర సరఫరాల శాఖ గోదాము నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించి విక్రయించినట్టు అభియోగం ఎదుర్కొంటున్న సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దారు సిహెచ్.విష్ణును మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి 14 రోజుల పాటు రిమాండ్‌కు పంపారు. దీనిపై సిఐ సురేంద్ర నాయుడు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సుమతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు. ఈ కేసులో తొలి ముద్దాయి ప్రస్తుతం సూళ్లూరుపేట ఆర్డిఒ ఆఫీస్ డిప్యూటీ తహశీల్దారు అయిన సిహెచ్.విష్ణును ఈ నెల 4వ తేదీన ఆర్డిఎం గేట్ వద్ద అరెస్ట్ చేసినట్టు తెలిపారు. విచారణలో 2022 డిసెంబరు నుంచి 2024 ఆగస్టు వరకూ పుత్తూరు మండలంలోని పౌరస రఫరాల శాఖ గోదాము డిటిగా వ్యవహరిస్తూ 5040 రేషన్ బియ్యం బస్తాలను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించి రూ. 29.70 లక్షలు సొమ్ము చేసుకున్నట్టు అంగీకరించారని తెలిపారు.

ఈ మొత్తంలో 17 లక్షలు తన అప్పులు తీర్చినట్టు చెప్పారన్నారు. ఈ కేసుకు సంబంధించి మరి కొందరిని విచారించాల్సిన అవసరం వుందని తెలిపారు.

## వృద్ధురాలి దారుణ హత్య

### చెన్నైలో చిక్కిన నిందితులు

**నెల్లూరు క్రైం (నెల్లూరు), నవంబరు 5, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో ఓ వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. వృద్దురాలిని అతికిరాతకంగా చంపి ఆమె మృతదేహాన్ని సూట్ కేస్‌లో కుక్కి అదృశ్యం చేసే క్రమంలో నిందితులు చెన్నైలో మంగళవారం పోలీసులకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే నెల్లూరు కుక్కలగుంట ప్రాంతానికి చెందిన రమణమ్మ అనే వృద్ధురాలు సోమవారం ఉదయం కూరగాయల కోసమంటూ బయటకు వెళ్లి మళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం వరకు వెదికిన కుటుంబ సభ్యులు జాడ తెలియకపోవడంతో సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే క్రమంలో మంగళవారం తెల్లవారు జామున చెన్నై సమీపంలోని మింజూరు రైల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న సుబ్రమణ్యం ఆయన కుమార్తె దివ్యలను రైల్వే పోలీసులు ప్రశ్నించగా ఈ దారుణం వెలుగుచూసింది. కుక్కలగుంట ప్రాంతానికే చెందిన సుబ్రమణ్యం వృద్ధురాలు రమణమ్మ నగలపై కన్నేశాడు. సోమవారం ఉదయం కూరగాయలు తీసుకుని ఇంటికి వెళ్తున్న రమణమ్మతో సుబ్రమణ్యం మాట కలిపి వారి ఇంటికి తీసుకెళ్లాడు. ఇంట్లో ఆమెను హత్య చేసి ఒంటిపై ఉన్న నగలను తీసుకున్నారు. శవాన్ని ట్రావెల్ బ్యాగులో కుక్కాడు. సోమవారం సాయంత్రం కుమార్తె దివ్యతో కలిసి ఆ సూట్ కేసుతో బయలుదేరాడు. స్థానికులకు ఊరెళ్తున్నట్లు నమ్మించాడు. నెల్లూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లి సూట్ కేస్ తో పాటూ చెన్నై రైలు ఎక్కారు. చెన్నై సమీపం లోని మింజూరు రైల్వే స్టేషన్‌లో జనాలు ఎక్కువ మంది లేకపోవడంతో అక్కడ రైలు దిగేశారు. మంగళవారం తెల్లవారు జామున సూట్ కేస్‌ను రైల్వే స్టేషన్‌లో వదిలి తిరిగి నెల్లూరుకు చేరుకోవాలని ప్రయత్నించారు. అదే క్రమంలో అక్కడే ఉన్న రైల్వే పోలీసులకు అనుమానం వచ్చి వారిని ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో సూట్‌కేసును తెరిచి చూడాగా వృద్ధురాలి శవం కనిపించింది. తమ శైలిలో విచారణ చేయడంతో అసలు నిజం పోలీసులకు చెప్పారు. విషయాన్ని చెన్నై పోలీసులు నెల్లూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంతపేట పోలీసులు చెన్నై చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే మహిళ మృతదేహాన్ని అక్కడే ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు.


రమణమ్మ(ఫైల్)

## శవరాజకీయాలు చేస్తోన్న వైఎస్సార్సీ

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నదాంట్లో తప్పేముంది: హోంమంత్రి అనిత

**అనంతపురం, నవంబరు 5 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలోవైఎస్ఆర్‌సిపి శవ రాజకీయాలు చేస్తోందని, ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంచేస్తూ కూటమి ప్రభుత్వాన్ని బదనాము చేసేందుకు యత్నిస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత ఆరోపించారు. మంగళవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ వ్యాఖ్యలలో తప్పేముందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, పోలీస్ ఉన్నతిధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తుంటానన్నారు. పవన్‌కళ్యాణ్‌కు అన్ని విషయాలు తెలుసు కాబట్టి మాట్లాడారని ఆమె వివరణ ఇచ్చారు. డిప్యూటీ సీఎం మాట్లాడిన దానిపై కారణాలు వెతకాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ఏ కేసు విషయంలో ఆగ్రహంగా ఉన్నారో నాకు తెలుసు అన్నారు. త్వరలో ఆయనతో మాట్లాడతానని, పిఠాపురం సభలో మాట్లాడిన దానిలో ఎలాంటి రాజకీయం లేదని నాకు తెలుసు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భద్రతకే 12 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. అదే డబ్బును శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు కోసం ఖర్చు చేసి ఉండొచ్చు కదా అని ఆమె ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ప్రస్తుతం గ్లోబల్ ప్రచారానికి దిగుతున్నారన్నారు. తిరుపతిలో ప్రస్తుతం జరిగిన సంఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా పూర్తి కాకముందే వైసీపీ నాయకులు హంగామా చేస్తున్నారని ఆమె విమర్శించారు. అక్కడ ఏదో జరిగిపోయిందని అప్పుడే పరామర్శలు, విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లల రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. శాంతిభద్రతకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.



## నలుగురు విజిలెన్స్ అధికారులు మాతృసంస్థకు

**తిరుమల,నవంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి స్వామివారిని దర్శించుకోవడం పై విజిలెన్స్ అధికారుల వైఫల్యం కనిపించింది. దీనిపై నలుగురు ఏవిఎస్ఒలను మాతృసంస్థకు బదిలీ చేస్తూ టిటిడి సివిఎస్ఒ శ్రీధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, సాయిగిరిధర్, పద్మనాభన్, శివయ్యలను సాగనంపారు. వీరి స్థానాల్లో కొత్తవాళ్ళు రానున్నారు. సాధారణంగా రాజకీయ పార్టీల జెండాలు, చిహ్నాలు, స్టిక్కర్లతో ఉన్నవారిని ఆలయంలోనికి అస్సలు పంపరు. అలాంటిది వైసిపి నేత కావడంతో టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అనుమతించారు.

## పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు

### లండన్ వేదికగా ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్
### తెలంగాణ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యాటక యవనికపై తెలంగాణ పర్యాటకం తనదైన ప్రత్యేకతను చాటుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. లండన్ వేదికగా ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌ఇన్క్రెడిబుల్ ఇండియా స్టాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూకే లో భారత హై కమీషనర్ విక్రమ్ దురై స్వామి, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూకే లో భారత హై కమీషనర్ విక్రమ్ దురై, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాలండన్ టీ ఎక్స్ఛేంజ్ చైర్మన్ తో భేటి అయిన మంత్రి తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు, హైద రాబాద్‌లో టీ ఎక్స్ఛేంజ్ ఔట్లెట్, లండన్ ఐ తరహాలో ఐకానిక్ జాయింట్ వీల్ ఏర్పాటుపై చర్చించారు. త్చెలంగాణ పర్యాటక శాఖ స్టాల్ ని ప్రారంభించిన మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణామోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా. వంశీ కృష్ణ, డా. రాజేష్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సీయం రేవంత్ రెడ్డి పర్యాటక రంగపై ప్రత్యేక దృష్టి సారించడంతో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్లుతున్నట్లు తెలిపారు. తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు వరల్డ్ ట్రావెల్ మార్కెట్ లో తెలంగాణ పర్యాటక రంగాన్ని సరికొత్తగా ప్రపంచానికి పరిచయం చేస్తామని తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం ఇన్క్రెడిబుల్ ఇండియా స్టాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూకే లో భారత హై కమీషనర్ విక్రమ్ దురై, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాతో కలిసి మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. లండన్ లో మూడు రోజుల పాటు జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (జూగిలీ) లో ప్రపంచ వ్యాప్తంగా 125 దేశాలు, భారత్ నుంచి 10 పైగా రాష్ట్రాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి

## సాంకేతిక కారణాలతో తెలంగాణ టెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా

### 7వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని విద్యాశాఖ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 5:** సాంకేతిక కారణాలతో టెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడింది. అభ్యర్థులు ఈ నెల 7నుంచి దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ తెలపింది. ఎవరూ ఆందోళన చెందాల్సింది లేదని వివరించింది. కాగా మంగళవారం టెట్ నోటిఫికేషన్ 2025ను విడుదల చేసింది. గతేడాది మే నెలలో తొలిసారి టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం మరోమారు నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

మొదట అభ్యర్థులు నవంబర్ 5 నుంచి 20వ తేదీ లోపు టెట్ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలిపారు. అయితే కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దరఖాస్తుల స్వీకరణ ఆలస్యం అవుతుండడంతో వాయిదా వేశారు. ఈ మేరకు టెట్ రాసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఈనెల 7 నుంచి స్వీకరిస్తారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్‌సైట్‌లో మరింత సమాచారం ఉంటుందని, ఏవైనా సందేహాలుంటే అందులో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సర్కార్ ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది. టెట్ పేపర్1కు డీఈడీ, పేపర్2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు.

స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్ష రాయనున్నారు. టెట్ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు తొమ్మిది సార్లు పరీక్షలు పెట్టగా జనవరిలో పదోసారి జరగనుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్ నోటిఫికేషన్ జారీ చేయడం గమనార్హం.

## సెల్‌ఫోన్ చోరీ, మిస్సింగ్ కేసుల రికవరీలో తెలంగాణకు ద్వితీయ స్థానం

### సిఇఐఆర్ పోర్టల్‌తో 557 రోజుల వ్యవధిలో
### 50,788 ఫోన్లు బాధితులకు అందజేత

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి మరో ఘనతను అందుకుంది. ఈ విషయంలో దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ ద్వితీయ స్థానంలో నిలిచింది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇ క్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన 557 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా సెల్‌ఫోన్లను చోరీచేసే ముఠాల నుంచి 50,788 ఫోన్లను జప్తు చేసుకుని బాధితులకు అందచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను 2023 ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను అదే నెలలో అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ శిఖా గోయల్ వ్యవహరిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు అందగానే దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి రోజు 91 ఫోన్లు రికవరీ అవుతుండగా గత ఏడాది వరకు ఇది 87గా వుండేది. దేశ వ్యాప్తంగా సెల్‌ఫోన్ చోరీల రికవరీలో తెలంగాణ ద్వితీయ స్థానంలో వుందని శిఖా గోయల్ తెలిపారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవంతంగా అమలవుతుండడంలో ఎన్‌జెపి సైబర్ క్రైం ఎస్పి లావణ్య, సెక్యూరిటీ డిడిజి హేమంత్ రత్వే, అర్విండ్ కుమార్ తదితరులు కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ల రికవరీలో విశేష కృషి చేసిన సిఐడి అధికారులకు డిజిపి జితేందర్ తన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## 2036 ఒలింపిక్స్‌కు రెడీ

### ఐఒసికి భారత్‌కు లేఖ

**న్యూఢిల్లీ, నవంబరు 5:** విశ్వక్రీడలు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సమాయత్తమవుతోంది. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహణకు ఆసక్తి వ్యక్తీకరణ తెలియజేస్తూ ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీకి అధికారికంగా లేఖను పంపిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అక్టోబర్ 1వ తేదీనే దీనిని పంపినట్లు తెలుస్తోంది. 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యమిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తామని, ఈ విషయంలో వెనక్కి తగ్గమని గతంలో ప్రధాని మోడీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారతీయులు ఉత్సాహంగా ఉన్నారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్య మిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను చేస్తాం. ఏ విషయంలోనూ వెనక్కి తగ్గం. ఇది 140 కోట్ల భారతీయుల కల. అలాగే 2029 యూత్ ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం అని ఆయన అన్నారు. మరోపక్క 2028, 2032 ఒలింపిక్స్ వేదికలు ఖరారయ్యాయి. దాంతో అందరిచూపు 2036పై పడింది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్ రేసులో ఉంది అని భారత ఒలింపిక్ కమిటీ గతంలో వెల్లడించింది. 2025లో ఐఒసి అధ్యక్ష ఎన్నికల తర్వాత 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది. విస్తృత స్థాయిలో బిడ్డింగ్ కాకుండా ఆసక్తి ఉన్న దేశాల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఐఒసి నాయకత్వం విభాగం ఈ ఆతిథ్య హక్కులను కట్టబెట్టే ఆస్కారం ఉంది. స్పాన్సర్లు, ప్రసార హక్కులు, ప్రభుత్వ మద్దతు, ప్రజల ఆదరణ ఇలా ఏ రకంగా చూసుకున్నా భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడం వల్ల ఐఒసికి లాభం చేకూరే అవకాశం ఉంది. అందుకే ఐఒసి కూడా భారత్ వైపు మొగ్గు చూపేందుకు ఆసక్తితో ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



6-11Pg5.qxd:6-11Pg5.qxd 1/1/02 6:12 AM Page 1



# అతివాద శక్తులకు కెనడాలో ఆశ్రయం!

## ఆ దేశ తీరుపై విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ ధ్వజం



**కాన్‌బెర్రా, నవంబరు 5:** అతివాద శక్తులకు కెనడా రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. ఇటీవల అక్కడి హిందూ ఆలయంపై జరిగిన దాడిని ఉద్దేశిస్తూ ఈవ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడ జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనడాపై విరుచుకుపడ్డారు.

'ఆ దేశం గురించి మూడు విషయాలు చెప్పాలను కుంటున్నా. మొదటి.. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇతరులపై ఆరోపణలు చేసే పద్ధతిని పాటిస్తూ వస్తోంది. రెండోది.. మా విషయంలో భారత దౌత్యవేత్తలపై కెనడా నిఘా పెట్టింది. ఈ తరహా చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇక మూడోది.. ప్రస్తుతం మనమంతా చూస్తు న్నది..! అందుకు ఈ విడియోనే (ఆలయంపై దాడి ఘటనకు సంబంధించిన దృశ్యాలు) సాక్ష్యం. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే.. అతి వాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తు న్నారనే విషయం అవగతం అవుతోంది' అని జైశంకర్ పేర్కొన్నారు.

విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ నెల 3న ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. ఏడో తేదీన పర్యటన పూర్తికానుంది. ఈ క్రమంలోనే ఆయన కెనడాలో జరిగిన చర్యను ఖండించారు. కాగా.. కెనడాలో హిందూ ఆలయం లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ జెండాలతో సిక్కు వేర్పాటువాదులు వీరంగం సృష్టించారు. కర్రలతో హిందూ సభా మందిరం ప్రాంగణంలోని వ్యక్తులపై దాడికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఉద్దేశపూర్వకంగా చేసిన విధ్వసంక ఘటన అంటూ కెనడాపై భారత్ మండిపడింది.

**అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా..**

మరోవైపు.. అమెరికా అధ్యక్షఎన్నికలపై జైశంకర్ స్పందించారు. ఎవరు విజయం సాధించినా అగ్రరాజ్యంతో భారత్ సత్సంబంధాలు పెరుగు తూనే ఉంటాయన్నారు. 'అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలోల ఆ దేశంతో భారత్ సత్సంబంధాలు కొనసాగిం చింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహబంధం పురోగతి సాధిస్తుందని ఆశిస్తున్నా' అని అన్నారు.



## కేంద్ర మంత్రి కుమారస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదు!

**బెంగళూరు, నవంబరు 5:** కేంద్ర మంత్రి, జెడిఎస్ నేత హెచ్‌డి కుమారస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎడిజిపి ఎం చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కుమారస్వామి, ఆయన కుమారుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. కుమారస్వామి నిందితుడుగా ఉన్న మైనింగ్ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందా నికి తాను నేతృత్వం వహిస్తున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. మైనింగ్ కేసులో విధులు నిర్వర్తించ కుండా అడ్డుకునేందుకు తనను కుమారస్వామి, ఆయన కుమారుడు నిఖిల్ బెదిరించారని ఎడిజిపి చంద్రశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎడిజిపి ఫిర్యాదు మేరకు సంజయ్ నగర్ పోలీసులు కుమారస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా, 2006 నుంచి 2008 వరకు కుమారస్వామి కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయన చట్టాన్ని ఉల్లంఘించి బళ్లారి జిల్లాలోని శ్రీసాయి వెంకటేశ్వర మినరల్స్‌కి 550 ఎకరాల మైనింగ్‌లీజుకు అక్రమంగా ఆమోదించారనే ఆరో పణలుఉన్నాయి. దీనిపైవిచారణ జరుగుతోంది.

## రాజకీయ విరమణపై త్వరలో నిర్ణయం

### ఎవరైనా ఎక్కడో ఒకచోట ఆగాల్సిందే: శరద్‌పవార్

**ముంబయి, నవంబరు 5:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రముఖ రాజకీయ నాయకుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్‌పవార్ రాజకీయాల నుంచి వైదొలగడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఓ సభలో ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. రాజ్యసభలో తమ పదవీకాలం ఇంకా ఏడాది కాలం మిగిలి ఉందని ఇది ముగిసిన అనంతరం మరో పదవిలో కొనసాగాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కాగా ఇప్పటికే శరద్ పవార్ పాల్గొంటున్న పలు సభల్లో ఆయన వ్యతిరేకులు ఇకనైనా రాజకీ యాల నుంచి రిటైర్ కావాలని ప్లకార్డులు ప్రదర్శించడంపై మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడో ఒకచోట ఆగిపోవాల్సిందే కదా అంటూ వ్యాఖ్యానించారు. నవంబరు 20న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపి అభ్యర్థి యుగేంద్ర పవార్ తన పెదనాన్న అజిత్ పవార్‌తో తలపడ నున్నారు. దీంతో శరద్‌పవార్ తన మనవడు యుగేంద్ర తరపున ప్రచారం చేస్తున్నారు.



రాష్ట్రంలో అజిత్ పవార్ 25 ఏళ్లకు పైగా పనిచేశారని, ఆయన సేవలపై ఎలాంటి సందేహం లేదని అన్నారు.

అయితే ఇప్పుడు భవిష్యత్తు కోసం సిద్ధం కావా ల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కొత్త నాయకుడు అవసర మని ఆయన అన్నారు. రాబోయే 30 ఏళ్ల పనిచేస్తే నాయకత్వాన్ని మనం తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయిదు దశాబ్దాలకు పైగా మహారాష్ట్ర రాజకీ యాల్లో ప్రముఖ రాజకీయ నాయకుడిగా సేవలందించిన శరద్‌పవార్ భారత రాజకీయా ల్లోనూ కీలక పాత్ర పోషించారు. పార్లమెంటరీ రాజకీయాలనుంచి ఆయన తప్పుకుంటే ఆ ప్రభావం మహారాష్ట్ర రాజకీయాలపై కూడా ఉంటుంది. కాగా రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధమవుతోంది. 288మంది శాసనసభ్యులున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగ నుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించ నున్నారు. ప్రస్తుతం బిజెపి, శివసేన, ఎన్సీపీ లతోకూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపి, శివసేనలతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.

## రూ.2వేల నోట్లపై ఆర్బీఐ తాజా ప్రకటన!

**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశంలో రూ.2వేల నోట్లను 2023 మే 19న ఉపసంహరించినట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్బీఐ ప్రకటన చేసే నాటికి దేశంలో 3.56 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి. ఆర్బీఐ ప్రకటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు సంస్థలు, ప్రముఖులు వారి వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంక్‌లలో డిపాజిట్ లేదా ఎక్ఛేంజ్ చేసుకున్నారు. అక్టోబర్ 7, 2023 వరకూ అన్ని బ్యాంకు బ్రాంచ్‌ల్లో రూ.2 వేల నోట్లను డిపాజిట్ లేదా ఎక్ఛేంజ్ చేసుకునే సదుపాయంకల్పించినఆర్బీఐ ఆతర్వాత ఆర్బీఐకి చెందిన 19 కార్యాలయాల్లో, ఆర్బీఐ ఇష్యూ ఆఫీసుల్లో, పోస్టాఫీసుల్లో సైతం రూ.2 వేల నోట్లను మార్చుకునే అవకాశం కల్పించింది. దేశంలో చలామణి అయిన రూ.2 వేల నోట్లలో దాదాపు 98.04 శాతం నోట్లు ప్రజల నుంచి తిరిగి బ్యాంకులకు వచ్చి చేరినట్లుగా తెలిపింది. కేవలం తాజాగా ప్రజల వద్ద మిగిలి ఉన్న రూ.2 వేల నోట్లపై ఆర్బీఐ ప్రకటన చేయడంతో వీటిపై ఏమైనా నిర్ణయం తీసుకుంటుందా? అనే చర్చ జరుగుతోంది.

## క్షమాపణలు చెప్పాలి, లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలి

### బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బదరింపులు!



**ముంబయి, నవంబరు 5:** మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీ హత్య తర్వాత బాలీవుడ్ నటుడు సల్మాన్‌కాన్‌కు వరుసగా బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో నటుడిని బెదిరిస్తూ ముంబయి పోలీసులకు ఓ మెసేజ్ వచ్చింది. అందులో సల్మాన్‌కు దుండగులు రెండు ఆప్షన్స్ ఇచ్చినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ముంబయి పోలీస్ ట్రాఫిక్ కంట్రోల్‌రూమ్‌కు చెందిన వాట్సప్ నంబర్‌కు మెసేజ్ వచ్చింది. 'నేను లారెన్స్ బిష్ణోయ్ సోదరుడిని. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలంటే అతడు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలి. అలా జరగనిపక్షంలో మేం అతడిని చంపేస్తాం. మా గ్యాంగ్ ఇంకా క్రియాశీలకంగానే ఉంది' అని ఆ మెసేజ్‌లో పేర్కొన్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. కాగా అక్టోబరు 30న కూడా సల్మాన్‌ఖాన్‌ను బెదిరిస్తూ మెసేజ్ వచ్చిన సంగతి తెలిసిందే. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే నటుడిని చంపేస్తామని బెదిరించినట్లు పోలీసువర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అంతకు కొన్ని రోజుల ముందు కూడా ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలంటే ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. లేదంటే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని ఆగంతకులు మెసేజ్ పంపారు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి నటుడికి బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచిఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఈ క్రమంలోనే గత నెల సల్మాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురవడంతో ఈ గ్యాంగ్ పేరు మళ్లీ వార్తల్లో నిలిచింది.

## నామినేషన్లు ఉపసంహరించని అసమ్మతి నేతలపై శివసేన వేటు

**ముంబయి, నవంబరు 5:** మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శివసేన పార్టీ తమ అసమ్మతి నేతలపై వేటు వేసింది. నామినేషన్‌లను ఉపసంహరించుకోకపోవడం వల్లే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు దాఖలు చేసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది.

ఈ క్రమంలో పార్టీ నుంచి టికెట్ అందని నేతలు ఆయా నియోజకవర్గాల నుంచి స్వతంత్ర



అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో వాటిని ఉపసంహరించుకోవాలని పార్టీ ఆదేశించింది. అయినప్పటికీ నేతలు వాటిని వెనక్కి తీసుకోక పోవడంతో వారిపై చర్యలు తీసుకున్నట్లు పార్టీ కార్యాలయం పేర్కొంది. వీరిలో భివాండి తూర్పు ఎమ్మెల్యే రూపేష్, విశ్వనాందేకర్, చంద్రకాంత్ ఘుగల్, సంజయ్ అవారి, ప్రసాద్ ఠాక్రేలు ఉన్నారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబర్ 20న ఓటింగ్ జరగనుండగా, 23న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎన్నికల వేళ డిజిపిలను తొలగిస్తున్న ఇసి

## దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో హఠాత్తుగా డిజిపిలకు స్థాన చలనం

## ఎస్ఎస్‌పి యాదవ్ మొదలుకుని రష్మీ శుక్లా వరకు అనేక మందిపై వేటు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రా లకు జరిగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసు శాఖకు బాస్‌గా వుండే డిజిపిలకు ఎన్నికల సంఘం ఝలక్ ఇవ్వడం కొనసాగుతూనే వుంది. గత ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తరువాత ఫలితాలు వెలువడుతున్న సమయంలో నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినందుకు అప్పటి డిజిపి అంజనీ కుమార్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిజిపి పై వేటు పడడం ఇటీవల కాలంలో దేశంలోనే అదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సమయంలో ఎన్నికల సంఘం రవి గుప్తాను కొత్త డిజిపిగా నియమించింది.

ఇదే సమయంలో నాటి హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ సహా పలువురు పౌర, పోలీసు అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిజి స్థాయి అధికారి అయిన ఆనంద్‌ను ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుంచి దూరంగా వుంచడం దేశం లోనే ఇదే తొలిసారి. ఈ ఘటన కూడా సంచలనం రేపింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ సర్కారు కొలువు తీరాక ఆనంద్‌ను ఎసిబి డిజిపిగా నియమించారు. దీని తరువాత ఈ ఏడాది ఎపిలోజరిగిన అసెంబ్లీ ఎన్నికల సమ యంలో నాటి ఎపి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డిని ఎన్నికల సంఘం తప్పించి ఆయన స్థానంలో హరీష్ గుప్తాను నియమించడం సంచలనం రేపింది. ఇక ఉమ్మడి ఎపిహయాంలో 2009లో అప్పటి ఎపి డిజిపిగావున్న శ్యాంసుందర్ ప్రసాద్ యాదవ్(ఎస్ఎస్‌పియాదవ్)ను ఎన్నికల సంఘం ఉన్నపళంగా తప్పించి అరుణ్‌కుమార్ మొహంతి (ఎకె మొహంతి)ని డిజిపిగా నియమించింది. అయితే ఎన్నికల తరువాత తిరిగి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీఎస్ఎస్‌పి యాదవ్‌ను మళ్లీ డిజిపిగా నియమించి ఎకె మొహంతిని రోడ్ సేఫ్టీ విభాగానికి బదిలీ చేసింది. ఈ ఉదంతా లతో పాటు గత నెలలో జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర డిజిపి అనురాగ్ గుప్తాను ఎన్నికల సంఘం తప్పించి అజయ్ కుమార్ సింగ్‌ను డిజిపిగా నియమించింది.

ఇక తాజాగా మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర డిజిపి రష్మీ శుక్లాను ఎన్నికల సంఘం తప్పించి నూతన డిజిపిని నియమించేం దుకు సీనియర్ల జాబితాను ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని ఆదేశం చింది. ఇదే తరహాలో గతంలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌సహా పలు రాష్ట్రా లలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమ యంలో పోలీసు బాస్‌లకు స్థాన చలనం తప్ప లేదు. వీరితో పాటు పలు రాష్ట్రాలలో జిల్లాల ఎస్‌పిలు సైతం బదిలీ అయ్యారు. ఈ ఏడాది ఎపిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో పలు జిల్లాల ఎస్‌పిలను, డిఐజిలను, ఐజిలను ఎన్నికల సంఘం రాజకీయ పార్టీల ఫిర్యాదుల నేపథ్యంలో బదిలీ చేసింది. గత ఏడాది తెలం గాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయం లోనూ హైదరాబాద్‌లోని సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న వెంకటేశ్వర్లు సహా మరో అదనపు డిసిపిని హఠాత్తుగా బదిలీచేసింది. ఇదే సమ యంలో తనిఖీ సమయంలో పట్టుబడ్డ డబ్బు లను ఇచ్చివేశారనే అభియోగంతో ఒక ఇన్ స్పెక్టర్‌ను మరో ఎస్ఐను ఎన్నికలసంఘం సస్పెండ్ చేసింది. కేవలం పోలీసు అధికారులే కాకుండా ఐఎఎస్‌లతో పాటు ఆర్‌డిఓ, జాయింట్ కలెక్టర్ల క్యాడర్ అధికారులపైనా వేటు పడింది. ఇందులో కొందరు బదిలీ కాగా మరికొందరు సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు అనేక రాష్ట్రాలలో జరిగాయి. ఎన్నికల వేళ ఎన్నికల సంఘం సుప్రీంఅనేది మరోసారి రూఢీ అయ్యింది.



జార్ఖండ్‌లోని ఛాత్రా జిల్లాలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో సిఎం హేమంత్ సోరెన్

## ఇండియా కూటమి టపాసుల్లా పేలితే..

# మేం రాకెట్‌లా దూసుకెళ్తాం

### రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**రాంచీ, నవంబరు 5:** జార్ఖండ్‌లో అధికారంలో ఉన్న జెఎంఎం నేతృత్వంలోని సర్కారుపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఇండియా కూటమి టపాసులా పేలితే.. బిజెపి శక్తివంతమైన రాకెట్‌లా దూసు కెళ్తూ రాష్ట్రాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తుం దని అన్నారు. హతియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. సోరెన్ ప్రతిపాదకుడు మండల్ ముర్ము బిజెపిలో చేరిన విషయమై మాట్లాడుతూ జెఎంఎం మునిగిపోతున్న నావ అని తెలుసు కాబట్టే అతడు తమ పార్టీలో చేరారని అన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ఎవరు సర్కారును ఏర్పాటు చేస్తారో స్పష్టమవుతోందని వ్యాఖ్యా నించారు.

ప్రస్తుత ప్రభుత్వం ఆదివాసీలను అణచివేస్తూ.. వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తోందని దుయ్యబట్టారు. చొరబాటుదారులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని.. ఆదివాసీ జనాభా తగ్గిపో



తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

బిజెపికి అధికారం ఇస్తే జార్ఖండ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రాల వరుసలో నిలబెడతామని హామీ ఇచ్చారు. 2027 నాటికి అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 81 మంది సభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా.. ఈ నెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## ఢిల్లీలో అదుపుతప్పిన వాయు కాలుష్యం

### అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచన!



**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతున్నది. రోజు రోజుకు కాలుష్యం పెరుగుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరి తీసుకోవడం ఇబ్బం దికరంగా మారగా మరోవైపు నీటి కాలుష్యం తోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. దేశ రాజధాని నగరంలో మంగళవారం ఉదయం గాలి నాణ్యత సూచి 400పైగానే నమోదైంది. ప్రస్తుతం నగరంలో సెకండ్ ఫేజ్ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ అమలులో ఉన్నది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం ఉదయం 8 గంటలకుఆనంద్ విహార్‌లో ఎక్యూఐ 457, అలీపూర్‌లో 389, వజీర్‌పూర్ 437, జహంగీర్‌పురి 440, రోహిణి 397, పంజాబీ భాగ్‌లో 403 ఎక్యూఐ రికార్డయింది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది.

వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియాగేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లలో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు.

ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పనిచేస్తున్నాయని కాలుష్యం పెరుగు తున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించ నున్నట్లు గోపాల్‌రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు.

## యుపి మదర్సా చట్టం రాజ్యాంగబద్ధమే: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఉత్తరప్రదేశ్‌లో వేల సంఖ్యలో ఉన్న మదర్సాలకు భారీ ఊరట లభిం చింది. యుపి మదర్సా ఎడ్యు కేషన్ చట్టం రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టాన్ని సమర్థించిన అత్యు న్నత న్యాయస్థానం గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఉత్తర ప్రదేశ్ మదర్సా చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు దానిని రద్దుచేసిన సంగతి తెలిసిందే. అది లౌకికవాద భావనకు విరుద్ధమైనదని ఆ సందర్భంగా తెలిపింది. దాంతో ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇది రాజ్యాంగ విరుద్ధ మంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని తెలిపింది. ఈ తీర్పు 10 వేల మదర్సా టీచర్లు, 17 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతోందని అప్పట్లో పేర్కొంది. ప్రస్తుత తీర్పుతో 16 వేల మదర్సాల కార్యకలా పాలు యధావిధిగా కొనసాగనున్నాయి.



జమ్ములో ఆర్టికల్ 370 రద్దుకు మద్దతుగా శివసేన కార్యకర్తలు మంగళవారం భారీ ప్రదర్శన దృశ్యం

## మార్కెట్‌లో అగ్రస్థానంలో సామ్‌సంగ్
# కౌంటర్ పాయింట్ రీసెర్చ్ వెల్లడి

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

విశాఖపట్నం: కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ విడుదల చేసిన తాజా డాటా ప్రకారం, 2024లో వరుసగా మూడవ త్రైమాసికంలో భారతదేశంలో విలువ ప్రకారం సామ్‌సంగ్ నంబర్ 1స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ గా నిలిచింది. 2024 సంవత్సరం మూడవ త్రైమాసికంలో ,భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సామ్‌సంగ్ నేతృత్వంలో అత్యధిక విలువను సాధించింది, పరిశోధనా సంస్థ తెలిపిన దాని ప్రకారం 23 శాతం మార్కెట్ వాటాను సామ్‌సంగ్ కలిగి ఉంది. "ఆకట్టుకునే ఈఎంఐ ఆఫర్లు మరియు ట్రేడ్-ఇన్‌ల మద్దతు మరియు ప్రీమియమైజేషన్ ట్రెండ్‌తో మార్కెట్ ఎక్కువగా విలువ వృద్ధి వైపు మళ్లుతోంది. సామ్‌సంగ్ ప్రస్తుతం మార్కెట్‌లో 23 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. దాని ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్ సిరీస్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మరియు దాని విలువ-ఆధారిత పోర్ట్‌ఫోలియోను మెరుగుపరచడం ద్వారా దాని స్థానాన్ని నిలబెట్టుకుంటుంది. తన మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేసేందుకు, సామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ ఫీచర్లను' ఏ ' సిరీస్‌లోని మధ్య-శ్రేణి మరియు సరసమైన ప్రీమియం మోడల్‌లలోకి అనుసంధానం చేస్తోందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు.

## రాధాకృష్ణ మహోత్సవాలకి మౌలిక వసతులు కల్పించండి
### -అక్కరమాని వెంకటరావు

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గారిని కలసి ఈనెల 15న జరగనున్న రాధాకృష్ణ మహెూత్సవాలకు మౌలిక వసతులు , సుంద్రీకరణ పనులను చేపట్టాలని విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కరమాని వెంకట్రావు వినతి పత్రం అందజేశారు ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా రానున్న భక్తుల సౌకర్యం కోసం త్రాగునీరు మరియు ఇతర మౌలిక వస్తువులను జీవీఎంసీ నుంచి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి నర్సింగ్ రావు,ఎడ్ల సుమన్, నక్క కనకరాజు, గుంటుబోయన రవి, కోడిబోయిన బాబ్జి, అల్లి అప్పలనారాయణ,ప్రసాదాల,భాగ్యానంద్, తోట గురువు యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓమ్మి చిన్నారావు గారు, బమ్మిడి ఎలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వాల్టెయిర్ డివిజన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్



విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

వాల్టెయిర్ డివిజన్ ఆధ్వర్యంలో వారం రోజుల విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ మంగళవారంతో ముగిసింది. విజిలెన్స్ గురించి అవగాహనను కల్పించేందుకు ప్రజా జీవితంలో అవినీతిని ఎదుర్కోవడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్రత, పారదర్శకత జవాబుదారీ తనంపై చర్చల్లో ఉద్యోగులు, విస్తృత కమ్యూనిటీని నిమగ్నం చేయడానికి రూపొందించిన కార్యకలాపాల శ్రేణిని ప్రదర్శించారు. విజిలెన్స్ యొక్క ప్రాముఖ్యతను అవినీతి రహిత వాతావరణాన్ని నిర్వహించడంలో దాని పాత్రను హైలైట్ చేయడానికి ఉద్దేశించిన వ్యాస రచన, డిబేట్లు, సెమినార్లు, డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలతో సహా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. డి ఆర్ ఎం కార్యాలయంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ రంజన్ మొహంతి ఆధ్వర్యంలో అవినీతి యొక్క దుష్ఫలితాలు దాని మూల కారణాలపై అవగాహన కల్పించేందుకు వీధి నాటకం నిర్వహించబడింది. చిన్నతనం నుండే సమగ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, అవినీతి రహిత సమాజంలో వ్యక్తులను ఎలా పోషించాలో నాటకం చిత్రీకరించింది. డివిజనల్ కల్చరల్ అసోసియేషన్ కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. ముగింపు కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా భక్తి వేదాంత ప్రభుపాద స్వామి విగ్రహ ఆవిష్కరణ

ఆనందపురం, నవంబర్, 05, ప్రభాతవార్త




మండలంలోని గంభీరంలో ఉన్న హరేకృష్ణ వైకుంఠం నిర్మాణ ప్రదేశంలో హరే కృష్ణ మూవ్ మెంట్ వ్యవస్థాపక గురువు శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో శ్రీ భక్తి వేదాంత ప్రభుపాద స్వామి జీవిత విశేషాలను హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్త దాస భక్తులకు వివరించారు. హరే కృష్ణ భక్తులు తమ గురువు భక్తి వేదాంత శ్రీల ప్రభుపాదులు గారి విగ్రహానికి పుష్పములతో , దీపాలతో హారతులు సమర్పించి గురుపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా నిష్కించిన భక్త దాస మాట్లాడుతూ భక్తి వేదాంత ప్రభు పాదుల స్వామి 1960 లో సంకీర్తనాన్ని విశ్వవ్యాప్తి చేసారని వారు చెప్పిన ఒకే మంత్రంతో ప్రపంచంలోని అన్ని దేశాల వారు తమతమ ప్రాంత, కుల, లింగ బేదాలను మరచి హరే కృష్ణ జప యజ్ఞం తో సంకీర్తన నిర్వహించి ప్రశాంతత పొందుతున్నారని వివరించారు. అద్యాత్మిక అవగాహన లేకపోవడం కారణంగా ప్రపంచ ప్రజలలో ప్రశాంతత లేకుండా తెలియని మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని అంబరీష దాస ఈ సందర్భంగా చెప్పారు.

## రోడ్డుపై కాయగూరల దుకాణం ఏర్పాటు
### అడిగిన వారి పై పోలీసులకు ఫిర్యాదు

ఆనందపురం, నవంబర్, 05, ప్రభాతవార్త

ఆనందపురం ఫ్లై ఓవర్ కింద పెందుర్తి వెళ్లే రూట్ పక్కన ఏర్పాటు చేసిన కూరగాయల దుకాణం విషయం వివాద స్పదమైంది. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడు తోందని అడిగిన పలువురు పై దుకాణం నడుపుతున్న మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. కాగా రోడ్డు పక్కన దుకాణం ఏర్పాటు వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పోలీసులు ఫిర్యాదు ఇచ్చిన ఆమెనే మందలించగా తనకు ఏసిపి అనుమతి ఇచ్చారని తెలపడంతో పోలీసులు అవాక్కయ్యారు. తప్పుడు ఫిర్యాదు ఇవ్వడ్ మే కాకుండా అధికారులు పేరు వాడు కోవడం మంచిది కాదని మందలించి వెంటనే దుకాణం తొలగించాలని లేక పోతే చర్యలు తీసుకోవల్సి వస్తుందని ఆమెను పోలీసులు హెచ్చరించారు.

## బీపీ కల్లాలు గ్రామంలో 'పొలం పిలోస్తోంది'



ఆనందపురం, నవంబర్, 05, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో బీపీ కల్లాలు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన నాణ్యమైన ఉత్పత్తులు సాధించవచ్చని చెప్పారు. వాటికి మార్కెట్ లో మంచి గిరాకీ ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం విధానంలో పంటలను పండించే విధానాన్ని రైతులకు వివరించారు. వ్యవసాయ అధికారి సంధ్య రత్నప్రభ మాట్లాడుతూ కాయగూరలు పంటల సస్యరక్షణ, హైబ్రిడ్ కాయగూరలు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

# పెద్దిపాలెంలో రీ సర్వే గ్రామసభ

ఆనందపురం, నవంబర్, 05, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని పెద్దిపాలెంలో మంగళవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రీ-సర్వే జరిగిన గ్రామములో రెవిన్యూ సదస్సులు నిర్వహించి రికార్డులు సరిచేయమని ఇచ్చిన ఆదేశాలు మేరకు పెద్దిపాలెంలో రైతులు వద్ద నుంచి రీ సర్వే కు సంబంధించి పలు వినతులను స్వీకరించారు. వాటి ఆధారంగా రీ-సర్వే లో జరిగిన తప్పులను సరిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, మరుపిళ్ళ సాయి జ్ఞానేశ్వర్, మరుపిళ్ళ రాజేష్, మరుపిళ్ళ సురేష్ పాల్గొన్నారు.

## సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యా సంస్థల గ్రాడ్యుయేషన్ ప్రదానోత్సవం











జగదాంబ, నవంబర్, 05, ప్రభాతవార్త

నగరంలోని 36 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రముఖ నర్సింగ్ విద్యాసంస్థలు సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, శ్రీమతి విజయా లూక్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో బిఎస్సీ గ్రాడ్యుయేషన్ ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నగరంలోని సిరిపురంలో గల విఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరీనాలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం లోక్ సభ సభ్యుడుఎమ్.శ్రీ భరత్ హాజరై బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన పట్టభద్రులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో ప్రధానంగా మన రాష్ట్రంలో నర్సింగ్ విద్య అభ్యసించిన విద్యార్థినీ,విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విదేశాలకి వెళ్లాల్సిన అవసరం లేకుండానే మంచి వేతనాన్ని గౌరవప్రదమైన ఈ నర్సింగ్ వృత్తితో పొందగలుగుతున్నారని తెలిపారు. మాజీ ఎంపీ ,గీతం వర్సిటీ పూర్వ చైర్మన్ దివంగత ఎమ్. వి. ఎస్.మూర్తితో గీతం వర్సిటీకి ప్రక్కనే ఉన్న సెయింట్ లూక్స్ విద్యా సంస్థలతో ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 100మంది నర్సింగ్ విద్యార్థినీ,విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. సెంటర్ ఫర్ యోగ అండ్ వెల్నెస్(ఏ యూ అనుబంధం )లో పీజీ డిప్లమో, డిప్లమో పూర్తి చేసిన విద్యార్థుకూ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు.గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కాలేజ్ సర్జరీ విభాగం హెడ్ ప్రొఫెసర్ జి.అర్జున మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఎంతో సేవా దృక్పథం కలిగిందని, రోగులకు ప్రాణం పోసేది డాక్టర్లతో పాటు నర్సులేనన్నారు. గత 36 ఏళ్లుగా సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థలు వేలది మంది నర్సులను ట్రైనింగ్, ప్లేస్ మెంట్ కల్పించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్లు స్వీకరించినావిద్యార్థులు ఇప్పటికే హైదరాబాదులోని కాంటినెంట్, విశాఖ, హైదరాబాదులో గల అపోలో, తదితర హాస్పిటళ్ల లో ఉద్యోగాలు పొందారన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ప్రభాకర్ శర్మ (అమెరికా ),ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ అండ్ మిడ్ వైవ్స్,ఏఎన్ఎం అండ్ హెల్త్ విజిటర్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుశీల,గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కాలేజ్ సర్జరీ విభాగం హెడ్ ప్రొఫెసర్ జి.అర్జున, టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి,సెయింట్ లూక్స్ విద్యాసంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ప్రీతం లూక్,ప్రతినిధులు ఎం.విజయా లూక్,మమతా ప్రసాద్,షావీలా ప్రీతం,షైనీ సుమన్ పాల్గొన్నారు.

## అధిక చెమటతో డీహైడ్రేషన్ ముప్పు

జగదాంబ, నవంబర్, 05, ప్రభాతవార్త

అధిక చెమటతో డీ హైడ్రేషన్ ముప్పు తప్పదని కెన్‌వ్యూ సీనియర్ ఆర్&డీ డైరెక్టర్ నాగరాజన్ రామసుబ్రమణ్యం తెలిపారు. రుతుపవనాల వర్షాలు వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించి ఉండవచ్చు, కానీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అధిక తేమను ప్రజలు అనుభవిస్తూనే ఉన్నారన్నారు. మాన్‌సూన్, పోస్ట్ మాన్‌సూన్ సీజన్ కూడా హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి హీట్-సంబంధిత అనారోగ్యాలను కలిగిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న వేడి వల్ల గత దశాబ్దంలో అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. విశాఖపట్నం అత్యంత కష్టతరమైన ప్రాంతాలలో ఒకటన్నారు. వర్షాకాలంలో డీ హైడ్రేషన్ ప్రమాదం తగ్గుతుందని బావిస్తారన్నారు.

## ఆర్కే బీచ్‌లో వివేకానంద అనాథాశ్రమం వాసుల విహారయాత్ర



జగదాంబ, నవంబర్, 05, ప్రభాతవార్త

నాగల చవితి సందర్భముగా వివేకనంద అనాధ ఆశ్రమం వాసులు ఆర్కే బీచ్ లో విహార యాత్ర వివేకానంద ఆశ్రమాలు సాయంత్రం వేళ ఆర్కే బీచ్ సమీపంలో రామకృష్ణ మఠం ముందుగా దర్శించుకుని ఆర్కే బీచ్ లో ఒక రెండు గంటలపాటు చక్కగా చల్లని గాలికి విహరించి ఒకరికొకరు కబుర్లు చెప్పుకొని చాలా సంతోషంగా గడిపిన ఆశ్రమ వాసులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద సంస్థ వారు పలుమార్లు ఇలా బీచ్ కు పార్కులకు దేవాలయానికి తీసుకెళ్లడం వల్ల మాకు పిల్లలు వదిలేశారని ఎవ్వరూ లేరని బాధలు మర్చిపోయి చాలా సంతోషంగా ఉంటున్నావని సందర్భంగా తెలియజేశారు వివేకానంద సంస్థ అధ్యక్షుడు ఎస్ అప్పారావు మాట్లాడుతూ వారు సంతోషం కోసం వారం ఒక్కసారి వివిధ సందర్భాల్లో బయటికి తీసుకొస్తున్నామని తెలియజేశారు

## కన్నెమరియ గుడికి 'నాగులచవితి' శోభ
### 500 ఏళ్లుగా విశాఖ రాస్‌హిల్‌పై చెక్కుచెదరని మతసామరస్యం

జగదాంబ, నవంబర్, 05, ప్రభాతవార్త

భారతీయతకు మూలం భిన్నత్వంలో ఏకత్వం. వేల ఏళ్లుగా అది మన సంస్కృతిలో జీర్ణించుకుపోయింది. కుల, మత విభేదాలు వెర్రితలలేసే ఘర్షణలు అక్కడ లేవు. ఆచారం, అనాచారం అసుంటసుంట వంటి విభజన రేఖలు అక్కడ భూతద్దం పెట్టినా కనిపించవు. ఇదంతా ఆధునిక నాగరిక సమాజానికి దూరంగా ఎక్కడో అడవుల్లోనో ఏ కొండ కోనల్లోనో అనుకుంటే తప్పులో కాలిలేసినట్టే. అంతర్జాతీయ ప్రమాణాలతో శరవేగంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలోనే. అన్యమత ప్రచారం అంటూ బురద జల్లడాలు పెచ్చుమీరుతున్న ఈ రోజుల్లో కూడా పాత పోస్టాఫీసు పరిసర వీధుల్లో మత సామరస్యం చెక్కు చెదర లేదు. రమారమి 500 ఏళ్లుగా బంగాళాఖాతం అలల తీవ్రత నుంచి నగరాన్ని కాపాడే ఒడ్డు రాస్‌హిల్స్‌పై ఉన్న కన్నె మరియమ్మ కొండ చుట్టూ మంగళవారం నాగులచవితి శోభ సంతరించుకుంది. నిజానికి పునీత మరియమ్మ కొండ పై ప్రసిద్ధ రోమన్ కతోలిక్ ఆలయం ఉంది. ఏటా డిసెంబర్ ఎనిమిదో తేదీన అక్కడ జరిగే పండగ క్రైస్తవులే కాదు అన్ని మతాల వారూ ఆనందోత్సవంలా జరుపుకొంటారు. పెయిందొరపేట, అంబుసరంగ్ వీధి, బురుజుపేట, లక్ష్మీ టాకీస్ ఏరియా వాసులే కాక, నగరం నలు చెరగుల నుంచి పలు కుటుంబాలు ఈ కొండకు తమ కుటుంబాలతో సహా కొండ గుడికి వచ్చి నాగుల చవితి పండగ, బాణా సంచాలతో అట్టహాసంగా జరుపుకున్నారు. పూజ అనంతరం కొండపైకి వెళ్లి మేరీమాత ఆలయం బైట తమ చెప్పులు విడిచి అక్కడి నియమ నిబంధనల ప్రకారం నిశ్శబ్దంగా ప్రార్థనలు చేసుకొని కొండ నలుచెరగులా తిరిగి సెల్ఫీలు తీసుకుంటూ సంబరం చేసుకున్నారు. మేరీమాత కొండగుడి నిర్వాహకులు, సిబ్బంది కొండ దారి పొడవునా బాణాసంచాలకు కాల్చుకుంటూ పుట్టలో పాలు పోసుకోవడానికి ఏమాత్రం అభ్యంతరం చెప్పకపోవడం గమనార్హం. పైగా అపచారం, అన్యమత ప్రచారం అనే పదాలు ఆ దరిదాపుల్లో ఎవరి ఆలోచనల్లో లేకపోవడాన్ని చూస్తే నిజమైన లౌకికరాజ్యం అంటే ఇదే కదా అనిపించక మానదు. హిందూ, ముస్లిం, క్రైస్తవ ప్రార్థనా స్థలాలన్నీ ఒకే కొండ మీద కొలువై ఉండటమే కాకుండా ఆయా కుల మతాలవారంతా అన్నిమతాల పంగల్నీ తమ సొంత పండగల్లాగే నిర్వహించుకోవడం వీరి నర నరాల్లో జీర్ణించుకకున్న ఐక్యతారాగానికి అద్దం పట్టింది.

## ఆయుష్ ద్వారా ఆరోగ్య సంరక్షణ
### ఆశాకార్యకర్తలకు శిక్షణ తరగతులు

మధురవాడ, నవంబర్ 5, ప్రభాతవార్త

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని మధురవాడ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ సుమ అన్నారు. మంగళవారం మధురవాడ పిహెచ్‌సి పరిధి, ఆనందపురం, ఆర్ తాళ్ళవలస ఆశాకార్యకర్తలకు ఆయుష్‌మిషన్ పై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద మందులతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేయవచ్చన్నాని తెలిపారు. అంతేకాకుండా గృహవైద్యము. మందు మొక్కలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జూపార్క్‌లో నాగుల చవితి సందడి



ఆరిలోవ, నవంబర్, 05, ప్రభాతవార్త

నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం ఇందిరాగాంధీ జువాలజికల్ పార్క్ లో సందర్శకులు అధిక సంఖ్యలో హాజరవడంతో సందడి నెలకొంది. పర్యాటకులు వారి వారి కుటుంబాలతో వయసుకు సంబంధం లేకుండా ఆటపాటలతో మహిళలు, వృద్ధులు జూపార్కులో రోజంతా సరదాగా గడిపారు. జూలో జంతువులను చూసి చిన్నారులు ఆనందంలో మునిగి తేలారు. సందర్శకులు అందరికీ సౌకర్యవంతమైన, ఆనందదాయకమైన అనుభవాన్ని అందించడానికి అదనంగా ఎక్కడికక్కడే ఆర్వో డ్రింకింగ్ పాయింట్స్, ప్రతి ఎంక్లోజర్స్ వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు జూ క్యూరేటర్ మంగమ్మ తెలిపారు. నాగల చవితి పండుగ సందర్భంగా 9914 మంది సందర్శకులు జూ పార్క్ ను సందర్శించినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు

## బిసిసిఐ ఉమెన్ అండర్ 15 క్రికెట్ టీమ్‌కు రామకృష్ణాపురం యువతి

ఆరిలోవ, నవంబర్, 05, ప్రభాతవార్త



ఈనెల 21వ తేదీన వన్ డే ట్రోఫీ కటాక్ లో జరగబోయే బిసీసీఐ ఉమెన్ అండర్ 15 క్రికెట్ టీంకు ఆరిలోవ క్రికెట్ అకాడమీ తోటగరువు నుండి స్థానిక 13 వ వార్డు ఆరిలోవ రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన గంటా మౌనిక విజయనగరం తరపు నుండి ఎంపికయింది. దీంతో ఆ గ్రామ సంఘ కమిటీ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి ఆశీస్సులు ఆమెపై ఎల్లవేళలా ఉండాలని, విజయంతో మన గ్రామానికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ యూనివర్శిటీ స్విమ్మింగ్ జట్టు ఎంపిక
### పోటీలకు ప్రారంభించిన స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య ఎన్.విజయ్ మోహన్



విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్శిటి పురుషులు, మహిళల స్వీ మ్మింగ్ జట్టు ఎంపిక విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మంగళవారం జరిగాయి. ఈ ఎంపికల ను ఏయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ, ఏయూ డైరెక్టర్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వీ మ్మింగ్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈపోటీల్లో ప్రతిభ సాధించిన స్వీ మ్మింగ్ క్రీడాకారులు ఆంధ్రాయూనివర్శిటి జట్టుకు ఎంపికయి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన స్పోర్ట్స్ పాలసీ లో క్రీడాకారులకు 3 శాతం ఉద్యోగాలు కల్పించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ నూతన పాలసీ క్రీడా విధానం వలన క్రీడలు అభివృద్ధి తోపాటు క్రీడాకారులు ప్రతిభా వంతులు గా అయ్యేందుకు సాధ్యపడుతుందన్నారు. క్రీడాకారులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నారు. ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ సెస్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ స్పోర్ట్స్ పాలసీ ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేపథ్యంలో క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకం ఒలింపిక్స్ లో బంగారుపతకం సాదిస్తే రూ.75 లక్షలు నుంచి రూ.7 కోట్లుకు పెంపు ను ప్రభుత్వం చేసిందని ఈ విధానం క్రీడాకారులు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యాక్రమలో క్రీడా కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉక్కునగరంలో భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు...
### ఉత్సవాల్లో పాల్గొన్న వెన్నా శ్రీరామమూర్తి

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త



% ఈ పండుగ మన సంప్రదాయాలకు, సాంస్కృతిక మూల్యాలకు ప్రతీకగా నిలుస్తుందని ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి అన్నారు. నాగులను పూజించడం ద్వారా మనం ప్రకృతి పరిరక్షణకు, పర్యావరణానికి మన కృతజ్ఞతను తెలుపే పండగగా పేర్కొన్నారు. నాగ దేవతలకు ఆరాధన చేసి, శుభాలను కోరుతూ జరుపుకునే ఈ పండుగ కుటుంబాలు సంతోషంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో, సంపదతో మరియు సమృద్ధితో ఉండాలని, నాగుల చవితి శుభములు మీ అందరికీ కలగాలని ఆశిస్తూన్నామన్నారు. కార్తీకమాసంలో వచ్చే పవిత్రమైన పండుగల్లో ఒకటి నాగుల చవితి అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు నాగుల చవితికి పుట్టలో పాలు పోసి నాగదేవతలను పూజిస్తారని తెలిపారు. పల్లె ప్రాంతాల్లో ముఖ్యంగా రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు,సర్ప దోష నివారణ,సంతాన భాగ్యం,పంటలకు రక్షణ,ఆరోగ్యం సఖశాంతులు కలగాలని నాగ దేవతను పూజిస్తారన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సూర్యనారాయణమూర్తి,విజ్జపురెడ్డి పట్టాభిరామయ్య,మాదారపు బ్రహ్మాజీరావు,కర్రి శ్రీనివాసరావు,అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు
### పుట్టల వద్ద బారులు తీరిన భక్తజన సందోహం



గాజువాక, నవంబర్, 05, ప్రభాతవార్త

భక్తులు భక్తి శ్రద్ధలతో మంగళవారం నాగులచవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గాజువాక, ఉక్కునగరం, పెదగంట్యాడ, అక్కిరెడ్డి పాలెం, సిందియా, మల్కాపురం, శ్రీహరిపురం తదితర ప్రాంతాలలో గల పుట్టల వద్ద భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి నాగదేవతకు నైవేద్యాన్ని సమర్పించారు. పాలు, గుడ్లు, సిమిడిపెట్టి, పసుపు, కుంకుమ రాసి పూలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. గల్లతో కూడిన కొత్త వస్త్రాన్ని సమర్పించి వేడుకున్నారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి వేడుకగా జరుపుకున్నారు. హిందువులు ఆరాధ్య దేవతనాగదేవతకు కార్తీకమాసం శుక్లపక్షం శుద్ధ చవితి తిధి నాడు భక్తిశ్రద్దలతో నాగులచవితి పేరుతో వేడుకను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు. ప్రకృతి అందులోనూ జంతువులను పూజించడం భారతీయులకు ఆనవాయితీగా వస్తున్న ఆచారమని సమస్త జీవన కోటిలో ఈశ్వరుడు ఉన్నాడని భావన అందరిలో ఉన్నాదని, నాగదేవతను ఆరాధిస్తే కోరిన కొర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం అని అన్నారు. ఈవేడుకల్లో కుటుంబ సమేతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం నాగుల చవితి పండుగ స్థానిక భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జీవీఎంసీ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో వార్డు పరిధి షిప్యాడ్ కాలనీలో నాగుల చవితి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి అందులోనూ జంతువులను పూజించడం భారతీయులకు ఆనవాయితీగా వస్తున్న ఆచారమని అన్నారు. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చవితి నాడు నాగేంద్రుడుని పండగను బంధుమిత్ర సపరివార సమేతంగా జరుపుకుంటున్నామన్నారు. చవితి రోజు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు సర్వ దోషాలు తొలగిపోతాయని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పారిశ్రామిక ప్రాంత ప్రజలందరూ పాల్గొన్నారు.

## పుట్టలో పాలు పోసిన నగర మేయర్ దంపతులు

ఆరిలోవ, నవంబర్, 05, ప్రభాతవార్త



నాగుల చవితి నాడు నాగదేవతను పూజించడం మన హిందూ సంప్రదాయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. మంగళవారం నాగుల చవితి సందర్భంగా ముడసర్లోవ ప్రాంతంలో మేయర్ దంపతులు పుట్టలో పాలు పోశారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైన ఈ దినమున తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవతను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వదినం. ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే నగర ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి
### కుటుంబాల సమేతంగా పుట్టలో పూజలు చేసుకున్న భక్తులు

గూడెంకొత్తవీది నవంబర్ 5 ప్రభాతవార్త



మండలంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టలలో పాలు పోస్తూ భక్తిశ్రద్ధలతో కుటుంబాల సమేతంగా పూజలు చేసుకొని ఆనందంగా గడిపారు.దీంతో మండలంలో పలు ప్రాంతాలలో ప్రత్యేక శోభా అంతరించుకుంది. కుటుంబాలతో వనభోజనాలు ఏర్పాటు చేసుకొని ప్రశాంత వాతావరణంలో ఆనందంతో సేద తీరుతూ ప్రకృతిని ఆస్వాదించారు.

## కార్తీక దీపాల వెలుగులో శివాలయం



రాజవొమ్మంగి, నవంబరు 05, ప్రభాతవార్త

కార్తీక దీపాల వెలుగులో జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయం మంగళవారం కళ కళలాడింది. శివదీక్షలు చేపట్టిన 24 మంది స్వాములు 300 దీపాలతో శివలింగాకారాన్ని రూపొందించి వెలిగించారు. భజనలను చేసారు. కార్తీకమాసం పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన మాసంగా పండితులు వెల్లడిస్తున్నారు. స్వయంభూ వెలసిన ఈ ఆలయంలో పూజలు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు తండోపతండాలుగా వస్తారు. ఈ ఆలయం పర్యాటక ప్రాంతంగా కూడా 1994 సం. లో ఐటిడిఏ గుర్తింపు పొందటం జరిగింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 6 నవంబర్ 2024




# మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ మృతి

**అనకాపల్లి, నవంబర్, 05, ప్రభాతవార్త**

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ (99) అనారోగ్య కారణాలతో మంగళవారం ఉదయం చీడికాడ మండలం పెదగోగాడలో తుదిశ్వాస విడిచారు. మాడుగుల నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు 1983, 1985, 1989, 1994, 1999 ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. ఆ



తర్వాత తెదేపా తరఫున నాలుగుసార్లు వరుసగా గెలుపొందారు. ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తన కేబినెట్ లోకి పశు సంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించారు. రెడ్డి సత్యనారాయణ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లాలోని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు, వివిధ పార్టీల నేతలు సంతాపం తెలిపారు.



## జగదాంబ జంక్షన్‌లోని ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన ఎంపీ శ్రీభరత్

8లో



## ఘనంగా నాగుల చవితి..

భక్తిశ్రద్ధలతో పుట్టల వద్ద పూజలు

- మిగతా 8 లో..

### దీపం లబ్దిదారులకు..

# ఇంటి వద్దే ఇకెవైసీ

## సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు 1967

### జాయింటు కలెక్టరు జాహ్నవి



**అనకాపల్లి, నవంబర్, 05, ప్రభాతవార్త**

దీపం 2 పధకం లబ్ధిదారులకు అవసరమైన ఇ కె వై సీ ప్రక్రియ గ్యాస్ డెలివరీ బాయ్ ల ద్వారా లబ్దిదారుని ఇంటివద్దే ఉచితంగా చేయించుటకు చర్యలు తీసుకున్నట్లు జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ "ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులు అయిన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు (3) గ్యాస్

- తరువాయి 8లో..



## తెలంగాణ.. టూ.. ఆంధ్రా

# బెల్టు జోరు

- గల్లికో బెల్ట్ దుకాణం...?
- నిబంధనలు పాటించేది ఎక్కడ?
- విచ్చలవిడిగా మద్యం అక్రమ రవాణా.
- పట్టించుకోని అధికారులు

**ఎటపాక, నవంబర్, 05, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతమైన ఎటపాకలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ లు రోజుకు ఒకటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వడ్డించే వాడు మనవాడు అయితే ఎక్కడ కూర్చున్న ఒకటే అన్న సామెతలా ఉంది బెల్ట్ షాప్ నిర్వాహకుల పరిస్థితి. అడిగేవారు లేకపోవడంతో తెలంగాణ మద్యం షాప్ ల యజమానులు నిబంధనలు తుంగలో తొక్కి జోరుగా గల్లిల్లో బెల్ట్ షాప్ లు నడిపిస్తున్నారు అనే విమర్శలు మండల వ్యాప్తంగా వెల్లువెత్తున్నాయి.

తెలంగాణ మద్యం యజమానులు అందరు సిండికేట్ గా తయారు అయి వారికి నచ్చిన విధంగా అధిక ధరలకు మద్యం అమ్మకాలు జోరుగా సాగిస్తూ మందుబాబుల సొమ్మును కాజేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించే వారు లేకపోవడంతో ఇష్టానుసారం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.. ప్రక్కన సరిహద్దుగా ఉన్న ఆంధ్ర ప్రాంతానికి తెలంగాణా మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తు బెల్ట్ షాప్ లను నడిపిస్తున్నారు. వీటికి అడ్డకట్ట వేసేందుకు ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం స్పందించకపోవటంపై సర్వత్రా విమర్శలు

- తరువాయి 8లో..

### ఏపీలో మహిళలకు

## రక్షణ కల్పించండి

### డిబిపి జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



8 లో..

### ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం నవంబర్ 10న

## ఎంపిక పరీక్ష

ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



8 లో..

## ట్రాఫిక్ సమస్యలపై

### పోలీస్ కమీషనర్, జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

**విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త**



మహా విశాఖ నగరంలో కలుగుతున్న ట్రాఫిక్ నకు సంబంధించిన పలు సమస్యల ను పరిష్కరించుటకు గాను విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంక బ్రత భాగ్చి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం జీవీఎంసీ కమిషనర్ చాంబర్లో, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, ఎన్.హెచ్.ఎ ప్రతినిధులు, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.ప్రవీణ్ కుమార్ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ శంఖ బ్రత భాగ్చి మాట్లాడుతూ విశాఖ నగరంలో పలు ప్రాంతాల్లో, జంక్షన్ల లో కలుగుతున్న ట్రాఫిక్ నకు సంబంధించి సీసీ కెమెరాలు, వీధిలైట్లు, ట్రాఫిక్ సిగ్నల్, జంక్షన్ లైట్లు, హైవేలో లైట్లు, కాంతివంతం లేని లైట్లు, గుర్తించిన చీకటి ప్రదేశాలు, కొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు, రోడ్ల మరమ్మత్తులు తదితర సమస్యలకు జీవీఎంసీ సహకరించి పరిష్కారించాలని అన్నారు. నగరంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తాగే బృందాలు, హత్యలు తదితర వాటిని నియంత్రించేందుకు నగరంలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు, జంక్షన్ లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాట్లు, మరమ్మత్తులు చేపట్టాలని, రోడ్డు ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు. రోడ్డు భద్రతా కార్యక్రమాల్లో పలు సమస్యలన్నీ అడ్డంకులుగా ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ స్పందిస్తూ నగరంలో ఒక లక్ష పద్దెనిమిది వేల పై చిలుకు వీధి దీపాలు జంక్షన్ లో లైట్లు కలిగి ఉన్నాయని, పనిచేయని వాటిని మరమ్మతులు చేపడుతున్నామని, చీకటి ప్రాంతాలను గుర్తించి అక్కడ కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నామని, కాంతివంతమైన లైట్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులకు, సంబంధిత ఏజెన్సీలకు ఆదేశించడం అయినదని కమిషనర్ పోలీస్ కమిషనర్ కు తెలిపారు. అలాగే సి.సి. కెమెరాలను, పెడస్ట్రియన్

- తరువాయి 8లో..





## విశాఖపట్నం పోర్ట్‌కి మరో అరుదైన గౌరవం

- మిగతా 8 లో..



ఘనంగా బత్తుల భీష్మారావ్ 39వ వర్ధంతి

వివరాలు 8లో..



## సనాతన ధర్మం కోసమే పోరాడుతున్నా..

వివరాలు 8లో..

# జగదాంబ జంక్షన్‌లోని ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

నాగుల చవితి సందర్భంగా విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మతుకుమిల్లి జగదాంబ జంక్షన్‌లో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ నాగదేవత పూజలో పాల్గొని ప్రజా శ్రేయస్సు కోసం ప్రార్థన చేశామని తెలిపారు.. ఆయనతో పాటు టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్, 31వ వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# ఏపీలో మహిళలకు రక్షణ కల్పించండి

## డిబిపి జాతీయ అధ్యక్షులు వడ్డమూరి కృష్ణ స్వరూప్

నక్కపల్లి, నవంబర్, 05, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో మహిళల రక్షణ విషయమై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్డమూరి కృష్ణ స్వరూప్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అనేకమైన సంఘటనలు జరుగుతూ వస్తున్నాయని ఆ సంఘటన చూస్తే బాధాకరంగా ఉందని ఆయన అన్నారు. పోలీసులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని తప్పు చేసేవాడు చట్టం నుండి తప్పించుకోవడానికి ఏ మాత్రం అవకాశం ఉండకూడదని ఆ విధమైన కఠినమైన నిర్ణయాలతో ముందుకు వెళితే భవిష్యత్తులో తప్పు చేయడానికి భయపడతారని ఆయన అన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర డిబిపి పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తి పూర్తిగా క్షీణించాయని, స్వయంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడారంటే ఎటువంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థమవుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అయినా భవిష్యత్తులో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించి శాంతి భద్రతలను కాపాడాలని స్వరూప్ కోరారు. ఇటువంటి సంఘటనపై రాష్ట్ర గవర్నర్కు డి బి పి జాతీయ పార్టీ తరపున లేఖ రాస్తున్నానని కృష్ణ స్వరూప్ చెప్పారు. రాష్ట్రంలో దళితుల మీద దాడులు పెరిగే అని వీటి నియంత్రణకు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో జాతీయ పార్టీ తరపున రాష్ట్రంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని కృష్ణ స్వరూప్ అన్నారు.

## ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం

# నవంబర్ 10న ఎంపిక పరీక్ష

## ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

అర్హులైన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిఎస్సీ ఔత్సాహికులకు ఉచిత శిక్షణ అందించే నిమిత్తం ఈ నెల 10వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. జిల్లాలో పది కేంద్రాల్లో ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందని ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నుంచి సుమారు 3,200 మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారని పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ, ఇతర ఏర్పాట్ల నిమిత్తం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో నెట్ వర్క్, విద్యుత్ సదుపాయం నిరంతరాయంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఆర్టీసీ సర్వీసులను ఆయా కేంద్రాల రూట్లలో నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను సూచించారు. ఈ క్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 3,200 దరఖాస్తులు వచ్చాయని, పోటీ పరీక్షలో మెరిట్ సాధించిన వారిని ఎంపిక చేస్తామని చెప్పారు. ఎంపికైన వారికి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని, మెటీరియల్ అందిస్తామని, మెస్ ఫీజులు చెల్లిస్తామని వివరించారు. మూడు నెలల కాలానికి గాను ప్రభుత్వం రూ.28 వేల వరకు చెల్లిస్తుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,050 మందికి ఉచిత శిక్షణ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, డి.ఎం.హెచ్.ఓ. పి. జగదీశ్వర రావు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్‌కి మరో అరుదైన గౌరవం

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (VPA) తన ఖాతాలో మరో విజయాన్ని నమోదు చేసుకుంది. ప్రతిష్ఠాత్మకమైన "సముద్రి పర్యావరణ సురక్ష ట్రోఫీ" విశాఖపట్నం పోర్ట్ ని వరించింది. సముద్ర జలాల్లో ఆయిల్ కలుషితం, విపత్తు అంతుచేసే ప్రతిభ మరియు సంసిద్ధతలో అత్యుత్తమ పనితీరు చూపించినందుకు ఈ ట్రోఫీని అందజేస్తారు. ఈ ఏడాది ఈ అవార్డు ని పోర్ట్ గెలుచుకుంది. ఢిల్లీలోని కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన 26వ జాతీయ ఆయిల్ స్పిల్ డిజాస్టర్ కంటిజెన్సీ ప్లాన్ %ు ప్రిపేర్డ్‌నెస్ మీటింగ్‌లో ఈ అవార్డు ను పోర్ట్ అధికారులు అందుకున్నారు. సముద్ర పర్యావరణ సురక్ష ట్రోఫీ కోసం మేజర్ పోర్టులు పోటీ పడతాయి. ఈ ఏడాది విశాఖపట్నం పోర్టుకు అవార్డు లభించింది. సముద్ర జలాల్లో ఆయిల్ కలుషం, విపత్తు ప్రతిభలను అమలు చేయడంలో, ఆయిల్ స్పిల్ నియంత్రణ కోసం పాటించే ప్రామాణిక నిర్వహణ విధానాలు (SOPT) లో అత్యుత్తమ పనితీరును ప్రదర్శించడం వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డు ను అందజేస్తారు. ఆయిల్ స్పిల్ నియంత్రణలో సన్నద్ధతకు మరియు సముద్ర పర్యావరణ పరిరక్షణలో విశాఖపట్నం పోర్ట్ ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ అవార్డు అద్దం పడుతోంది. పోర్ట్ కార్యదర్శి శ్రీ టీ. వేణు గోపాల్, ఈ వివరాలను మీడియా కు వెల్లడించారు.

# ఘనంగా బత్తుల భీష్మారావ్ 39వ వర్ధంతి

చింతూరు, నవంబర్, 05, ప్రభాతవార్త

అమరజీవి భత్తుల భీష్మారావు 39 వ వర్ధంతి చింతూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భీష్మారావు సేవలను పార్టీ నాయకులు కొనియాడారు. సిపిఎం నాయకులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్న దోపిడీకి వ్యతిరేకంగా, భూస్వామ్య వ్యతిరేకంగా, గిరిజన ప్రజల్లో చైతన్యవంతం చేసుకుంటూ ఏర్పడిందని ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న కామ్రేడ్ భీష్మారావు, కామ్రేడ్ బందారు చంద్రరావు ల పై పీపుల్స్ నక్సలైట్స్ 1985 నవంబర్ 5వ తేదీగున ప్రాంతంలో మాటు వేసి హత్య చేశారని, మన్యం ప్రాంతంలో సిపిఐ పార్టీకి వారు ప్రాణాలను త్యాగం చేశారని వారి ఆశయాల సాధన కోసం పునాదులు వేశారని ఆయన అన్నారు. బత్తుల భీష్మారావు తనయుడు బత్తుల లెనిన్, మాజీ జెడ్పీటీసీ మొర్ల రంగమ్మ, వారు బందారు శరత్ భీష్మారావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# ట్రాఫిక్ సమస్యలపై పోలీస్ కమీషనర్, జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

(మొదటి పేజీ నుంచి)



క్రాసింగ్ సిగ్నల్స్ లను పునరుద్ధరిస్తున్నామని, ప్రజా అవగాహన కొరకు జీబ్రా లైన్స్ ను, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలకు సంబంధించి పోలీసు వారు సహకరించాలని, ఆ విషయమై పోలీసు, జీవీఎంసీ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు సహకరించాలని పోలీస్ కమిషనర్ ను జీవీఎంసీ కమిషనర్ కోరారు. నగరంలో స్థలాలను గుర్తించి వెండింగ్ జోన్లను వీధి వ్యాపారస్తుల కొరకు ఏర్పాటు చేయుటకు చర్యలు జరుగుచున్నదని, అలాగే ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పలుకూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్ లను ఏర్పాటు చేయుటకు పరిశీలన చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. డిసెంబర్ ఆఖరి నాటికి పలు సమస్యలను పరిష్కరిస్తామని పోలీస్ కమిషనర్ కు జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి.సత్యనారాయణ రాజు, సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీధర్, స్మార్ట్ సిటీ అధికారులు, కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హాస్పెన్, ఈస్ట్-2 ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దీపం లబ్దిదారులకు.. ఇంటి వద్దే ఇకెవైసీ

(మొదటి పేజీ నుంచి)

సిలిండర్ లు ఉచితంగా అందజేస్తున్న దీపం 2 పథకాన్ని అక్టోబరు 31 అనకాపల్లి జిల్లాలో అమలుచేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. ఈ పథకంలో ప్రజల సౌకర్యార్థం మరి కొన్ని వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం క్రింద మొదటిసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలని లబ్ధిదారులు అక్టోబరు 29 తేది నుండి 2025 సంవత్సరం మార్చి 31 తేది వరకు తమ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకున్న ఎడల, మొదటి విడత ఉచిత సిలిండర్ సరఫరా జరుగునని తెలియజేశారు. కావున లబ్ధిదారులు ఈ అవకాశమును వినియోగించుకోవాలన్నారు. డెలివరీబాయ్ వినియోగదారుని ఇంటికి గ్యాస్ తెచ్చినప్పుడు ఖాళీ గ్యాస్ సిలిండర్ సిద్ధముగా ఉంచుకోవాలని, లబ్ధిదారుడు ఈ పథకము క్రింద తీసుకున్న గ్యాస్ సిలిండర్ ఇకరులకు ఇవ్వరాదని, వారు మాత్రమే తమకు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి వినియోగదారుడు ఇంటి వద్దే "కెవైసీ" ప్రక్రియ గ్యాస్ డెలివరీ బాయ్ ద్వారా జరుగునని, అందుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈ దీపం-2 పథకం పై లబ్ధిదారులు తమకున్నా సౌకర్యాలు లేదా ఫిర్యాదులు తెలిపేందుకు తమ సంబంధిత వార్డ్ లేదా గ్రామ సచివాలయము యందు లేదా టోల్ ఫ్రీ నంబరు 1967 ఫోన్ చేసి తెలియజేస్తే సత్వర చర్యలు తీసుకోవడమును తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆర్థికంగా మేలు చేయుటకు ఉద్దేశించిన ఈ పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని ఎటువంటి అవకతవకలకు గాని, "బ్లాక్ మార్కెట్" కు తరలించడం గాని పాల్పడరాదని జిల్లాలోని లబ్ధిదారులు అందరికు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# మండలంలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు



గూడెంకొత్తవీధి నవంబర్ 5 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన పథకంలో మెనూ అమలు చేయకుండా నిర్లక్ష్యంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. మంగళవారం జీకేవీధి మండలంలో పెదవలస, అక్కవరపుపేట, నేరెళ్ల బంద, కొడిసింగి ఎంపీపీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.కాలం చెల్లిన రాగి పిండి వినియోగించడంపై సీరియస్ అయ్యారు.గుడ్లు సరఫరా సకాలంలో జరగడంలేదని పిల్లలకు అందించే చిక్కీలు పాఠశాలల రీఓపెనింగ్ నుండి సరఫరా కాలేదని ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని మధ్యాహ్న భోజన నిర్వాహకులు తెలిపారు. మెనూ ప్రకారంగా అమలు చేయడం లేదని మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.నిర్లక్ష్యంపై తక్షణమే రాతపూర్వక వివరణ ఇవ్వాలని ఎంఈఓ లను ఆదేశించారు.మండల పరిధిలో మెనూ సక్రమంగా అమలు చేయకపోతే విద్యాశాఖ అధికారులదే బాధ్యతని పాఠశాలల పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.పాఠశాలలకు అందించాల్సిన గుడ్లు చిక్కీలు సకాలంలో చేరకపోతే బిల్లులు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ టీఎంఎఫ్ కోఆర్డినేటర్,ఎంఈఓ సైరస్ ఎస్ ఏలు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖులు దర్శనం

పాడేరు,నవంబర్,5, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని మంగళవారం ప్రముఖులు దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు తాలూకా కప్పి శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఆలయాన్ని దర్శించుకున్నవారిలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, విశాఖ మాజీ మాజీ పరిషత్ చైర్‌పర్సన్, వంజంగి కాంతమ్మ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ ఎంపిపి బొర్రా విజయ రాణి, పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాథరావు నాయుడు, హేమలత,జికెవీధి డిప్యూటీ తహశీల్దార్ వంతెంట్ల కుమారస్వామి కుటుంబ సభ్యులు పాల్గొనగా సాయంత్రం పవిత్ర ఆకాశ దీపారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, శివుని ఆశీర్వచనము పొందారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు సాధన ఈశ్వరమ్మ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక బృంద సభ్యులు ఉప్పల వెంకట రత్నం, రాజుబాబు, కొట్టగుళ్లి రామారావు, బాబురావు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్,సత్యవతిపు సోమరాజు, సిహెచ్ రమాదేవి, దేముడు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ కుంభకోణం దారులకు అండగా ఉంటారా?

### పాడేరు ఎమ్మెల్యేను ప్రశ్నించిన దేవరపల్లి సర్పంచ్

గూడెంకొత్తవీధి నవంబర్ 5 ప్రభాతవార్త



మండలంలో గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నాయకుల ఆధ్వర్యంలో 20 కోట్ల 80 లక్షల సోలార్ కుంభకోణం జరిగిందని అలాంటి నాయకులకు పాడేరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అండగా ఉంటానడం హాస్యాస్పదంగా ఉందని దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు అన్నారు. 2014-19 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కరెంటు లేని గ్రామాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంటు అందించేందుకు 20 కోట్ల 80 లక్షల వ్యయంతో మారుమూల గ్రామాలకు ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జికేవీధి గ్రామాలకు విద్యుత్ సరఫరా అందించారని దీంతో ఆయా గ్రామాలలో సోలార్ ప్లాంటేషన్ ద్వారా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ సోలార్ ప్లాంట్లను స్వాధీనం చేసుకోకపోవడంతో అదును చూసిన గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలార్ ప్లాంటేషన్ ఉన్న గ్రామాలకు చొరబడి ఆదివాసీలకు ప్రలోభాలకు గురిచేసి పెద్ద ఎత్తున సోలార్ బ్యాటరీలు, సోలార్ ప్లేట్లు లూటీ చేసి రాజమండ్రి ప్రాంతానికి చెందిన వ్యక్తికి విక్రయించి సొమ్ము చేసుకోవడం జరిగిందన్నారు. అలాంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే అండగా ఉంటాం అనడం సమంజసమేనా అంటూ ప్రశ్నించారు.మండలం మీద ప్రేమ ఆప్యాయత చిత్తశుద్ధి ఉంటే సోలార్ ప్లాంట్ల సామాగ్రిని విక్రయించిన కుంభకోణంలో దోపిడీ ముఠా నాయకులపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలకు తీసుకోవాలన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఏమేమి చేశారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయిన అప్పుడే విమర్శలు చేయడం ఎమ్మెల్యేకు తగదని ఖండించారు.గిరిజన ప్రాంత సమస్యలపై అసెంబ్లీకి వెళ్లి గళమెత్తి గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో నాలుగు నెలల చిన్నారి మృతి

చింతూరు నవంబర్ 5 ప్రభాతవార్త



చింతూరు ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నాలుగు నెలల చిన్నారి మృతి చెందింది. వడలవాడ గ్రామానికి చెందిన కలుముల దుర్గారావు దంపతుల పసిబిడ్డ అనారోగ్య కారణంగా మృతి చెందింది. ఎగ శ్వాసతో ఇబ్బంది పడుతున్న చిన్నారిని, సోమవారం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందిస్తుండగానే మంగళవారం చిన్నారి మృతి చెందటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం వికటించడం వల్లే తమ చిన్నారి మృతి చెందినట్లు వారు ఆరోపించారు. విషయం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి వెళ్లటంతో స్పందించిన ఆయన విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు.

## మంచి నాయకుడిని కోల్పోయాం: "బైరా దిలీప్"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ అని అటువంటి నాయకుడు మరణం బాధ కలిగించిందని ప్రముఖ వ్యాపారవేత్త బైరా దిలీప్ చక్రవర్తి తన సంతాపంలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో నందమూరి తారకరామారావు నేర్పిన క్రమశిక్షణలో ఎదిగిన మొక్కని అటువంటి వ్యక్తి రెడ్డి సత్యనారాయణ మన మధ్య లేరనే మాట నమ్మలేక పోతున్నానని అన్నారు.మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ ఎంతోమందికి ఆదర్శప్రాయులని అందులో తను ఒకడిని వక్కతని అన్నారు. మాడుగుల నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో ఈనాటికి సుస్థిర స్థానాన్ని సంపాదించారని, అటువంటి నాయకుడు మళ్ళీ చూడలేమని సంతాపంలో తెలిపారు. దిలీప్ చక్రవర్తి తో పాటు నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, రాష్ట్ర టిడిపి నాయకులు నాయని రాష్ట్ర, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కురం దాను నూకరాజు, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు తదితరులు రెడ్డి సత్యనారాయణమూర్తి పట్ల కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.

# మండల కేంద్రంలో దొంగల హల్‌చల్

ముంచంగిపుట్టు నవంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలో దొంగలు హల్చల్ చేస్తున్నారు సోమవారం అర్ధరాత్రి మండల కేంద్రంలో ఓ కిరాణా షాప్‌లో చొరబడి నగదు తో పాటు కొన్ని కిరణ వస్తువులను సైతం దొంగిలించిన పోయారు. పలు దుకాణాల్లో చోరీకి విఫల యత్నం చేశారు.అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల కూడలిలో నారం శెట్టి కిషోర్ కుమార్ కు చెందిన లక్ష్మీ మణికంఠ కిరాణా జనరల్ స్టోర్స్ లో సోమవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు కట్టర్ సహాయంతో ఇనుప గ్రిల్స్ ను తొలగించి లోపలికి చొరబడి షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. షాపులోకి చొరబడి మూడు షాపు భాగంలో అమర్చిన సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. షాపులోకి ప్రవేశించి పలు రకాల కిరాణా వస్తువులతో పాటు సుమారు రూ.20 వేల వరకు నగదును ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం షాపు యజమాని వసంత కిషోర్ షాపును తెరిచేందుకు వచ్చి చూసేసరికి షాపు లోపల భాగంలో షట్టర్ ఎత్తి ఉండటం సామాన్లన్నీ చిందరవందరగా పడి ఉండడంతో దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఇదిలా ఉండగా అదే తరహాలో మరో రెండు మూడు షాపుల్లో దొంగలు చోరీ చేసేందుకు విఫల యత్నం చేసినట్లుగా సీసీ కెమెరాలు రికార్డు అయింది అయితే దొంగలు గుర్తుపట్టకుండా ఉండేందుకు ముఖానికి మాస్కులు ధరించడం తో ఎవరనేది తెలియ రాలేదు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జె. రామకృష్ణ హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని షాపును క్షుణ్ణంగా పరిశీలించి దొంగతనం జరిగిన తీరును పరిశీలించి అందుకు సంబంధించిన వివరాలను షాపు యజమాని వసంత్ కిషోర్ ను అడిగి తెలుసుకున్నారు అనంతరం దొంగలు వదిలిపెట్టి వెళ్లిన కట్టర్లను స్వాధీనం చేసుకొని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న పలు సీసీ కెమెరాలు పోలీసులు తనిఖీ చేస్తున్నారు. అయితే రాత్రి ఒంటిగంట నుండి మూడు గంటల మధ్యకాలంలో దొంగతనం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దొంగలు తొందరలో షాపు వద్ద వదిలిపెట్టిన కట్టర్లు ఇనుపరాడలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. త్వరలో క్లూస్ టీం ను రప్పిస్తామని ఎస్సై తెలిపారు. అదే విధంగా రాత్రి సమయాల్లో గస్తిని ముమ్మరం చేస్తామని రాత్రి 10:00 నుంచి ఉదయం 6 గంటల వరకు రోడ్లపై అనవసరంగా ఎవరూ తిరగవద్దని అలా తిరిగిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మండల కేంద్రంలో దొంగల నాలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై రామకృష్ణ మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# కోరెడ్ల విజయ గౌరినే గెలిపించండి : ప్రొ. కె ఎస్ చలం.

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త



రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా యూటీఫ్, వివిధ సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయ గౌరీ గారిని గెలిపించాలని ఈ రోజు విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం చేశారు. ఆరు జిల్లాల నుండి వచ్చిన వివిధ ఉపాధ్యాయ ప్రతినిధుల సమావేశంలో ప్రొఫెసర్ కె ఎస్ చలం గారు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, దీనిని కాపాడుకోలేకపోతే రాబోయే కాలంలో దేశాభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఏ దేశమైనా ముందుకు కదలాలంటే విద్యారంగం కీలకమని తెలుపుతూ, అటువంటి విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నేడు ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకి నెట్టబడిందని రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలు అమలు కాలేదని తెలుపుతూ ఉత్తరాంధ్ర వాణి చట్టసభల్లో వినిపించాలంటే ఆమెను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలోని ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు. జీవో 117 ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తోందని పేర్కొన్నారు. దీనిని నిలదీయాలంటే పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి విజయ గౌరి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సభలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవి ఎస్ శర్మ, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల కార్యదర్శి శ్రీ కాంతారావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఐద్వా కార్యదర్శి వై. సత్యవతి, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాన కార్యదర్శి ఎ. అజ శర్మ, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు రాము, చౌదరి రవీంద్ర, నాగమణి, కిషోర్ కుమార్, నిర్మల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 3, 5, 6 జోన్ల అభివృద్ధి పనులపై

# జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన



విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ పరిధిలోని 3, 5, 6 జోన్లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం ఆయన 3వ జోన్ పరిధిలోని ఎంవిపి కాలనీ సెక్టార్ 11 వద్ద ఉన్న శ్మశాన వాటికను, కేఆర్ఎం కాలనీలో ఉన్న శ్మశాన వాటికను, 5వ జోన్ పరిధిలోని దొండపర్తి జంక్షన్ నుండి అక్కయ్యపాలెం ప్రధాన రహదారి వరకు అభివృద్ధి చేస్తున్న రోడ్డును, గొల్లలపాలెం మార్కెట్ వద్ద ఉన్న శ్మశాన వాటికను, యారాడ కొండపై అభివృద్ధి పరుస్తున్న రోడ్డును, 6వ జోన్ పరిధిలోని సుందరయ్య కాలనీ హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ జోన్-3 లోని ఎం.వి.పి. కాలనీ, సెక్టార్ 11 వద్ద, కె.ఆర్.ఎం. కాలనీలో అభివృద్ధి చేస్తున్నశ్మశాన వాటికలను, గొల్ల పాలెం మార్కెట్ వద్ద అభివృద్ధి పరుస్తున్న శ్మశాన వాటికను పరిశీలించి అన్ని మౌలిక వసతులు కల్పించాలని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలుగకుండా పోగ బయటకు రాకుండా చర్యలు చేపట్టడంతో పాటు శ్మశాన వాటికలకు ఒక నందనవనంలా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దొండపర్తి జంక్షన్ నుండి అక్కయ్యపాలెం ప్రధాన రహదారి వరకు అభివృద్ధి పరచిన రోడ్డును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దొండపర్తి జంక్షన్ వద్ద కాలువలు విస్తరణ చేపట్టవలసి ఉందని అధికారులు తెలుపగా విస్తరణకు అవసరం మేరకు కాలువ వద్ద ఆక్రమణలను తొలగించి మరమ్మత్తులు చేస్తే కాలువలు విస్తరించవలసిన పని ఉందని, కాలువ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. యారాడ కొండపై ఉన్న రోడ్డును పరిశీలించి ఘాట్ ప్రాంతం గుండా పోయే ద్విచక్ర వాహనాలు, స్కూల్ బస్సులు ఇతర వాహనాలు ప్రమాదాల జరగకుండా రోడ్డును సెంకకిరణంగా, ప్రణాళికాయుతంగా అభివృద్ధి పరచాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం 6వ జోన్ గాజువాక ప్రాంతంలో సుందరయ్య కాలనీ హెడ్ వాటర్ వర్క్స్ లో 10 ఎంజిడి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పునర్నరణ మరియు ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి ఫిల్టర్ బెడ్స్, ఎలక్ట్రికల్ కాంపోనెంట్స్ ఇన్స్టాలేషన్, పిక్కింగ్ ఫ్లో మీటర్లు, ఎస్ సి ఏ డి ఏ తో సిస్టం ఇంటిగ్రేషన్ మొదలైనవి పరిశీలించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పూర్తి సమాచారంతో డిజిటల్ డిస్ప్లే బోర్డును ప్రవేశ ప్రాంతం వద్ద ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, సంపత్ కుమార్, సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, బి.రాము, బి.శ్రీనివాస్ శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏడుకొండలు, రాణి ప్రసన్న, గంగాధర్, సహాయ వైద్యాధికారులు బి.ప్రసాద్ రావు, డాక్టర్ కిరణ్ కుమార్, సునీల్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి పారిపోయిన బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన విశాఖ పోలీసులు

విశాఖ క్రైం, నవంబర్, 05, ప్రభాతవార్త



చదువుపై తల్లిదండ్రుల ఒత్తిడి తో విసిగి చెంది అనంతపురం జిల్లా, గుత్తి ప్రాంతంలో తన ఇంటి నుండి పారిపోయి ఒంటరిగా విశాఖకు వచ్చిన బాలుడుని విశాఖ పోలీసులు గుర్తించారు...ఈ మేరకు సురక్షితంగా బిడ్డముగా అతని తండ్రికి అప్పగించారు.. సోమవారం రాత్రి విశాఖ నగర ఆర్.టి.సి కాంప్లెక్స్ కు చేరుకొని, ఒంటరిగా బాధపడుతున్న 15 ఏళ్ల బాలుడిని అక్కడ ఉన్న ప్రజల సాయంతో పోలీసులు గుర్తించారు..అనంతరం బాలుడిని పాపా హోం లో భద్రముగా ఉంచారు..అనంతరం అతని తల్లి దండ్రులకు సమాచారం అందించారు..మంగళవారం బాలుడు తండ్రికి అప్పగించారు..తప్పిపోయిన కుమారుడిని తిరిగి భద్రముగా అప్పగించిన విశాఖ నగర పోలీసులకు బాలుడి తండ్రి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నగర పోలీస్ కమిషనర్ నగర పోలీస కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి బాలుడిని భద్రముగా ఉంచి, అతని తండ్రికి అప్పగించిన సిబ్బందిని అభినందించారు.

# ఘనంగా నాగుల చవితి..

## భక్తిశ్రద్ధలతో పుట్టల వద్ద పూజలు

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

నాగుల చవితి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పుట్టల వద్ద తమ ముక్కులను తీర్చుకున్నారు. నాగమ్మకు పాలు పోసి , కోడిగుడ్లు తో పాటు చలిమిడి, చిమ్మిలి తదితర ప్రసాదాలు పాట్టలో వేశారు. నగరంలో పాము పుట్టలు కనీసం కూడా లేకపోవడంతో నగర్ శివారులకు ప్రజలు కుటుంబ సమేతంగా వెళ్లారు. జూ పార్క్, కంబాలకొండ , ఐఎన్ఎస్ కళింగా, మధురవాడ, సాగర్ నగర్, సింహాచలం, వేపగుంట, మధురవాడ, అడివివరం, తదితర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. పుట్టలో పాలు వేసిన తర్వాత పిల్లలు మందు గుండ్ల సామాన్లు కాల్చారు. చవితి ఆనంద ఉత్సవంతో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## సనాతన ధర్మం కోసమే పోరాడుతున్నా..

విశాఖపట్నం, నవంబర్, 05, ప్రభాతవార్త

హిందుత్వం మహా గొప్ప మతమని మన పూర్వీకులు సూచించిన పండగలు పూజ పునస్కారాలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిందేనని మహిళా నాగ సాధు అన్నారు. మంగళవారం నాగుల చవితి సందర్భంగా జోడుగుళ్ళ పాలెం లో గల నాగాలక్షమానికి ఆమె చేరుకున్నారు. ముందుగా ఆమె పరమశివునికి పాలు, పళ్ళ రసాలతో అభిషేకాలు చేశారు. అనంతరం శివునికి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాను సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తున్నానని వీటికోసం అవసరమైతే ఆత్మార్పణకు సైతం సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు. ఆమెతోపాటు ఆశ్రమ స్వామీజీ కూడా పాల్గొన్నారు.

# తెలంగాణ...టూ... ఆంధ్రా 'బెల్టు' జోరు..

(మొదటి పేజీ నుంచి)

వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా అంతటా బెల్టు షాపుల దందా కొనసాగుతోంది. రామగోపాలపురం , తోటపల్లి, కావవరం, గన్నవరం , నందిగామ , లక్ష్మీపురం , పాలమడుగుతో పాటు పలు గ్రామాలలో ఈ దందా సాగుతోంది. దీంతో ఏజెన్సీవాసులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు కలుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. దుమ్ముగూడెం మండలంలోని చెరువల్లి , కొత్తపల్లి ప్రాంతాల నుంచి మద్యం విక్రయాలు భారీగా సాగుతున్నాయి. ఇక్కడి నుండి ఆంధ్రాకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. ఈ రహదారిలో తరచూ జరుగుతున్న ప్రమాదాలకు కూడా ఈ మద్యం విక్రయాలే కారణమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దుమ్ముగూడెం కేంద్రంగా పక్క రాష్ట్రాలకు మద్యం సరఫరా చేస్తున్నారు. సాయంత్రం ఆరు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు పాన్ షాపుల వద్ద వాహనాల రద్దీ కనిపిస్తోంది. మద్యం షాపుల్లోకి ఎంఆర్‌పీకి ఇవ్వాలనే ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ అధిక రేట్లకు విక్రయించేందుకని వాటిని బెల్టు షాపులకు తరలిస్తున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని మండు బాబులు ఆవేదన , ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్‌ శాఖ అక్కడ చివరకు ఇళ్ల మధ్య కూడా ఏర్పాటు చేస్తున్న బెల్టు షాపులను నియంత్రించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఇకనైనా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గార్డెన్ సుందరీకరణ పనులు వేగవంతం



### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశం

అరకులోయ, నవంబర్ 5, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని ప్రముఖ సందర్శిత ప్రాంత మైన పద్మాపురం గార్డెన్ సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. పర్యాటకులను మరింతగా ఆకర్షించే విధంగా సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేస్తామని అన్నారు. మంగళ వారం పద్మాపురం గార్డెన్‌లో పర్యటించారు. గార్డెన్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గార్డెన్ లోపల ఉన్న సిసి రోడ్ను పరిశీలించి ఆధునీకరణకు పలు సూచనలు చేశారు. మరుగుదొడ్లను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు బయటకు కనబడకుండా వ్యూ కట్టర్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హాట్ ఎయిర్ బెలూన్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులన్నీ ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఎయిర్ బెలూన్ నిర్వాహకులకు ప్రత్యేకంగా షెడ్డు నిర్మించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.వేణుగోపాల్, ఏఈ అభిషేక్, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజిబాబు, హాట్ ఎయిర్ బెలూన్ నిర్వాహకులు గట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మన్యంలో నాగుల చవితి

### పుట్టల కోసం జనం అన్వేషణ

పాడేరు,నవంబర్5, ప్రభాతవార్త



నాగుల చవితి పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయపద్దతిలో ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా కుటుంబ సభ్యులతో పుట్టలు వద్దకు వెళ్లి పుట్ట ఆవరణలో తుప్పలను తొలగించి నీటితో శుభ్రం చేసి పుట్ట ఉన్న ఆవరణం అంతా ముగ్గులు, పసుపు కుంకుమ పెట్టీ ప్రత్యేక పులతో పుట్టను అలంకరించి అనంతరం పుట్టలో పాలు, గ్రుడ్లు పోసి వడ పప్పు, చెరుకు, సిమ్మిడి, టెంకాయ గుజురు ఇలా నాగేంద్రునికి ఇష్టమైన ఆహారాన్ని పుట్టలో పోసి కొబ్బరికాయ కొట్టి అరటి పండ్లు పెట్టీ అలాగే నాగలి తువ్వాళ్ళు పుట్టకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రుని ఆశీస్సులు పొందారు. పూజలు అనంతరం పుట్ట వద్ద సంప్రదాయ పద్ధతిలో మందుగుండు సామగ్రి కాల్చుతూ భక్తి శ్రద్ధలతో నాగులే చవితి పండుగను హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అలాగే నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోయడానికి ప్రజలు పొలాల్లోని, అడవుల్లోకి వెళ్లి పుట్టలను అన్వేషించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టల కోసం ప్రజలు అన్వేషించి అవి దొరకడంతో నాగుల చవితి పూజలు నిర్వహించి పూజలు చేయడం కనిపించింది.

## బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### జిల్లా పర్య వేక్షణాధికారి వై.చంద్రశేఖర్

పాడేరు,నవంబర్5,ప్రభాతవార్త

బాలల సంరక్షణ కేంద్రాలు నడుపుతున్న సంస్థలకు, వ్యక్తులకు తెలియజేయునదేమనగా జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015, సవరించబడిన చట్టం 2021లోని సెక్షన్ 41 ప్రకారం, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) నిబంధనలు 2016, సవరించబడిన నిబంధనలు 2022 లోని నిబంధన 21 ప్రకారం, 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల' కొరకు మరియు 'చట్టంతో విభేదించబడిన పిల్లల' కొరకు, పూర్తిగా కానీ, పాక్షికంగా గాని, ప్రభుత్వం చేతగాని, ప్రభుత్వేతర సంస్థల చేతగాని, కేంద్ర ప్రభుత్వం నుండి లేదా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు పొందడం ద్వారా కానీ, ప్రభుత్వ నిధులు లేకుండా కానీ, నడుపబడుతున్న బాలసంరక్షణ కేంద్రాలన్నీ, ఇతర ఏదైనా చట్టం క్రింద లైసెన్సు తీసుకున్నప్పటికీ, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం 2015లోని సెక్షన్ 41 క్రింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా సంచాలకులు, బాలల సంక్షేమం, సంస్కరణల సేవల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈనెల 22వ తేదీన దినపత్రికలలో ప్రకటనను జారీ చేసారు. కనుక బాలల సంరక్షణ కేంద్రాలుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్నవారు నిర్దేశించబడిన ప్రొఫార్మాలో నింపబడిన దరఖాస్తుతో పాటు అన్ని కాపీలు జతచేసిన దరఖాస్తును ఈనెల 11వ తేదీ లోగా సంచాలకులు, బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధిబాలల సంక్షేమశాఖ, విజయవాడ, కార్యాలయానికి పంపవలెనని తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి నోటిఫికేషన్, చిరునామా, అర్హతలు, జాతపరచాల్సిన డాక్యుమెంట్ల చెక్ లిస్టులు మొదలైనవాటినీ అనే వెబ్ సైటు పొందవచ్చును. దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ (లేదా) రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే రెండింటి ద్వారా ఖచ్చితంగా పంపాలిని సూచించారు. తదుపరి సమాచారం కావలసిన యెడల, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి, వై.చంద్రశేఖర్ జిల్లా పర్య వేక్షణాధికారి పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా 9030153369 వారిని, టి.సద్దు, జిల్లా బాలల సంరక్షణ అధికారి, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా, 9492878902 వారిని సంప్రదించవచ్చుని తెలిపారు.

## అరకులోయలో ఘనంగా నాగుల చవితి వేడుక

అరకలోయ, నవంబర్ 5, ప్రభాతవార్త



అరకులోయ మండలంలో మంగళవారం నాగుల చవితి వేడుక భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగింది. దీపావళి అమావాస్య తర్వాత జరుపుకునే నాగుల చవితి పండుగను మండల వాసులందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా భక్తులు వేకువ జామునే నిద్ర లేచి తలంటు స్నానాలు చేసి ముహూర్తం ప్రకారం నాగుల పుట్టల వద్దకు వెళ్లి నాగేంద్రుడికి ప్రత్యేకంగా పూజలు జరిపారు. అలాగే పుట్టల్లో పాలు, కోడి గ్రుడ్లు వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. కాగా నాగుల చవితి సందర్భంగా పుట్టల వద్ద భక్తుల సందడి స్పష్టంగా కనిపించింది.

## సిపిఎం సీనియర్ సభ్యులు కోటిరెడ్డికి పార్టీ నేతల ఘన నివాళి

వి.ఆర్.పురం,నవంబర్ 5, ప్రభాతవార్త



సిపిఎం సీనియర్ సభ్యులు, ఆ పార్టీ తొలి తరం కార్యకర్త కెచ్చల కోటిరెడ్డి(78) సిపిఎం శ్రేణులు ఘన నివాళి అర్పించారు. మండలంలోని కల్లూనూరు గ్రామానికి చెందిన కోటిరెడ్డి సోమవారం వృద్ధాప్యం, అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కల్లునూరు గ్రామంలో కోటిరెడ్డి అంత్యక్రియలు జరిగాయి. గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు గుండి పుడి లక్ష్మణరావు, కమ్మచిచ్చు సత్యనారాయణలు కోటిరెడ్డి పార్థివ దేహాన్ని సిపిఎం జెండాను కప్పి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కోటిరెడ్డి తన జీవిత కాలంలో పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కోటిరెడ్డి ఒక సైనికుడి లాంటి కార్యకర్తగా భద్రాచలం ఎమ్మెల్యే లూగా పని చేసిన, ముర్ల ఎర్రరెడ్డి, కుంజా బొజ్జి, సున్నం రాజయ్య హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారు గుర్తుచేశారు. నివాళి అర్పించిన వారిలో సిపిఎం మండల నాయకులు తోడం రాజు, దారయ్య, ఆత్మకూరి కాంతారావు, పులి.ధర్మరాజు, కడల కొండారెడ్డి, కెచ్చెల వీరస్వామిరెడ్డి, వాళ్ళ రవీంద్రారెడ్డి, అందెల కన్నపురెడ్డి, వాళ్ళ సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయ, నవంబర్ 5, ప్రభాతవార్త



అరకులోయ పట్టణంలోని ఏపీఆర్, సిపిహెచ్ పాఠశాలలను మంగళ వారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పాఠశాల రికార్డుల ను తనిఖీ చేశారు. అలాగే సిపిహెచ్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు కాసేపు పాఠ్య పుస్తకం చదివించి వారి నైపుణ్యతను తెలుసు కొనే ప్రయత్నం చేస్తూ, విద్యార్థులకు ఏలా విద్య బోధించాలో అనే వాటిపై పాఠశాల ఉపాధ్యాయులకు బోధన స్కిల్స్ ఆయన అవగాహనతో కొన్ని సూచనలు ఇచ్చారు. కాగా ఏపీఆర్ పాఠశాల క్రీడా మైదానంను ప్రైవేటు వ్యక్తి నాది అంటూ గ్రౌండ్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడి క్రీడా మైదానం కు సంబంధించిన వివరాలు ను తెలియజేయాలన్నారు. దీనికి రెండు రోజుల్లో పూర్తి వివరాలు తెలియజేసి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. అరకు పార్లమెంట్ వైసీపీ నాయకులు కమిడి అశోక్, కొత్త బల్లుగూడ ఎంపీటీసీ స్వామి రామ్ మూర్తి పాల్గొన్నారు.

## పీపీఏ యాక్ట్‌పై నేడు అవగాహన సదస్సు

అనకాపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త

షెడ్యూల్ కులాల ప్రజల కోసం ఎస్సీ, ఎస్టీ (పీ.ఓ.ఏ) యాక్ట్‌పై అవగాహన సదస్సును బుధవారం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు షెడ్యూల్ కులాల ప్రజల కోసం ఎస్సీ ఎస్టీ (పీ.ఓ.ఏ) యాక్ట్‌పై రీజనల్ ఆఫీస్ సిఐడి, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర న్యాయ నిపుణులు హాజరవుతున్నారని తెలిపారు.

## దివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### అసెంబ్లీ సమావేశాల్లో జీఓ నెంబర్-3 చట్టబద్ధతకై చట్టం చేయాలి - ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

అరకులోయ, నవంబర్ 5, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డీఎస్సీతో పాటు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, జీఓ నెం.3 చట్టబద్ధతకై చట్టం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అరకులోయలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల అధ్యక్షులు జి.చినబాబు మాట్లాడుతూ జీఓ 3 చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. రాష్ట్రంలో జనరల్ డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేస్తున్న నేపథ్యంలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయాలని, ఆదివాసులకు 100శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఈ నెల 11తేదీ నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశంలో ఆదివాసులకు 100శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకులాలు, గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా చేస్తే నష్టం జరుగుతుందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ సంఘం మండల అధ్యక్షులు జి.చినబాబు మండల నాయకులు మగ్గన్న, నిరుద్యోగులు ప్రసాద్, కృష్ణ, రాజు, శిరలాల్, జానీబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

కసింకోట, నవంబర్ 5, ప్రభాతవార్త



నాగుల చవితి వేడుకలు మంగళవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సమేతంగా పొలాల్లో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పుట్టలకు ప్రత్యేక అలంకరణ చేసి పాలు పోసి నాగేంద్ర స్వామికి పూజలు జరిపారు. రైతులకు, ప్రజలకు ఎటువంటి అపకారం చేయవద్దని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు.



## ముంచంగిపుట్టులో ఘనంగా నాగుల చవితి వేడుకలు..

ముంచంగిపుట్టు నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామాల్లో మంగళవారం నాగుల చవితి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పుట్ట వద్దకు వెళ్లి పుట్టలో పాలు గుడ్లు వంటివి వేసి నాగేంద్రుని స్మరించుకున్నారు. దీంతో మండలంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అదేవిధంగా రైతుల సైతం వారి పంట పొలాల్లో నాగుల చవితి వేడుకలను నిర్వహించి సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. నిత్యం పొలం పనులు నిర్వహిస్తుంటా తమకు ఎటువంటి హాని తలపెట్టవద్దు నాగేంద్ర అంటూ భక్తులు నాగేంద్రుని భక్తిశ్రద్ధలతో పూజించారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

ఎలమంచిలి, నవంబర్ 5, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో మండలంలోని మంగళవారం నాగుల చవితి వేడుక భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. దీపావళి అమావాస్య తర్వాత జరుపు కునే నాగుల చవితి పండుగను మునిసిపాలిటీ పరిధిలోని మండలం పరిధిలోని గల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుట్టలకు కుటుంబ సమేతంగా వెళ్లి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.

## ముంచంగిపుట్టు మండల సచివాలయం ఉద్యోగుల సంఘం ఏర్పాటు

ముంచంగిపుట్టు, నవంబర్ 5, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నిక మంగళ వారం స్థానిక ఎంపీడీవో సమావేశం మందిరంలో సచివాలయ ఉద్యోగులు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కొమ్ము సాయి కుమార్ జనరల్ సెక్రటరీగా పాంగి మనోజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా వుబ్బేటి నరేష్‌కుమార్, వి.పద్మారావు నాయుడు ఉపాధ్యక్షులుగా జి.రమేష్, కే.డాలిమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కీళ్లో గణపతి, వరుణ్‌బాబు, కే.భార్గవి, కే.సుజాత ట్రెజరర్‌గా గంగాధర్ టెక్నికల్ సెక్రటరీగా గలిత్ ఎన్నిక కావడం జరిగింది. వీరితో పాటు క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా చెంద రుక్మిణి, వి వీరయ్య, ఎస్ సంధ్య, వి.రాజుబాబు ఆర్.తరుణ్, కే.బుద్దు ఉద్యోగుల సంక్షేమ సహాయకులుగా భాస్కర్, ధనలక్మి కొండబాబు ఏం.గౌరమ్మ డ్రాఫ్ట్ కమిటీ సభ్యులుగా వి.శివలింగం, గోపాల్, కే.మచ్చేబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ముందుగా తమను కమిటీ సభ్యులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి ఉద్యోగులకు ధన్యవాదములు తెలియజేశారు. భవిష్యత్‌లో సచివాలయం ఉద్యోగుల తరుపున పోరాటం చేస్తామని ఉద్యోగుల ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన అందరూ కలిసి సమస్య పరిస్కరించుకుందామని ప్రతి ఒక్కరూ ఏకతాటి మీద నిలబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయ ఉద్యోగుల సంరక్షణ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మండలంలో గల18 గ్రామాల సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంచినీటి కుళాయిలు ప్రారంభించిన వంచుల సర్పంచ్

గూడెంకొత్తవీధి నవంబర్ 5 ప్రభాతవార్త



మండలంలో వంచుల పంచాయితీలో పలు గ్రామాలలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ వైసిపి నాయకులు కూటమి నాయకుల సమక్షంలో మంచినీటి కుళాయిలను ప్రారంభించారు. ఈతల బంధ గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా, గున్న మామిడి వీధి గ్రామంలో పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి కొళాయిలను స్థానిక సర్పంచ్ కాసులమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మంచినీటి కొళాయిలను సక్రమంగా వాడుకోవాలని నీటి వృధా చేయకుండా అవసరాల మేరకు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వార్డు సభ్యులు వంతల చిలకమ్మా, కొర్ర రఘునాథ్, వైసిపి నాయకులు గెమ్మెలి జోగిరాజు, వనపల రాజేష్, కంకిపాటి నడిపి పడాల్, ఎస్.లక్ష్మణరావు, అరడ సత్తిబాబు, జానకిరామ్, నర్సి కృష్ణ, కూటమి నాయకులు పి కొండబాబు, గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు, రఘువంశీ, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళకు రక్షణ లేదా? క్షీణించుకుపోయిన శాంతి భద్రతలు

### వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ధ్వజం

పాడేరు,నవంబర్5,ప్రభాతవార్త



రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించుకు పోయి బాలికలపై మహి ళలపై అత్యాచారాలు, హత్యలు దాడులతో రాష్ట్రంలో మహిళకు రక్షణ లేకుండా పోయిందని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్య క్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సం ఘటనలు నిదర్శనం అన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని నిరోధించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని భాగ్యలక్ష్మి ఆరోపించారు. బాలికలపై అత్యాచారాలకు, హత్యలు, అఘాయిత్యాలకు పాల్పడుతున్న నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షలు వేస్తే రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆమె సూచించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలపై అత్యాచారాలు హత్యలు జరగకుండా ఉండేందుకు మహిళలకు రక్షణగా దిశ పోలీస్ స్టేషన్లు పెడితే ఈ ప్రభుత్వం దిశ పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడమే కాకుండా అత్యాచారాలు, హత్యలు, అఘాయిత్యాలకు పాల్పడిన నిందితులను శిక్షించడంలో హోంశాఖ మంత్రి అనిత, పోలీస్ వ్యవస్థ విఫలం అయ్యారని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నిస్సహాయత, అసంతృప్తినీ వ్యక్తం చేసిన విషయాన్ని భాగ్యలక్ష్మి గుర్తు చేశారు. మహిళలపై అత్యాచారాల,హత్యలకు దాడులకు పాల్పడుతున్న నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి వెంటనే కఠిన శిక్షలు పడేలా చర్యలు ఉంటే రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను ప్రభుత్వం బాధ్యత వహించి రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుతూ మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించాలని ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. రాష్ట్రంలో జరిగిన సంఘటనలపై కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా మహిళలు రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

## జీవో నెం.3 అమలు చేశాకే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయండి

### పాడేరు శాసన సభ్యులు, వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు -జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీఅరకు ఎంపి

పాడేరు,నవంబర్5, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారానికి ముందు ఏజెన్సీ అరకు బహిరంగ వేదికగా జీవో నెం.3 అమలు చేస్తానని హామీ ఇచ్చారనీ గిరిజన ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పాడేరు ఎమ్మెల్యే, వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు, అరకు ఎంపి డా.గుమ్మ తానుజరాణిలతో కలిసి పాత్రికేయుల సమావేశనేర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే ఆలోచనలో ఉనందున 5వషెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు సర్వాధికారాలు కలిగి ఉంటాయి అలాంటి ప్రాంతంలోనే చట్టాలు కొల్పోతుంటే గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు గిరిజన ప్రాంత ప్రజలకు మేలు జరగాలంటే ఖచ్చితంగా జీవో నెం.3ని అమలు చేయాలనీ లేనిపక్షంలో జిఓ నెం.3 ప్రత్యామ్నాయంగా మరోక జీవోని ఏర్పాటు చేశాకే డీఎస్సీ నోటిఫికేషన్ కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు. అలా చేయని పక్షాన గిరిజన ప్రాంత ప్రజలంతా ప్రభుత్వం పైన ఉద్యమాలు, తిరుగుబాటు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారనీ ఎమ్మెల్యే హెచ్చరించారు.లేదంటే గిరిజన ద్రోహిగా చిరస్థాయి వరకు మిగిలిపోతారనీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ వంతలబాబూరావు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కిల్లు కోటి బాబు నాయుడు, కూడా సురేష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ కొర్ర కాసులమ్మ, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, కూడా సుబ్రహ్మణ్యం, జామిగూడ సర్పంచ్ భుటారి వెంకట రావు, నాయకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను తన ఛాంబర్‌లో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,ఎమ్మెల్సీ డా.కుంబా రవిబాబు, అరకు ఎంపీ డా.తనూజ రాణీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న మెగా డిఎస్సీ నోటిఫికేషన్ వెనక్కి తీసుకుని జిఓ నెం.3కు ప్రత్యామ్నాయ మార్గంగా ఇంకొక జిఓ అమలు చేసి డిఎస్సీ నోటీపికేషన్ విడుదల చేసి స్థానిక గిరిజనులకు నూరు శాతం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని కలెక్టర్‌ను కోరినట్టు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు తెలిపారు. అలాగే ఏజెన్సీలో నెలకొని ఉన్న పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు అయన తెలిపారు.

## మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### వరి పంటలను ఆశ్రయించే తెగుళ్లపై గిరిజన రైతులు అవగాహన కలిగి ఉండాలి -తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి : మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.శ్రీనివాసబాబు

ముంచంగిపుట్టు, నవంబర్ 5, ప్రభాతవార్త



వరి పంటను ఆశ్రయించే తెగుళ్లపై గిరిజన రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.శ్రీనివాస్‌బాబు అన్నారు. మండలంలో గల కుమడ పంచాయతీ గుంద్రుమెట్ట, బూసి పుట్టు పంచాయతీ సరియాపల్లి, బాబుసాల పంచాయితీ కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది వివిధ శాఖల ఉద్యోగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు పురుగుమందులు వాడటం వలన కలిగే నష్టాలు,సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలను, ప్రకృతి వ్యవసాయ విధానాల వల్ల కలిగే మేలు, కాఫీ, మిరియాల సాగువలన కలిగే లాభాలు, పశు సంపద అభివృద్ధి, పశువుల భీమా పాలసీలపై ఏవో శ్రీనివాస బాబు, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారిని సౌజన్య దేవీలు రైతులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాబుసాల ఎంపీటీసీ ఎం.పార్వతమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ కుమార్, గ్రామ ప్రకృతి వ్యవసాయ సహాయకులు గాసిరాం, కాఫీ లైసెన్ వర్కర్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

### తెలుగుతనం ఉట్టిపడేలా సాంప్రదాయంగా..



గొలుగొండ నవంబర్ 5, ప్రభాతవార్త

నాగుల చవితి పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూర్వికులను తలుచుకుంటూ సాంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా నాగుల చవితి పండగ సాగింది. పూర్వకాలంలో ఉమ్మడి కుటుంబం అంతా ఎంతో సాంప్రదాయంగా పండగలు జరిపించుకునేవారు. ప్రస్తుతం కొన్నిచోట్ల ఉమ్మడి కుటుంబాలు, కుటుంబ సభ్యులతో పుట్టలు వద్దకు వెళ్లి నాగేంద్రుడికి మొక్కులు సమర్పించారు. చేళ్ల వద్ద ఉన్న పుట్టలను ముందుగా శుభ్రపరిచి, శుద్ధి చేసి ముగ్గులు వేసి అలంకరించి సిద్ధం చేశారు. నాగుల పంచె, చలివిడి, వడపప్పు, చిమ్మిడి, చెరకు మొక్క, తాటి గుంజు సాంప్రదాయంగా నాగేంద్రుడికి సమర్పిస్తూ పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు,గ్రుడ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రుని ఆశీస్సులు రైతులకు, పిల్లలకు పెద్దలకు మహిళలకు ఎప్పుడూ ఉండాలని నాగేంద్రుని కోరుకున్నారు. పూజలు అనంతరం పుట్ట వద్ద సంప్రదాయ పద్ధతిలో మందుగుండు సామగ్రి కాల్చుతూ భక్తి శ్రద్ధలతో నాగులే చవితి పండుగను ఘనంగా జరిపారు. అలాగే నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోయడానికి ప్రజలు పంట పొలాలు, అడవుల్లోకి వెళ్లి పుట్టలను అన్వేషిస్తూ వస్తున్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీ గ్రామాల్లో నాగుల చవితి పండుగ ఘనంగా నిర్వహించారు.

## విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడొద్దు : ఎస్.ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, నవంబరు 05, ప్రభాతవార్త




పొలాల్లో విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడవద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ప్రజలకు తెలియజేసారు. మంగళవారం వాతంగి గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ విద్యుత్ కంచెలు వలన మనుష్యులకు కూడా ముప్పు ఉందని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమని అన్నారు. యువత మద్యం, మత్తు పదార్థాలు జోలికి వెళ్లి ఉజ్వలమైన భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని అన్నారు. సారా, గంజాయి సమాచారాన్ని ఫోన్ నెంబర్ ..9440900766కు కాని, సి.ఐ ..9440900764కు తెలుపవచ్చునన్నారు. సమాచారాన్ని తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, ఏ. ఎస్.ఐ సురేష్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి గ్రామస్తులు, కంచెం శ్యామ్యూల్, మఠం నాగభూషణం, పోలీసులు పాల్గొన్నారు.

ఫారం నెం. URC - 2

చాప్టర్ XXI నందలి పార్ట్- 1 పరిధిలో రిజిస్ట్రేషన్ గురించిన ప్రకటన

(2013 కంపెనీల చట్టం సెక్షన్ 374(b) ననుసరించి మరియు 2014 కంపెనీల నియమావళి యొక్క (అధీకృతమైన నమోదుకు) నియమం 4 (1) ననుసరించి)

1. మెసర్స్ స్వేయ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ LLP, లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్ షిప్ ఫరమ్ వారు పేర్లు ద్వారా "కంపెనీ లిమిటెడ్" గా నమోదు పొందుట కొరకు 2013 కంపెనీల చట్టం చాప్టర్ XXI యొక్క పార్ట్- 1 క్రింద సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (CRC), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పోరేట్ అఫైర్స్ (IICA) ప్లాట్ నెం.6, 7 & 8, సెక్టార్-5, IMT మానేసర్, గురుగావ్ జిల్లా, హర్యానా-122 050 వారికి 2013 కంపెనీల చట్టం 366వ విభాగం ఉప విభాగం (2) ననుసరించి ఇప్పటి నుంచి పదిహేను రోజులు తర్వాత కానీ ముప్పై రోజులు గడువు ముగిసే లోగా రిజిస్ట్రార్ వారికి దరఖాస్తు చేయాలని ప్రతిపాదించినట్లు ఈ ప్రకటన మూలముగా తెలియపరచటమైనది.

2. సాఫ్ట్ వేర్ మరియు హార్డ్ వేర్ ఉత్పత్తులను అభివృద్ధి పరచుట మరియు సాఫ్ట్ వేర్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంబంధిత సేవలను నిర్వర్తించు వ్యాపారం కంపెనీ ప్రధాన లక్ష్యాలుగా కలిగి ఉన్నది.

3. కంపెనీ ప్రతిపాదించిన మెమొరాండం ముసాయిదా మరియు అసోసియేషన్ ఆర్టికల్స్ కాపీని కంపెనీ కార్యాలయం, డోరు నెం. 1-1-115/42, S-5, D-బ్లాకు, రామలక్ష్మి అపార్టుమెంట్స్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, ఆంధ్రప్రదేశ్, ఇండియా వద్ద తనిఖీ చేసుకొవచ్చును.

4. ఈ ప్రతిపాదన దరఖాస్తు పట్ల ఏ వ్యక్తికి అయిన ఆక్షేపణ ఉన్నచో తమ అభ్యంతరమును లిఖితపూర్వకంగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పోరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం.6,7,8, సెక్టర్-5, IMT మనేసర్, గురుగావ్ జిల్లా (హర్యానా) -పిన్ కోడ్ -122050 వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులు లోగా దాఖలుచేయాలి మరియు సదరు కాపీని దరఖాస్తుదారు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపాలి.

దరఖాస్తుదారు పేర్లు :
1. శ్రీనివాస్ మద్దాల
2. వెంకట సూర్యనారాయణ మూర్తి ఇవ్వటూరి

తేదీ : 05 నవంబర్ 2024
స్థలం: విశాఖపట్నం

## జీవో నెం.3 రద్దును వ్యతిరేకిస్తూ రింతాడలో ఆవేదన దీక్ష

### డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి : గిరిజన నిరుద్యోగులు

గూడెంకొత్తవీధి, నవంబర్ 5, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాలలో హక్కులకు భంగం కలిగేలా ప్రభుత్వాలు పని చేయడం సమంజసం కాదని గిరిజన నిరుద్యోగ యువత అన్నారు. మంగళ వారం రింతాడ మూడు రోడ్ల కూడలి వద్ద నిరుద్యోగులు ఆవేదన దీక్ష చేపట్టారు. జీవో నెం.3 పునరుద్ధరించి చట్ట భద్రత కల్పించాలని ప్రత్యేక డిఎస్సిని తక్షణమే విడుదల చేసి నిరుద్యోగ గిరిజన యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెం.3 రద్దుకు తాము పూర్తి వ్యతిరేకమని గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో నెం.3 రద్దుపై ప్రభుత్వాలు నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు మా డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమవుతుండడం చేతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లేక కూలి పనులకు వెళ్లల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఆర్థిక సంక్షోభంలో కూడ ఉద్యోగమస్తుందని ఆశతో తల్లిదండ్రులు చదివిస్తే ప్రభుత్వాల నిర్లయాలతో నిరాశ మాత్రమే మిగులు తుందని ఉపాధ్యాయ నియామకాలలో గిరిజన యువతకు అన్యాయం జరగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. మేము సైతం మీ దీక్షకు నిరుద్యోగ యువత చేపట్టిన ఆవేదన దీక్షకు మండలంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో దీక్ష చేపట్టిన నిరుద్యోగ యువతతో కలిసి నినాదాలు చేశారు. ప్రభుత్వం అన్ని విధాల గిరిజన నిరుద్యోగ యువతకు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు లోచలి రామకృష్ణ, పాటను రామారావు, ముర్ల వెంకటరమణ మహిళా ఉపాధ్యాయులు, భాజాపా అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## సిపిఎం శాఖ కార్యదర్శులుగా సూరిబాబు, లక్ష్మణ్‌రావుల ఎన్నిక

వి.ఆర్.పురం,నవంబర్ 5, ప్రభాతవార్త



సిపిఎం గ్రామ శాఖ కార్యాదర్శులుగా రేఖపల్లి వేటగాని సూరిబాబు, వి.ఆర్.పురం పగిళ్ళపల్లి లక్ష్మణ్ రావులు ఎన్నికయ్యారు. మంగళవారం రేఖపల్లిలోని బొప్పెన భీమయ్య భవనంలో, రేఖపల్లి, వి.ఆర్.పురం రెండు గ్రామాల సిపిఎం శాఖ మహాసభలు జరిగాయి. మహా సభ అనంతరం పార్టీ గ్రామశాఖ కార్యాదర్శులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భవిష్యత్తులో పాడి పరిశ్రమ అభివృద్ధికే పశు గణన నమోదు

### మండల పశువైద్యాధికారిని ఎం.సౌజన్యదేవి

ముంచంగిపుట్టు, నవంబర్ 5, ప్రభాతవార్త



భవిష్యత్తులో పాడి పరిశ్రమ అభివృద్ధికి పశు గనన నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల పశు వైద్యాధికారిని ఎం.సౌజన్య దేవి అన్నారు. మండలంలో కిలగాడ, బాబు సాల, విసుగు రాయి, కించాయి పుట్టు, మాకవరం పంచాయితీల్లో పలు గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న పశు గణన కార్యక్రమాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ప్రతి రైతు వద్దకు వెళ్లి పాడి పరిశ్రమ ద్వారా కలిగే లాభాలను వివరిస్తూ పశువులకు భీమా చేయించడం వలన కలిగే లాభాలను రైతులకు వివరిస్తూ దగ్గరుండి పశు ఘనన నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జాతీయ పశు గణన కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో పశువుల వివరాలు నమోదు వల్ల పెంపకం దారులతోపాటు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ సర్వే దోహదపడుతుందని ఆమె అన్నారు. మండలంలో 13 మంది పశు వైద్య సిబ్బంది మండలంలో వివిధ గ్రామాల్లో పశు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ నెల నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు నాలుగు నెలపాటు ఈ సర్వే కార్యక్రమం జరుగుతుందని అందుకు రైతులందరూ సహకరించాలని ఆమె కోరారు.

## 6వ తేదీ నుండి జల ఉత్సవం : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్

పాడేరు, నవంబర్,5, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 6వ జల ఉత్సవంను జిల్లాలో గ్రామం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, జిల్లా నీటి యాజ మాన్య సంస్థ, డి.ఆర్.డి.ఎ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాలలో జల ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. నీటి వనరుల సంరక్షిండంలో స్థానిక సంఘాల భాగస్వామ్యం కీలకమైనదన్నారు. గ్రామ పంచాయితీ పరిధిలో నీటి భద్రత, పరిరక్షణ, నైపుణాభివృద్ధితో యాజమాన్య భావాన్ని పెంపొందించి నీటి శాశ్వత సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మెదటి రోజు నుండి చివరి రోజు వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనాలని చెప్పారు. జల సంరక్షణ, నీటి లభ్యత, తాగునీటి పథకాలు శుభ్రం చేయడం, క్లోరినేషన్ పనులు నిర్వహించాలని చెప్పారు. సచివాలయం సిబ్బంది, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి జల ఉత్సవంను నిర్వహించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు జల ఉత్సవంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ జవహర్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి బి.లవరాజు, డి.ఆర్.డి.ఎ. పి.డి. వి.మురళి, డ్వామా పి.డి.యం. శివయ్యజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, పాల్గొన్నారు.

## ఉల్లాస్‌లో నిరక్షరాస్యులకు వయోజన విద్యను అందించాలి : ఏ.పి.ఎం.రామాంజనేయులు


రాజవొమ్మంగి, నవంబరు 05, ప్రభాతవార్త



ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వయోజనులకు విద్యను అందించడానికి నిరక్షరాస్యులను గుర్తించి వారికి వలంటీర్ ద్వారా రాత్రి వేళల్లో విద్యాబోధన చేయ డానికి సర్వే చేసి వివరాలను అందించాలని మండల వెలుగు ఏ.పి.యం.రామాంజనేయులు వి.ఓ. ఏలకు సూచించారు. మంగళ వారం రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన వి.ఓ.ఏలతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ. పి.యం రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీనిధి రికవరీ, మొబైల్ బుక్ కీపింగ్‌పై చర్చించారు. అన్ని సంఘాలు ఏ. గ్రేడ్ కు చేరేలా కృషి చేయాలన్నారు. పొదుపు, రుణాలు సకాలంలో జమ చేసే సంఘాలకు రుణాలను పొందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈకార్య క్రమంలో ఏ.పి.ఎం.రామాంజ నేయులు, మండల సమైఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, సి.సిలు ఎం.సుధాకర్, సి.హెచ్.వి.వి. సత్యనారాయణ, కె.లక్ష్మి నారాయణ, వి.కళ్యాణ చక్రవర్తి, ఎల్.రామకృష్ణ, ఎల్.లింగమ్మ, సిబ్బంది రాజశేఖర్, విజయరాజ్, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## మండల ఇంఛార్జి వ్యవసాయాధికారిగా చక్రధర్

రాజవొమ్మంగి, నవంబరు 05, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల ఇన్ ఛార్జ్ వ్యవసా యాధికారిగా చక్రధర్ విధుల్లోకి చేరారు. అడ్డతీగల మండల కేంద్రంలో ఎరువుల పరిశీలన వ్యవసాయాధికారిగా పని చేస్తూ రాజవొమ్మంగి వచ్చారు. ఇప్పటివరకూ మండల వ్యవసాయ ధికారిగా పనిచేసిన రమేష్ నాయుడు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం జిల్లా వ్యవసాయ కేంద్రానికి డిప్యుటేషన్ వెళ్లారు. రైతులకు తాను అందుబాటులో ఉంటానని చక్రధర్ అన్నారు. మండలంలో 12 వేల ఎకరాల్లో 5 వేలమంది రైతులు 11 రకాల పంటలను సాగుచేస్తున్నారని అన్నారు. అత్యధికంగా వరి పంటను 2,552 మంది రైతులు 6,235.7 ఎకరాల్లో సాగు చేశారని వెల్లడించారు. జీడిమామిడి 4,713.39 ఎక రాల్లో 1,915 మంది రైతులు సాగు చేస్తున్నట్లు వివరించారు. సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకులు సలహాలు లేకుండా అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందులను వినియోగించవద్దని రైతులకు సూచిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ఏ.ఓ చక్రధర్, ఏ.ఇ.ఓ దుర్గాభవాని, సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రదీప్ కుమార్, రామరాజు, భరద్వాజ్, కోటేశ్వరరావు, సతీష్, ప్రసాద్, నూకరత్నం, ప్రియదర్శిని పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల పంచరాత్రుల మహోత్సవాలు

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు

ఎలమంచిలి నవంబర్ 5 ప్రభాతవార్త



పట్టణంలోని తులసి నగర్‌లో పాత వీధిలో దీపావళి రోజు నుండి నాగుల చవితి వరకు భారీ విద్యుత్ అలంకరణతో భూలోకమాంబ అమ్మవారు సుబ్రహ్మ ణ్యేశ్వర స్వాముల పంచారాతి మహోత్స వాలను మంగళవారంతో ముగిసాయి మంగళ వారం సాయంత్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సుబ్రహ్మణ్యేశ్వర స్వాములను దర్శించుకున్నారు అనంతరం భారీ విద్యుత్ దీపాలంకరణ చూడడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు కమిటీ వారు భక్తులు ఎటువంటి ఇబ్బందులు గలకుండా ఉండేందుకు ప్రతిష్టమైన చర్యలు తీసుకు న్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు పరవాడ డిఎస్పి సత్యనారాయణ ఎలమంచిలి సిఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు నిఘా ఏర్పాటు చేశారు. పట్టణంలో సుమారు 10 వరకు స్టేజి ప్రోగ్రాంలో ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్రలోనే అత్యంత పేరుగాం చిన అమ్మవారి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహోత్సవములు తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా పక్క జిల్లాల నుండి కూడా అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగ

నక్కపల్లి, ప్రభాతవార్త



నాగుల చవితి పర్వదినాన్న భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు చవితిని ఆచరించారు. మంగళవారం ఉదయం అనుకున్న సమయానికి పొలాల్లోని తోటల్లో ఉన్న పుట్టల వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి వాటిని శుభ్రపరిచి నాగుల చవితి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని పెద్ద ఎత్తున ప్రజలు పొలాల్లో కనిపించారు. ఆ పరమేశ్వరుని పూజిస్తే కుటుంబం క్షేమభివృద్ధి కలుగుతుందని భావించి పుట్టలో పాలు వేసి నామకరణబట్టి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇదిలా ఉండగా మండలం లోని జానకయ్యపేటలో కురుందాసు గురయ్య కుటుంబం నాగుల చవితి సందర్భంగా వంశపారపర్యంగా వస్తున్న ఆచారం ప్రకారం వారి పొలాల్లో ఉన్న పొట్ట వద్ద ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి చుట్టూ అలంకరించి కుటుంబమంతా కూడి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తారు. ఆ విధంగా ఈ ఏడాది కూడా వారి వంశ వంశమంతా ఇక్కడికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబం అంతా అక్కడే భోజనాల చేసి సాయంత్రం వరకు గడిపి నాగుల చవితి ఆచరించారు వీరి కుటుంబం అంతా ఆ పూజా కార్యక్రమంలో పాల్గొనే విధానం చూసి గ్రామంలో పెద్ద ఎత్తున ఆశ్చర్యానికి గురయ్యారు. మండలంలోని పలువురు ప్రజాప్రతి నిధులు కుటుంబ సభ్యులతో కలిసి నాగుల చవితి పండుగను జరుపుకున్నారు.



## వారోత్సవాల నిర్వాహణపై సమావేశం

నక్కపల్లి, నవంబరు5, ప్రభాతవార్త



నవంబర్ 14 నుండి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆదేశాల మేరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు శాఖా గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణ రావు అన్నారు. మంగళవారం వారోత్సవాల నిర్వాహణపై తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి. ఎస్.ఆచార్యులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు నాగం సీతారామమూర్తి, చల్లపల్లి సత్య నారాయణ, అచ్యుతరావు,తేజోమూర్తుల వేంకటేశ్వర రావు, ధనిశెట్టి తులసి, కేశనగుర్తి సత్తిబాబు మరియు పాఠకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి వారంరోజుల పాటు జరిగే కార్యక్రమాలను ఘనం గా నిర్వహించడానికి ఒక సమావేశం ఏర్పాటుచేసి చర్చించారు. నగరంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి 20న ముగింపురోజున ప్రోత్సాహక బహుమ తులతో పాటు ప్రముఖుల చేతులమీదుగా ప్రశంసాపత్రములను కూడా అందజేయనున్నట్లు లక్ష్మణరావు అన్నారు. ఈనెల 14న బాలల దినోత్సవం, నెహ్రూ జన్మదిన వేడుకలను నిర్వహించి చిన్నారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలుంటాయని, మిగిలిన రోజులలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీని యర్స్‌గా విభజించి పలు పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం పుస్తక ప్రదర్శన, డిపాజిట్లు సేకరించడం, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, కవిసమ్మేళనం వంటి పలు కార్యక్రమాలు లిఉంటాయ న్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులతో పాటు, ప్రముఖ కవి, సాహితీవేత్త, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు తేజోమూర్తుల వేంకటేశ్వర రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ లే-ఔట్‌లపై విచారణ చేపట్టండి.. స్పందనలో కలెక్టర్‌కు వినతి

నక్కపల్లి, ప్రభాతవార్త




మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో 113/9 సర్వే నెంబర్లు ఎటువంటి అనుమతులు లేకుండా లే-ఔట్ వేసి కొనుగోలుదారులను మోసం చేస్తున్నా రని, తక్షణమే విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్కు స్పందన ద్వారా ఆ గ్రామం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వ రరావు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే మండల స్థాయి అధికారులకు పలుసార్లు ఈ అక్రమ లే-ఔట్‌లో పై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరించారని ఈ ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెరుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ అక్రమంగా లే-ఔట్ విషయమై నక్కపల్లి తాసిల్దార్, ఎండిఓ, ఈవోపిఆర్‌డిలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం కూడా విచారణ చేపట్టకుండా వ్యవహరిస్తూ వచ్చారని చెప్పారు. ఈ విధంగా అక్రమ లేఅవుట్లు వేయడం వలన పంచాయితీ ఆదాయానికి గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే జిల్లాస్థాయి అధికారులు దృష్టి పెట్టి పెద్ద తీనార్ల గ్రామంలో వేసిన అక్రమ లేఔట్ ల పై విచారణ చేపట్టి కొనుగోలుదారులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నామని నాగేశ్వరరావు చెప్పారు. అప్పటికి న్యాయం జరగకపోతే దీనిపై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ లకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం అమలు

### ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు చేపట్టాలి: పాడేరు ఐటిడిఏ వద్ద 'ఆదివాసీల 'ఆవేదన దీక్ష'

పాడేరు,నవంబర్5,ప్రభాతవార్త



షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియా మకాల చట్టం అమలు చేసి ద్వారా స్థానిక ఆదివాసీ అభ్యర్థుల తో ఉపాధ్యాయ పోస్టు లన్నీ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలనీ అరకు బహిరంగ సభో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు జిఓ నెం-3ను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని.. ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల్లో స్థానిక గిరిజనులచే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట భారత గిరిజన ఉద్యోగుల సంఘం మరియు ఎపీ ఆదివాసీ జేఏసి పిలుపు మేరకు ఆదివాసీల 'ఆవేదన దీక్ష' మంగళవారం వివిధ సంఘాల మద్దతుతో చేపట్టారు. ఈ దీక్షను ఉద్దేశించి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎ.ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసి ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి మాట్లాడుతూ జిఓ నెం-3 స్థానంలో ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ ఏరియా ఎంప్లైమెంట్ యాక్ట్‌ను రూపొందించి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకు ఎన్నికల బహిరంగ సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునీ స్వర్గీయ ఎన్టీర్ చూపిన బాటలో నడవాలని ఆదివాసీల ఆవేదన దీక్ష చేపట్టినట్టు ముఖి శేషాద్రి విజ్ఞాప్తి చేసారు.జీఓ నెం.3 రద్దుతో అడివాసీలంతా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని జిఓ.3 కు ప్రత్యామ్నా యంగా వేరే జిఓ నెంబర్ రూపొందించి ఆ జిఓలో ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాలన్నీ స్థానిక గిరిజనులతో భర్తీ అయ్యేలా ప్రభుత్వ ఉత్తర్వులు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అప్పటి వరకు మెగా డిఎస్సీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ప్రభుత్వం నిలుపుదల చేసి గిరిజన యువతీ యువకులకు న్యాయం చేయాలని ముఖి శేషాద్రి కోరారు.ఈ దీక్షలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఎ.ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం మాట్లాడుతూ జీ ఓ నెంబర్ 3 ప్రత్యామ్నాయం జి ఓ ప్రభుత్వం విడుదల చేసే వరకూ మెగా డిఎస్సీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ నిలుపుదల చేయాలనీ సింహాచలం డిమాండ్ చేశారు.ఈ దీక్ష శిబిరంలో జిల్లా సిపిఎస్ అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు,జిల్లా కోశాధికారి వాంతాల రామారావు, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎం.శేషగిరి, ఎపీటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు అర్.జగన్ మోహన్ రావు, శెట్టి శాంత కుమారి, బిటిఎ జిల్లా అధ్యక్షులు వి.సలీం,నిరుద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు రాజు, డీటిఎఫ్ నాయకులు బి.రాజబాబు.బి.దేవినాయుడు, పీ.సింహాచలం, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు బి.నాగేశ్వరరావు, వి.కొండలరావు, ఎస్.కేశవ రావు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.గోపాల పాత్రుడు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి పొంగి మత్యకొండబాబు, ఎబివిపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగనైని ఆనంద్,నాగార్జున,యోగి,మజ్జి సురేష్ తదితరులు పాల్గొని దీక్షలు మద్దతు తెలియజేసారు.

## మెనూ అమలు చేయకపోతే కఠిన చర్యలు మీరు మారరా?

### విద్యా ప్రమాణాలు పరిశీలించి ఉపాధ్యాయులపై ఆగ్రహం

### డిప్యూటీ వార్డెన్ కె.బాలికి షోకాజ్ నోటీస్ ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరిక

డుంబ్రిగూడ, రూరల్,నవంబర్ 5 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లు పనితీరు మారాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభి షేక్ పేర్కొన్నారు. మీరు మారరా అంటూ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని కిల్లో గుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠ శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థు లతో మాట్లాడి నిన్న, ఈరోజు మెనూలో ఏం పెట్టారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు వంకాయ కూరకు బదులు బంగాళదుంప కూర పెట్టారని విద్యార్థులు చెప్పారు. సాయంత్రం రాగి మాల్ట్, స్నాక్స్ పెట్టలేదని విద్యార్థులు వివరించారు. విద్యార్థులకు నిర్దేశించిన నాణ్యమైన మెనూ అందించలేదని డిప్యూటీ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాగి పిండి లేకపోతే బయట కొనుగోలు చేయాలని ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నించారు. సహాయ గిరిజన సంక్షేమ అధికారులు ఆశ్రమం పాఠశాలను తరచూ తనిఖీ చేసి మెనూ అమలు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్ విద్యా ప్రమాణాలు పరి శీలించి ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బేస్ లైన్ పరీక్షల ప్రకారం విద్యార్థులను ఏబిసిడి గ్రూపులుగా విభజించి సిడి గ్రూపులో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశిం చారు. మెనూ సక్రమంగా అమలు చేయలేదని డిప్యూటీ వార్డెన్ కె.బాలి కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సూచించారు. ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు. విద్యార్థులు ఎవరైనా జ్వరాలతో ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్.రజిని తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి ఎకరాలకు మల్బరీ సాగు విస్తరణ: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,నవంబర్5, ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా వెయ్యి ఎకరాల్లో మల్బరీ సాగు విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మైక్రో ఇరిగే షన్, సెరీ కల్చర్, టూరిజం, స్వయం ఉపాధి పథకాలు యూనిట్లు మంజూరు, ఆర్థిక చేకూర్పు కల్పనపై సంబంధిత అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదికి పది విడతల్లో పట్టు పరుగుల నుండి రైతులకు సుమారు రూ.లక్ష ఆదాయం వస్తోందన్నారు. పాడేరు, రంప చోడవరం, చింతూరు ఐటిడిఏ పరిధిలో మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకాన్ని విస్తరించి రైతులకు ఆదాయం పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పది వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు పెంపకాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించి రైతులకు పెద్ద ఎత్తున మైక్రో ఇరిగేషన్ యూనిట్లు మంజూరు చేయాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బాల్య వివాహాల నిర్మూలన పై ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. సంబంధిత రికార్డులు నిర్వహించాలని పేర్కొన్నారు. కిశోర వికాసం పథకంలో బాల, బాలికలకు క్రీడలు నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. లక్పతి దీదీ పథకంలో లబ్దిదారులకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయాలని ఎల్టి ఎంను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలలో ట్రాఫిక్, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు పేపట్టాలని సూచించారు. పర్యాటక ప్రదేశాల పరిధిలో గ్రామ స్థాయి, మండల స్థాయి, ఐటిడి ఏ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయమని చెప్పామని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని అధికారులను అడిగి తెలుసు కున్నారు. పర్యాటక సర్క్యూట్పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పర్చువల్గా పాడేరు, రంపచోడవరం, చింతూరు పి.ఓలు వి.అభిషేక్, కె. సింహచలం, అపూర్వ భరత్, మైక్రో ఇరిగేషన్ పి.డి. రహీమ్, ఐసిడి ఎస్ పిడి సూర్య లక్ష్మి, డి.పి.ఓ, బి.లవరాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, సిపి ఓ ఎస్.ఎస్. ఆర్.కె. పట్నాయక్, ఎల్ ఎం మాతునాయుడు, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, జిల్లా పర్యాటక అధికారి జి.దాసు, డ్వమా పి.డి. శివయ్య గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి బాధలు ! మేనమామ మృతికి కారణం!!

మోతుగూడెం, నవంబరు5, ప్రభాతవార్త



వైరామవరం మండలం డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నా మంగంపాడు గ్రామానికి చెందిన మరిగెల అబ్బాయి రెడ్డి(41) మంగంపాడు గ్రామంలో ఉన్న చికెన్‌షాప్‌లో ఆదివారం పనిచేయడానికి వెళ్లాడు. తన ఇంటికి వెళ్లి వంట చేసుకునే తినే సమయం లేకపోవడంతో ఆకలిగా ఉండటం వలన మంగంపాడు గ్రామంలోనే ఉంటున్న అక్క నైని లక్ష్మి ఇంటికి వెల్లగా అక్క ఇంట్లో కుడా అన్నం లేకపొవడంతొ అక్క కొడుకు అయిన నైని వెంకటరెడ్డి గదిలోకి వెళ్లి అన్నం ఉందో లేదో చూడగా అన్నం మరియు కూర ఉండడంతో ఆ సమయంలో తన మేనల్లుడు అయిన నైనీ వెంకటరెడ్డి, వెంకట రెడ్డి భార్య ఎవరూ కూడా ఇంట్లో లేకపోవడంతో ఆకలిభాధతొ ఉన్నా అబ్బాయి రెడ్డి మిగిలి ఉన్న అన్నం పెట్టుకొని తింటూ ఉండగా, అదే సమయంలో తన మేనల్లుడు నైని వెంకటరెడ్డి కూలి పనికి వెళ్ళి అన్నం తిందామని ఇంటికి వచ్చి చూడగా అన్నం తింటున్న మేనమామ అబ్బాయిరెడ్డిని చూసి నీకు ఇల్లు లేదా ఎవర్ని అడిగి గదిలోనికి వచ్చి అన్నం పెట్టుకున్నావు అని గొడవపడినట్లు ఉన్న కొద్ది అన్నమే నాకు లేకుండా ఎందుకు తినేస్తున్నావు నిన్ను చంపేస్తాను అంటూ అబ్బాయి రెడ్డి నీ తన మేనల్లుడు అయిన నైని వెంకటరెడ్డి అక్కడే పక్కనే ఉన్న చెక్క పీటతో బలంగా తలపై కొట్టగా తలకు బలమైన రక్తపు గాయం అయినట్లు మంగంపాడు ఆసుపత్రిలో ప్రాధమిక వైద్యం చేసి అనంతరం చింతూరు మరియు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తూ ఉండగా అబ్బాయి రెడ్డి పరిస్థితి విషమించడంతో చింతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సోమవారం సాయంత్రం అబ్బాయి రెడ్డి చికిత్స పొందుతూ మరణించారు. చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యప్తు అదికారి ఆదేశాల మెరకు ఎస్సై శివకుమార్ కేసునమోదు చేసినట్లు పరారైన ముద్దాయి కొసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## ఏపీలో మహిళలకు రక్షణ కల్పించండి : డిబిపి జాతీయ అధ్యక్షులు వడ్లమూరి" కృష్ణ స్వరూప్"


(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్‌లో మహిళల రక్షణ విషయమై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అనేకమైన సంఘటనలు జరుగుతూ వస్తున్నాయని ఆ సంఘటన చూస్తే బాధాకరంగా ఉందని ఆయన అన్నారు. పోలీసులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని తప్పు చేసేవాడు చట్టం నుండి తప్పించు కోవడానికి ఏ మాత్రం అవకాశం ఉండకూడదని ఆ విధమైన కఠినమైన నిర్ణయాలతో ముందుకు వెళితే భవిష్యత్తులో తప్పు చేయడం భయపడతారని ఆయన అన్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర డిజిపి పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్ర తలు పూర్తి పూర్తిగా క్షీణించాయని, స్వయంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడారంటే ఎటువంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థమవుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అయినా భవిష్యత్తులో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించి శాంతి భద్రతలను కాపాడాలని స్వరూప్ కోరారు. ఇటువంటి సంఘటనపై రాష్ట్ర గవర్నర్కు డిబిపి జాతీయ పార్టీ తరపున లేఖ రాస్తున్నానని కృష్ణ స్వరూప్ చెప్పారు. రాష్ట్రంలో దళితుల మీద దాడులు పెరిగే అని వీటి నియంత్రణకు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో జాతీయ పార్టీ తరపున రాష్ట్రంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని కృష్ణ స్వరూప్ అన్నారు.

## ఘనంగా తిరునక్షత్ర మహోత్సవం


నక్కపల్లి ,ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జయవారం (మంగళవారం) ఉదయం శ్రీ మనవాళ్ల మహామునుల వారి తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా స్వామివారి మూల మూర్తులకు, ఉత్సవమూర్తులకు ప్రత్యేకముగా తిరుమంజన కార్యక్రమము (అభిషేకము) ఘనంగా పురోహితులు నిర్వహించారు. అనంతరం నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు.

## మాతా శిశుసంరక్షణలో ఇంటింటా సర్వే చేయాలి : డా.యామినిప్రియ


రాజవొమ్మంగి, నవంబరు 05, ప్రభాతవార్త




మాతా, శిశు సంరక్షణలో భాగంగా ఇంటిం టా సర్వే ఎప్పటికప్పుడు చేయాలని ఆశ వర్కర్లకు జడ్డంగి పి.హెచ్.సి డా.యామిని ప్రియ సూచిం చారు. పి.హెచ్.సిలో మంగళవారం ఆశలు మాసాంతపు ప్రగతిపై సమావేశాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా డా.యామిని ప్రియ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, న్యుమోని యాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. దోమ తెరలు వినియోగంలో ఉపయోగంపై ప్రజలకు వివరిం చాలని అన్నారు. డా.యామిని ప్రియ, డా.నాగార్జున, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ పల్లాల సోమ రాజు రెడ్డి, ఎం.పి.హెచ్.ఇ.ఓ. కోసూరి లక్మనరావు, హెచ్.విలు బి.వి.రమణ, చిన్నయ్యమ్మ, ఎం.ఎల్.హెచ్. పిలు మురళి,కుమారి, భవాని, లక్ష్మి, రమ్య, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, పద్దరాజు, రాజబాబు, గోవింద రాజులు, 13 మంది ఏ.ఎన్.ఎం.లు, 37 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# 'భైరవం' ఫస్ట్ లుక్

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పవర్ ఫుల్ 'భైరవం' టైటిల్‌తో రూపొందుతున్న మూవీ ఫస్ట్ లుక్‌లో టెర్రిఫిక్‌గా కనిపించారు. ఈ ఫస్ట్‌లుక్ ఆయన్ని రగ్గడ్ అండ్ రస్టిక్‌గా ప్రజెంట్ చేసింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న దేవాలయం, ప్రజలు కాగడాలు పట్టుకొని వుండటం పోస్టర్‌కు మరింత ఇంటెన్స్‌ని యాడ్ చేస్తోంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈమూవీలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారని ఫస్ట్ లుక్ పోస్టర్ సూచించింది. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నియోనోయిర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నంబర్ 16కి పవర్ ఫుల్ భైరవం అనే టైటిల్ పెట్టారు. టైటిల్ డిజైన్ విశేషంగా ఆకట్టుకుంది. భైరవంలో ప్రముఖ తారాగణం, సాంకేతిక సిబ్బంది ఉన్నారు.



మనోజ్ మంచు, నారా రోహిత్‌ల ఫస్ట్ లుక్ పోస్టర్లు ఒకదాని తర్వాత ఒకటి త్వరలో విడుదల కానున్నాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ స్క్రీన్‌ను షేర్ చేసుకోడం సినీ అభిమానులకు కన్నుల పండగలా వుండబోతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ హరి కె వేదాంతం, మ్యూజిక్ కంపోజర్ శ్రీ చరణ్ పాకాల, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్‌వెంకట్ డైలాగ్స్ రాశారు. మేకర్స్ రాబోయే రోజుల్లో మరిన్ని ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లని అం దించనున్నారు. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధా మోహన్, సమర్పణ: డా.జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్).

# ఎవరూ టచ్ చేయని కథ 'రహస్య ఇదం జగత్'

సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకులను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈచిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబరు 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు కోమల్ ఆర్ భరద్వాజ్ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.


కోమల్ ఆర్ భరద్వాజ

**మీ నేపథ్యం ఏమిటి?** నాకు చిన్నప్పటి నుంచే నాకు సినిమాలంటే చాలా ఆసక్తి. మా నాన్న స్టేజీ షోలకు రైటర్. అమ్మ కూడా కవితలు రాస్తుంటేవారు. మా ఇంటి వాతావరణం నుంచే నాకు సినిమాలపై ఆస్తక్తి పెరిగింది. చిన్నప్పటి నుంచే నేను దర్శకుడవుతాను అని ఇంట్లో చెప్పేవాడిని.కానీ అమెరికా వెళ్లి ఎం.ఎస్ చేశాను. ఇక నా గురించి నేను రియలైజ్ అయిన తరువాత ఫిలిం స్కూల్‌లో జాయిన్ అయ్యాను. ఆ తరువాత చాలా షార్ట్ ఫిలిమ్స్ చేశాను. చాలా అవార్డులు కూడా దక్కాయి. **సైన్స్ అండ్ మైథలాజికల్‌గా కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీయాలని ఎందుకనిపించింది?** దర్శకుడిగా ఒక వైవిధ్యమైన కొత్త కథలో రావాలని అనుకున్నాను. ఆ సమయంలోనే ఈ కథ నన్ను వెతుక్కుంటూ వచ్చింది. శ్రీ చక్రం గురించి తవ్వకాలు జరిగిన ప్రదేశం నేను వుండే ప్లేస్‌కు చాలా దగ్గరగా వుంటుంది. శ్రీ చక్రం కోసం జరిగిన అన్వేషణ. నన్ను బాగా ఇన్స్‌పయిర్ చేసింది. ఈ కథను ఇంట్రెస్టింగ్ చెప్పొచ్చు అనిపించింది. **ఈ కథలో వున్న ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏమిటి?** ఈ కథలో ఆడియన్స్ బాగా థ్రిల్లగా ఫీలయ్యే అంశాలు చాలా వున్నాయి. మన కథలు, మన పురాణాలు గురించి మన పూర్వీకుల గురించి ఈ సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ పాయింట్స్ వున్నాయి. **ఇలాంటి కాంప్లికేట్ కథను ఎంత వరకు సరళంగా చెప్పారు?** ఇలాంటి హెవీ కథను.. పోర్స్ ఫుల్ కాకుండా.. సింపుల్‌పైగా చెప్పాను. ఈ కథలో సందర్భ, కథకు తగ్గట్టుగా క్యారెక్టర్స్, ఎలిమెంట్స్ వుంటాయి. క్యారెక్టర్ ట్రావెల్స్‌లో ఈ కథలన్నీ బయటికొస్తాయి. చాలా సింపుల్‌పై చేశాం. **యూఎస్‌లో సాఫ్టవేర్ రంగంలో సెటిలైన మీరు దర్శకత్వం వైపుకు రావడం రిస్క్ అనిపించలేదా?** రిస్క్ వుంది. కానీ దర్శకత్వం అనేది నా యాంబిషన్ ఫాషన్‌తో వున్న వాళ్ల అందరూ రిస్క్‌తీసుకుని ఎదిగినవాళ్లే. నేను కూడా నా కథను, నా పొటెన్షియల్ నమ్మి ఈ సినిమా చేశాను. **ఈ సినిమాలో అందరిని కొత్తవాళ్లను ఎందుకు తీసుకున్నారు?** ఈ సినిమాలో అందరూ కొత్తవాళ్లేఅయినా ఆర్టిస్టులునటులుగా ప్రూవ్ అయిన వాళ్లే, కొత్తవాళ్లు ఈ కథను తెలియని వాళ్లతోఈ సినిమా బెటర్‌గా వుంటుందనేది నా ఫీలింగ్.

# 'జీబ్రా' ఫస్ట్ సింగిల్ మెలోడీ సాంగ్

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్స్, మోషన్ వీడియో, టీజర్‌తో మేకర్స్ క్యూరియాసిటీని పెంచుతూ సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. టీజర్ మంచి రెస్పాన్స్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ మేరీ తేరీ సాంగ్‌ని రిలీజ్ చేశారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ ఈ సాంగ్‌ని మెస్మరైజింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణా చారి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. విజయ లక్ష్మి, సంతోష్ వెంకీ తమ ప్లజెంట్ వోకల్స్‌తో లైవ్లీగా పాడారు. ఈ సాంగ్‌లో సత్య దేవ్, ప్రియా భవానీ శంకర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. విజువల్స్ కూల్ అండ్ సూపర్బ్‌గా వున్నాయి. ఈ సాంగ్ ఇన్స్ంట్ హిట్‌గా నిలిచింది. లక్ ఫేవర్స్ ది బ్రేవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాలో సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిషినాటో, సునీల్, కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సత్య పొన్మార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. జీబ్రా మూవీ నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: సత్య దేవ్, డాలీ ధనంజయ, సత్యరాజ్, ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో, సత్య అక్కల, సునీల్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, ఎడిషినల్ స్క్రీన్ ప్లే: యువ, నిర్మాతలు: వి రెడ్డి, పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం, బ్యానర్లు: పద్మజ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్, సహ నిర్మాత: ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి, డీవోపీ: సత్య పొన్మార్, సంగీతం: రవి బస్రూర్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్:మీరాఖ్ స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు, పీఆర్వో: వంశీ శేఖర్.



# ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో 'ఎస్‌డిటి18'

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ఎస్‌డిటి18' చేస్తున్నారు. డెబ్యూటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో వెర్సటైల్ యాక్టర్ జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రగ్గడ్ లుక్‌లో ప్రెజెంట్ చేసిన జగపతి బాబు ఇంట్రో పోస్టర్ చాలా క్యురియాసిటీ పెంచింది. ఇటివలే రిలీజ్ చేసిన ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది.




నికితా శర్మ నయా లుక్

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ధూం ధాం'

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ధూం ధాం సినిమా హైలైట్స్ జరిగిన ఇంటర్వ్యూలో తెలిపింది హీరోయిన్ హెబ్బా పటేల్.


హీరోయిన్ హెబ్బా పటేల్

డైరెక్టర్ సాయి రాజేశ్ ఒకరోజు ఫోన్ చేసి ధూం ధాం ప్రాజెక్ట్ గురించి చెప్పారు. రైటర్ గోపీ మోహన్ దగ్గర కథ ఉంది. మీకు నచ్చితే చేయండి అన్నారు. నేను కథ విన్నాను. స్క్రిప్ట్ బాగా నచ్చింది. మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ ఇది. ఈ మధ్య కాలంలో నేను అన్నీ సీరియస్ రోల్స్ చేస్తూ వస్తున్నాను. ఇలాంటి సినిమా నేను చేసి చాలా కాలమవుతోంది. నాకు రిఫ్రెషింగ్‌గా ఉంటుందని అనిపించింది. అందుకే వెంటనే ఓకే చెప్పాను. ధూం ధాం సినిమాలో నా క్యారెక్టర్ పేరు సుహానా. తనొక బబ్లీ గర్ల్. బాగా డబ్బున్న అమ్మాయి. ఇంట్లో ఇచ్చిన ఫ్రీడమ్ వల్ల తను కోరుకున్న వెకేషన్‌కు వెళ్తుంటుంది. అలా ఒక వెకేషన్‌లో హీరోను కలుస్తుంది. అక్కడి నుంచి వారి స్నేహం, ప్రేమ మొదలవుతాయి. ఈ చిత్రంలో నటించడం నాకు కష్టంగా అనిపించలేదు. కేక్ వాక్ లాంటి ఫీలింగ్ కలిగింది. చేతన్‌తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. తను మంచి కోస్టార్. మా ఇద్దరిలో ఎవరు జూనియర్, ఎవరు సీనియర్ అనేది చూసుకోలేదు. కెమెరా ముందు ఎవరు ఎంత యాక్టివ్‌గా, ఎనర్జిటిక్‌గా పర్‌ఫార్మ్ చేస్తాం అనేది ఆలోచించాం. పోలెండ్‌లో లాంగ్ షెడ్యూల్‌చేశాం. అక్కడ వింటర్ ఇంకా స్టార్ట్ కాకముందేవెళ్లాం. సాంగ్ షూట్స్‌లో సారీస్‌లో కనిపిస్తాను. చలిపెద్దగా లేకపోవడం వల్ల ఇబ్బందిగా అనిపించలేదు. మా ప్రొడ్యూసర్ రామ్ కుమార్ టీమ్ మొత్తం ఎంతో కంఫర్ట్‌గా ఉండేలా చూసుకున్నారు. పోలెండ్‌లో కూడా ఏ రోజూ మాకు ఇబ్బంది కలిగించలేదు. ప్రొడ్యూసర్‌గా మూవీ పర్ఫెక్ట్‌గా వచ్చేందుకు తాను చేయాల్సిన సపోర్ట్ హండ్రెడ్ పర్సెంట్ ఇచ్చారు. మంచి ప్యాషనేట్ ప్రొడ్యూసర్‌గా ఆయనకు పేరు వస్తుంది. డైరెక్టర్ సాయి కిషోర్ చాలా జోవియల్‌గా ఉంటారు. నాకు సరదాగా మాట్లాడుతూ ఉండే వ్యక్తులంటే ఇష్టం. సాయి కిషోర్ అలాంటి పర్సన్. ఆయనతో వర్క్ చేయడం హ్యాపీగా అనిపించింది. ధూం ధాం టీమ్‌లో నేను గతంలో పనిచేసిన కొందరు టెక్నీషియన్స్ ఉన్నారు. గోపీ సుందర్ కంపోజ్ చేసిన సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. నాకు టమాటో బుగ్గల పిల్ల ఫేవరేట్ సాంగ్. అలాగే సాంగ్స్ మ్యూజికల్‌గా ఎంత బాగుంటాయో విజువల్‌గా కూడా అంతే బాగుంటాయి.

# 'ఘాటి' ఫస్ట్ లుక్, స్పెషల్ గ్లింప్స్

క్వీన్ అనుష్క శెట్టి సెన్సేషనల్ హిట్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో క్రేజీ హై బడ్జెట్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొంది, కమర్షియల్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న వేదం తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్‌లో ఇది రెండవ ప్రాజెక్ట్. ఈ హై బడ్జెట్ వెంచర్‌కి ఘాటి అనే టైటిల్‌ని లాక్ చేశారు. ఈ సినిమా షూటింగ్ కేవలం మూడు రోజుల్లో కో ఇన్సిడెంట్‌గా అనుష్క పుట్టినరోజుతో పూర్తవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, మేకర్స్ రెండు ముఖ్యమైన అప్‌డేట్‌లను అందిస్తున్నారు. మూవీ ఫస్ట్ లుక్, ఎ స్పెషల్ గ్లింప్స్ ఇన్‌టు ది వరల్డ్‌ని రిలీజ్ చేస్తున్నారు. టైటిల్ పోస్టర్‌లో ట్రెక్కర్లు ఘాట్‌లను నావిగేట్ చేసే బ్రెత్ టేకింగ్ సీన్ ఆడియన్స్‌ని కట్టిపడేసింది. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను కూడా ఆ రోజు వెల్లడించనున్నారు. తారాగణం: అనుష్క శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, బ్యానర్లు: యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్, పీఆర్వో: వంశీ శేఖర్.


అనుష్క శెట్టి

# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' థియేట్రికల్ ట్రైలర్

యంగ్ అండ్ డైనమిక్ యాక్టర్ నిఖిల్ సిద్ధార్థ్ లేటెస్ట్ మూవీ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సుధీర్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. స్వామి రారా, కేశవ వంటి సూపర్ డూపర్ సక్సెస్‌ల తర్వాత నిఖిల్, సుధీర్ వర్మ కాంబోలో రూపొందుతోన్న హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ ఇది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, రెండు సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్‌గా ప్రారంభమైన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే ఇందులో హీరో నిఖిల్ రిషి అనే రేసర్ పాత్రలో కనిపించనున్నారు. తనకు లవ్ స్టోరీస్ ఉంటాయి. రుక్మిణి వసంతన్ డబ్బు కోసం ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. అలాగే దివ్యాంశ కౌశిక్‌తోనూ మరో ప్రేమ కథ ఉంటుంది. రిషికి అనుకోకుండా డబ్బు మరో పని చేయడానికి ఒప్పుకుంటాడు. దీంతో అసలు గందరగోళం ప్రారంభమవుతుంది. ఓ చచ్చిన వ్యక్తిని తరలించటానికి రిషి సిద్ధమైనప్పుడు ఏం జరుగుతుంది. ఓ వైపు పోలీసులు, మరోవైపు గూండాలు అతన్ని వెంబడిస్తారు. చాలా సమస్యలు చుట్టుముడతాయి. అప్పుడు తన రేసింగ్ నైపుణ్యంతో వారినుంచి రిషి ఎలా బయటపడ్డాడు. ఇంతకీ రిషి ఎవరి డెడ్ బాడీని తరలించాలని అనుకున్నాడు? అజయ్, జాన్‌విజయ్.. రిషిని వెంబడించటానికి ఏ పరికరాన్ని వాడుతుంటారు? అనే విషయాలు తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందే. ఇదే ట్రైలర్‌లో సత్య, సుదర్శన్ పాత్రలను కూడా మనం చూడొచ్చు. నరాలు బిగపట్టేలా చేజింగ్ సన్నివేశాలు సినిమాలో ఉండబోతున్నాయి. సినిమాను ఉత్కంఠభరితమైన యాక్షన్ ప్యాక్డ్ మూవీగా తెరకెక్కించారు. యాక్షన్, రొమాన్స్, ఫన్ వంటి అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 8న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది. ప్రేక్షకులు ఈ సినిమాతో ఓ సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్‌ను పొందనున్నారు. బాపినీడు.బి సమర్పణలో శ్రీవెకంటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి సంస్థపై ప్రముఖ సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ దీన్ని నిర్మించారు. రుక్మిణి వసంత్ ఈ చిత్రంతో తెలుగులోకి పరిచయం అవుతున్నారు. యోగేష్ సుధాకర్, సునీల్, షా, రాజా సుబ్రమణ్యం సహ నిర్మాతలు. సింగర్ కార్తీక్ ఈ చిత్రంలోని పాటలకు సంగీతాన్ని అందించగా సన్నీ ఎం.ఆర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందించారు. రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్, నవీన్ నూలి ఎడిటర్‌గా వర్క్ చేశారు.



# శివరాత్రికి 'తమ్ముడు' విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. "తమ్ముడు" సినిమా రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. తమ్ముడు సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. కాగడా చేత పట్టిన నితిన్, భుజానికి పాపను ఎత్తుకుని పరుగెడుతూ రావడం, ఆయనతో పాటు ఊరి ప్రజలు కూడా కాగడాలతో వెంటే వస్తుండటం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ రిలీజ్ డేట్ పోస్టర్ తమ్ముడు సినిమా మీద మరిన్ని అంచనాలు పెంచుతోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా, దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందిం చారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా రిలీజ్‌కు వస్తుండటం సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. నటీనటులు నితిన్, లయ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా, బ్యానర్:శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: దిల్‌రాజు, శిరీష్, రచన, దర్శకత్వం: శ్రీరామ్‌వేణు.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు



శృంగవరపుకోట, నవంబరు 5 ప్రభాతవార్త :

నాగుల చవితి వేడుకలు ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. తెల్లవారుజామున ఆరు గంటలన ఉంచే కుటుంబ సభ్యులతో పుట్ట వద్దకు చేరుకున్నారు. అనంతరం నాగేంద్రుడుకు ఇష్టమైన పాలు, గుడ్లు, చిమిలి, చలివిడి తదితర పదార్థాలు పుట్టలో వేసి పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. ఇక కొంతమంది రైతులైతే పుట్ట వద్ద పూజలు నిర్వహించి అక్కడే వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. మొత్తం మీద నాగులచవితి వేడకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు.

## భక్తి శ్రద్దలతో నాగేంద్రుని పూజలు : మంత్రి

సాలూరు, నవంబరు 5 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో మంగళవారం నాగుల చవితి సందర్భంగా మంత్రి గుమ్మిడి సంద్యారాణి కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్దలతో నాగులచవితి పండుగ జరుపుకున్నారు. అందులో భాగంగా పుట్ట దగ్గరకు వెళ్ళి మంత్రి చేతులు మీదుగా నాగేంద్రునికి పూజలు చేసి అనంతరం పాలు, గుడ్లు, చిమిలి పుట్టలో వేశారు. అంతేకాకుండా ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే మంచి పంటలు పండి రైతులు ఎంతో ఆనందంగా ఉండాలని ఆ నాగేంద్రుడు అందరినీ చల్లగా చూడాలని కోరారు.

## నాగేంద్రుడు పూజలు చేసిన మిస్సెస్ ఇండియా 2024



చీపురుపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :

నాగులచవితి సందర్భంగా మిస్ ఇండియా 2024 విజేత కొణతాల బాగ్యలక్ష్మి మంగళవారం చీపురుపల్లిలో కుటుంబ సభ్యులతో పుట్టదగ్గర నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమెకు మిసెస్ ఇండియా 2024 బ్యూటీ విత్ హార్ట్, చార్మి రెండు సబ్ టైటిల్ ఇండియా కిరీటం తదితర అవార్డులు దక్కాయి. వివిధ పోటీలలో విజేతగా నిలిచిన కొణతాల బాగ్యలక్ష్మి సంతోష్‌కుమార్ కుటుంబ సభ్యులు వారి మిత్రులు కె.అప్పారావు కుటుంబ సభ్యులతో కలిసి చీపురుపల్లిలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాదిగా వస్తున్న మన హిందూ సనాతన సాంప్రదాయం మన తరువాత తరానికి చెందిన మన పిల్లలకి తెలియజేయాలన్నారు. అలాగే తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఆదారాలు బావితరాల వారు అచరించేలా చెప్పి పిల్లలతో ఆచరింపజేయాలని ఆమె తెలియజేశారు.

## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు శ్రీవేద కళాశాల విద్యార్థిని కావ్య ఎంపిక

గరివిడి, నవంబరు 5 ప్రభాతవార్త



జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు గరివిడి శ్రీవేద జూనియర్ కళాశాల విద్యార్థిని యలకల కావ్య ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న కావ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బీహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అలాగే ఇదే కళాశాలకు చెందిన జమ్ము భవాని, బూర వంశీ కుమార్, జి.తాతారావు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దుక్క రమేష్‌నాయుడు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో కావ్య పతకం సాదించాలని ఆయన ఆకాంక్షించారు.

## వైభవోపేతంగా కంచమ్మ జాతర

మెరకముడిదాం, నవంబరు 5 ప్రభాతవార్త



మండలంలో కొండ లావేరు, భగిరథీపురం, బాడాం గ్రామ ప్రజలు ఇలవేల్పు అరాధ్య దైవం శ్రీ కంచమ్మ తల్లి జాతర వైభవోపేతంగా జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళల్లో జరుగుతున్న నేపథ్యంలో మెరకముడిదాం మండలం భక్తులతో పాటు ఇతర మండలాల నుంచి వేల సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వేల సంఖ్యలో యువకుల మాత్రమే ఎక్కువగా హాజరవుతారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేయడం జరిగింది. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో హాజరై కంచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు కొండకు ఇరువైపులా భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కొండపై భక్తుల కోసం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. తల్లి దర్శనానికి వెళ్ళి భక్తులను ఆపడానికి కమిటీకి కట్టతరమైంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శంకరరావు ఆధ్వర్యంలో బుదరాయవలస పోలీసులు ఎస్.ఐ లోకేష్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. తల్లి దర్శనం చేసుకోవడంలో ప్రముఖులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిసిఎస్ చైర్మన్ శిరివూరి వెంకటరమణరాజు, కృష్ణమూర్తిరాజు, సర్పంచ్ కుమరాపు కళావతి పాల్గొన్నారు.

## మాతా,శిశు ఆరోగ్య శ్రేయస్సే ధ్యేయంగా కృషి

పార్వతీపురం, నవంబరు 5 ప్రభాతవార్త



గర్భిణీ, బాలింత, శిశువుల్లో ప్రమాద సంకేతాలు గర్తించి మాతా,శిశు ఆరోగ్యమే ధ్యేయంగా కృషి చేయడాలని వైద్యాఆరోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోమనరావు వైద్య సిబ్బందికి సూచించారు. పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. గర్భిణీ నమోదు జరిగినప్పటి నుంచి ప్రసవం పూర్తయ్యే వరకు నిశితమైన ఆరోగ్య పర్యవేక్షణ తప్పనిసరిని అలాగే త్వరితగతిన గర్భిణీ నమోదు చేపట్టాలని అందువల్ల హైరిస్క్ సమస్యలను సత్వరమే గుర్తించి వైద్య పరీక్షలు జరిపి ప్రమాద స్థాయికి చేరకుండా ముందుస్తు జాగ్రత్త పడవచ్చని సూచించారు. గర్భిణీ, ప్రసవ సమయంలో ప్రసవానంతరం ఏవైనా ప్రమాద సంకేతాలు గుర్తిస్తే రక్తపోటు, పిండం హృదయం స్పందన, గర్భాశయ ముఖ ద్వారం నుంచి స్రావం, కాన్పు నొప్పులు అధికంగా ఎక్కువ సమయం ఉంటం మూత్ర విసర్జన సమయంలో మంటగా ఉండటం, జ్వరం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. పిహెచ్‌సిలో ప్రసవాల సంఖ్య మెరుగు పడాలన్నారు. దీర్ఘకాలిక రోగులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ వారి ఆరోగ్యం ఏ మేరకు మెరుగు పడుతున్నదోనని గమనించాలని ఆయన సూచించారు. వైద్య అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో మాతా, శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఈ క్యాక్రమంలో ఈవో సూర్యనారాయణ, సూపర్‌వైజర్ వరలక్ష్మి, ఎఎన్ఎంలు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 104 వాహన సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

నెల్లిమర్ల, నవంబరు 5 ప్రభాతవార్త

104 వాహనాల సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని 104 వాహనాల ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జగన్మోహన్,సంఘం ప్రతినిధి ఎం.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. 14 రోజుల ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వారు మండలంలోని కొండవెలగాడ ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.వి.శిరీషకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు విలేకర్లతో మాట్లాడారు. తమకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తాము, తమ కుటుంబీకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. 104 వాహనాల వ్యవస్థను నేరుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి మేలు జరుగుతుందని వారు అన్నారు 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్ , డేటా ఎంట్రీ ఆపరేటర్ (డిఇఓ)లకు జిఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ సొమ్మును తిరిగి చెల్లించాలని అన్నారు 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలుచేయాలని జగన్మోహన్, శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. డిఎస్‌సి ద్వారా ఎంపికయిన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ విధానాన్ని వర్తింపజేయాలని అన్నారు. 104 ఉద్యోగులందరికీ భీమా వర్తింపజేయాలని అన్నారు తమ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి : సిఐ



రామభద్రపురం, నవంబర్ 5 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మాదక ద్రవ్యాలు వినియోగం, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తున్నామని స్థానిక సిఐ నారాయణరావు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్లో తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల తనిఖీ ఉంటుందని అందులో భాగంగాలోనే రికార్డులు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మండల పరిధిలో అన్ని గ్రామాల్లో యువతకు మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడం, గంజాయి నల్లమందు వంటి మాదక ద్రవా ్యలు అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో బెల్ట్‌షాపులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ వెలమల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పండుగ

కొత్తవలస, నవంబరు 5 ప్రభాతవార్త



మంలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నాగులచవితి పండుగను ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా ఉదయం నుంచి పుట్టల వద్ద ప్రజలు విచ్చేసి పూజలు చేశారు. చిన్నిపాలెం గ్రామంలో వనుము వారి కుటుంబాలు అంతా కలిసి ఒకేసారి నాగులు చవితి వేడుకల్లో పాల్గొనడం అన్యోతంగా వస్తున్న సంప్రదాయంగా పండుగ జరిపారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



భోగాపురం, నవంబరు 5 ప్రభాతవార్త

మండలంలో భోగాపురంలో మంగళవారం నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టవద్ద ప్రజలు వెళ్ళి పూజలు నిర్వహించారు. అనంతరం బాణ సంచా కాల్చి పుట్టమన్నును చెవులుకు పెట్టుకుని నాగదేవతను మొక్కులు తీర్చుకున్నారు. భోగాపురం తదితర పల్లె ప్రాంతాల వారు కూడా పుట్టల వద్దకు పూజలు నిర్వహించారు.

## చిట్టిగెడ్డ వంతెన అధికారులు పరిశీలన

**వార్త ప్రభావం**



మక్కువ, నవంబర్ 5 ప్రభాతవార్త :

మండలంలోని మార్కొండ పుట్టి సమీపంలో ఉన్న చిట్టిగెడ్డపై వంతెనకు కోటి యాభై లక్షలు రూపాయలతో మైనర్ బ్రిడ్జికు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఆర్.అండ్.బి జెఈ విజయ్ కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. మంగళవారం వార్త దినపత్రికలో వెలువడిన శిథిలావస్థకు చేరిన చిట్టిగెడ్డ వంతెన కథనానికి స్పందించారు. ఈ సందర్భంగా ఆర్.అండ్.బి అధికారులు సిబ్బంది వై.కిశోర్ చిట్టిగెడ్డ వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని వారు తెలిపారు.

## సైబర్ నేరాలు, ఫోక్సోకేసులపై విద్యార్థులకు అవగాహన



గరుగుబిల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త విధానాలతో మసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడానిఇక ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా సామాజిక మాద్యమాలలో లింకులను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మిస్తున్నారని ఈ మేరకు విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్త పరచాలని కోరారు. త్వరగా డబ్బు సంపాదించుకోవాలని అత్యాశకు వెళ్ళి మోసపోవద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎవరైనా బ్యాంకు ఫోన్ చేస్తున్నాం, వ్యక్తి వివరాలు గాని, ఓటిపి తెలపమని అడిగితే అటువంటి సమాచారం చెప్పోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ పి.రమేష్‌నాయుడు, గురుకుల పాఠశాల కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాచలవలసలో నందెమ్మ సంబరాలు

దత్తిరాజేరు, నవంబరు 5 ప్రభాతవార్త



మండలంలోని పాచలవలస గ్రామంలో నందెమ్మ సంబరాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. నాగులచవితి పర్వదినం సందర్భంగా మంగళవారం భక్తులు నాగదేవతకు పుట్టలో గుడ్లు, పాలు చిమిలి వేసి కుటుంబ సమేతంగా పుట్టకు పూజలు చేశారు. ఈశ్వరుడు గంగ పార్వతి నందీశ్వరునకు పూజారి ఇంటికి వెళ్ళి దేవుళ్ళకు కొబ్బరికాయ కొట్టి ఫలహారాలు పెట్టి దేవుళ్లను భక్తులు కొలుచి ఆశీర్వదం పొందుతారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో నందీశ్వరుని మీద ఊరేగించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం తప్పెట గుళ్ల చిడతలు వేసే సంబరాఉల జరుపుకుని అనుపోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగ దేవతను పూజించడం సకల శుభాలు



గుర్ల, నవంబరు 5 ప్రభాతవార్త

నాగుల చవితి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి పాలవలసలో నాగుల పుట్ట వద్దకు వెళ్లి నాగదేవతకు పూజలు చేసిన ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, సర్పంచ్ పొట్నూరు కనకమ్మకు సందర్భంగా అందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగదేవత పూజ అనేది హిందూ దార్మిక ఆదారంలో ఎంతో విశిష్టమైంది. సర్పాలను పూజించడం వల్ల సర్ప భయాలు తొలుగుతాయని కుటుంబ శ్రేయసుస, సంతాన బాగ్యం కలుగుతాయని విశ్వసిస్తారు. ఈ పండుగ పంటల పెరుగుదలకు, పశు పక్ష్యాదులకు రక్షణ కలిస్తుందన్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా ఈ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో నాగులచవితి

లక్కవరపుకోట, నవంబరు 5 ప్రభాతవార్త



మండలంలో మంగళవారం నాగుల చవితిని ప్రజలు భక్తి శ్రద్దలతో జరుపుకొన్నారు. పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం పుట్టల వద్దకు వెళ్ళి నాగదేవతకు పాలు పండ్లు, గుడ్లు సమర్పించి చల్లగా కాపాడాలని వేడుకున్నారు. పిల్లలు పెద్దలు అందరూ కుటుంబాలుగా తరలి వెళ్ళి నాగమ్మ పుట్టను దర్శించుకున్నారు. అన్ని గ్రామాలలో చవితి సందరభంగా సందడి నెలకొంది.



## ఘనంగా గౌరమ్మ ఉత్సవాలు

గజపతినగరం, నవంబరు 5 ప్రభాతవార్త

గజపతినగరంలో నాగులచవితి సందర్భంగా జరిగే గౌరమ్మ ఉత్సవాలు ఈ ఏడాది దిగువ వీధి యాత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఒక ఏడాది ఎగువ వీధి మరో ఏడాది దిగువ వీధి ఈ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సాయంత్రం ఆరు గంటలకు ఉత్సవ నిర్వహణలో భాగంగా గౌరమ్మ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఊరేగింపు ముందు పులివేషాలు, కాంతారా వేషదారణలో నృత్య ప్రదర్శన నాగిని వేషాలు నడిచాయి. ఈ ఉత్సవాన్ని చూసేందుకు గజపతినగరం మండలంలోని పలు గ్రామాల ప్రజలు బారీ సంఖ్యలో గజపతినగరం వచ్చారు. దీంతో గజపతినగరంలో సందిడి వాతావరణం నెలకొంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మొక్కలతోనే మానవ మనుగడ



చీపురుపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ జీవనాధారం ఆదారపడి ఉన్నాయని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆగురు రాణిశ్రీ అన్నారు. మంగళశారం నాడు స్థానిక రెసిడెన్షియల్ కళాశాలలో మానవీయత స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి గోవిందరాజులు వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రెసిడెన్షియల్ కావల మహిళలు వారి ఫేక్ గ్రౌండ్లో ఆగురు రాణిశ్రీ ప్రిన్సిపల్ వారి పర్యవేక్షణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాతో పాటు పెరిగిపోతున్న కాలుష్యాన్ని కూడా నివారించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. పాఠశాలలో చదువుతున్న ఆరోతరగతి విద్యార్థులకు ప్రతి ముగ్గరికి ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మొక్కలను పెంచే బాద్యతను అప్పగించారు. బాద్యతలు తీసుకున్న వారు టెన్త్ పూర్తి చేసిన నాటికి మొక్కలు చక్కగా పెంచి పర్యవేక్షించిన వారికి అవార్డులు మానవీయత ద్వారా బహూకరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలా సుమారు 30 మొక్కలు నాటడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్, రాణిశ్రీ, సిబ్బంది మానవీయత అద్యక్షుడు బి.వి గోవిందరాజులు, ప్రసాదరావు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోలుకు రంగం సిద్ధం

సాలూరు, నవంబరు 5 ప్రభాతవార్త



జిల్లా రైతుల దగ్గర తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్న దళారుల మోసానికి తెరపడనుంది. ఎఎంసి మార్కెట్ యార్డ్‌లో పతి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మంగళవారం జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి ఐ.గంగాధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మరో రెండు రోజుల్లో సాలూరు మార్కెట్ యార్డ్‌లో ప్రతి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి రైతులు మార్కెట్‌యార్డ్‌కు వచ్చి పత్తిని విక్రయించుకోవాలని కోరారు. దళారుల మాటలు విని మోసపోవద్దని గంగాధరరావు పేర్కొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ప్రధాన అజెండా

గుర్ల, నవంబర్ 5 ప్రభాతవార్త :



కార్యకర్తల అభివృద్ధి సంక్షేమమే ప్రదాన అజెండాగా పని చేస్తున్న దేశంలోని ఏకైక పార్టీ టీడీపీ పార్టీని ఆ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ వ్యవస్థాపక అద్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి కొనియాడారు. పార్టీ జాతీయ అద్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, చీపురుపల్ల ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు సూచనల మేరకు మంగళవారం రగామంలో దేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటే ఉండి భారత రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీకి ఒక సుస్థిర స్థానాన్ని కల్పించి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తను ఆదుకోవాలనే ఆలోచనతో వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని తెలిపారు. సంక్షేమంలో భాగంగా పార్టీ కార్యకర్తలకు ఐదు లక్ష రూపాయలు బీమా సౌకర్యం, మట్టి ఖర్చుల కింద పది వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ అదిర్భావం తరువాత రాష్ట్రంలో కరువు కాటకాలు వచ్చిన సామాన్య పేద కుటుంబం ఆకలితో బాధపడకూడదని ఒకే ఒక సంకల్పంతో స్వర్గీయ ఎన్టీర్ రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి దేశంలోనే మొట్టమొదటి సంక్షేమ పథకాన్ని అమలు పరిచిన ఘనత ఒక తెలుగుదేశంపార్టీకే చెందుతుందన్నారు. గుర్ల మండలంలోని పార్టీ బిసీ సెల్ ర్యా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, కిరణ్‌కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు చనమల్లు మహేశ్వరరావు నేతృత్వం తెలుగుదేశంపార్టీ ప్రతి ఒక్క కార్యకర్త రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేసి పార్టీని ప్రతి సమాన్యునికి చేరువ చేయాలని విజ్ఞప్తి చేశారు. సభ్యత్వ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ సుంకిరి పైడినాయుడు జనసేన పార్టీ నాయకులు సంచాన శ్రీనివాసరావు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు వల్లూరు బంగారునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి కనబరచాలి : ఎమ్మెల్యే



రామభద్రపురం, నవంబరు 5 ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సూచించారు. మండల పరిధిలో కొట్టక్కి జిల్లాపరిషత్ పాఠశాల మంగళవారం టేబుల్ టెన్నిస్ కోర్టును ఆయన ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన మళ్లచంద్రశేఖర్ 45వేలు విలువ చేసే క్రీడ పరికరాలను కొనుగోలు చేసే పాఠశాలకు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని శరీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇటీవల కాలంలో అనేక పథకాలు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు రావాలి బాస్కరరావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఆట స్థలం సమస్య ఎక్కువగా ఉందని అక్కడ చదువుతున్న విద్యార్థులు ఇటీవల జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపారీ ్ట రాష్ట్ర కార్యవనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ టీడీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలతో పస్తులు ఉంటున్నాం



చీపురుపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త :

104 ఉద్యోగులు జీతాలు అందక తమ కుటుంబాలతో పస్తులు ఉంటున్నామని తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ 104 ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు ఆందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించాలని చీపురుపల్లి మండల 104 సిబ్బంది కర్లాం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ వైఇ.సువర్ణకి మంగవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని కుటుంబాలను పోషించడం చాలా కష్టతరమవుతుందని వాపోయారు 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దా్వ్రా కేవలం యాభై వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనం వృదాకాకుండా చూఆలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓకు జివో ఏడు ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరబందో యాజాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేయాలని డి.ఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలని వారి డిమాండ్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు డ్రైవర్ ఎ.రామరాజు, డీఓఆర్ హేమలత పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు అన్నింటా ముందంజలో ఉండాలి

పార్వతీపురం, నవంబర్ 5 ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్.టిపి డంపింగ్‌యార్డు, తడి పొడి చెత్త సేకరణ, పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీరు వంటి ప్రదాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ మున్సిపపల్ కమిషర్లకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపాలిటీ అభివృద్ధిపై సంబందిత కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీలో పచ్చదనం పారిశుద్ధ్యం, మొక్కలను నాటడం, రహదారులు పార్కులను అభివృద్ధి చేయడం వంటి చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మతమవుతున్న గృహాలను పరిశీలించి అవి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం సూర్యఘర్‌తో లబ్దిదారులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వీటిని ఆయా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తం, పార్వతీపురం, సాలూరు పాలకొండ మున్సిపాలిటీల కమిషనర్లు, ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓనె గెడ్డను తోటపల్లికి అనుసంధానం చేయాలి



బూర్జ, నవంబర్ 5 ప్రభాతవార్త

7600 ఎకరాల పంట భూమికి సాగునీరు అందించే ఒనిగెడ్డ కాలువపై తోటపల్లి కాలువను అనుసంధానం చేయాలని ఇటీవల జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డుకు మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు బూర్జ మండల రైతుల తరపున వినతిపత్రాన్ని అందించినట్లు చెప్పారు. సోమవారం టిఆర్ రాజుపేట గ్రామంలో ఉన్న తన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒనిగెడ్డ కాలువ పూర్తిగా నిర్లక్ష్యానికి గురి కావడంతో పంట పొలాలకు సాగునీరు అందక పంటలు పండకపోవడంతో ఈ మండల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువ పరివాహంలో 28 గ్రామ పంచాయతీల్లో 103 చెరువులు నిండి రైతులు పంట పొలాలకు సాగు నీరు అందాల్సి ఉందన్నారు. శివారు భూములకు సాగునీరు అందక బూర్జ మండల రైతులకు ఇబ్బందులు తప్పలేదు. గత ప్రభుత్వ పాలనలో నేతలు, ప్రజాప్రతినిధులు, రైతుల కక్ష సాధించినట్లు కనీసం ఓపెన్‌హెడ్ ఛానెళ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని రంగాల వారికి మేలు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా అన్ని రంగాల పట్ల దృష్టి సారించాలని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, సేద్యం చాలా అవసరమని ఎమె ్మల్యే వాటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఓనిగెడ్డ ఆధునీకరణ పనులు అనుసంధానం చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని, ఇది కూటమి ప్రభుత్వానికి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

ఆముదాలవలస, నవంబర్ 5 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలంలో, పట్టణంలో పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాగులచవితి సందర్భంగా చీమలవలస, కొత్తవలస, శ్రీహరిపురం, కృష్ణాపురం, కొర్లకోట, కనుగులవలస, దూసి, తోటాడ, విద్యాసాగర్, ఐజెనాయుడు కాలనీ, కొత్తకోట వారి వీధి, కిల్లివారి క్వార్టర్స్ తదితర వార్డుల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. పూజలు నిర్వహించే పుట్ట వద్ద ముగ్గులు వేసి రకరకాల పూలతో అలంకరణలు చేసి నాగేంద్రునికి పాలతో అభిషేకాలు నిర్వహించారు. చలివిడ ముద్దలు, అరటిపళ్ల నైవేద్యంగా సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు.

# ఘనంగా నాగులచవితి



కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త

నాగులచవితి పండుగ కార్యక్రమాన్ని భక్తజనులంతా ఘనంగా జరుపుకున్నారు. కంచిలి మండలంలో మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు నాగుల చవితి సందర్భంగా పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతకు కొలుచుకుని పుట్టలో పాలు, గుడ్లు వేసి ప్రసాదం సమర్పించుకుని కొలిచారు. నాగదేవతలను కొలిస్తే భక్తుల జోలికి నాగుపాములు రావని భక్తుల నమ్మకం.

# ఎక్కల గ్రామంలో పొలం పిలస్తోంది కార్యక్రమం

కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త



మండలం ఎక్కల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయంలో చీడపీడల నివారణ కోసం రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలు సచివాలయం వ్యవసాయ సహాయకుడు సాయిచరణ్ బుడ్డెపు కామేష్‌రెడ్డి సర్పంచ్ ప్రతినిధి రంగాల శ్రీనివాస్ కాతిల చందు, జీరు లోకనాధం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# సరైన విధానంలో బోధిస్తే గణితం సులభంగా విద్యార్థులకు అర్ధమవుతుంది

కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త



సరైన బోధన పద్ధతులు ఉపయోగించి బోధిస్తే గణితం ఎంతో సులభంగా విద్యార్థులకు అర్ధమవుతుందని గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ అన్నారు. కంచిలిలో బిసి బాలుర వసతి గృహం ఆవరణలో వార్డెన్ గుల్ల రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత దశావధానం కార్యక్రమం విద్యార్థులకు ఆకట్టుకుంది. గణితంలో వివిధ అంశాలపైన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అవధాని క్షణాల్లో సమాధానాలు చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈసందర్భంగా గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాట్లాడుతూ గణిత సమస్య సాధనలో వేగం, ఖచ్చితత్వం చాలా ముఖ్యమైనవని, వాటిని అభివృద్ధి చేయడానికి కానీ, గణిత సులభ సూత్రాలు ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని వివరించారు. హాస్టల్ వార్డెన్ గుల్ల రామారావు మాట్లాడుతూ ఇటువంటి వినూత్నమైన గణిత కార్యక్రమాల నిర్వహణ వలన విద్యార్థులలో గణితంపైన ఆసక్తి కలుగుటకు దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా అవధాని మద్దు తిరుపతిరావును ఘనంగా జ్ఞాపికలతో సత్కరించారు.

# సీపీఎం శ్రీకాకుళం జిల్లా 18వ మహాసభలను జయప్రదం చేయాలి


కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త



సీపీఎం శ్రీకాకుళంజిల్లా 18వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యవర్గ సభ్యులు కె.మోహనరావు పిలుపునిచ్చారు. కంచిలి కమ్యూనిస్ట్ పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఎం సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 9, 10 తేదీల్లో పలాసలో జరుగు సీపీఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 9వ తేదీన భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు బి.తులసీదాస్ ప్రసంగిస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్రతీర ప్రాంతాల్లో కారిడార్ల పేరుతో రైతుల భూములను కార్పోరేట్‌లకు కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అధిక ధరలతో ఒకవైపు, ఆదాయాలు తరిగిపోయి మరో వైపు సతమతమవుతున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 11 వేల కోట్ల రూపాయలు, గతంలో 6వేల కోట్ల రూపాయలు మొత్తం 17వేల కోట్ల రూపాయలు ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ భారం వేయడాన్ని సీపీఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వెంటనే ఆ ప్రతిపాదనను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

# బల్లిపుట్టుగ, ఒంటూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

కవిటి, నవంబర్ 5 ప్రభాతవార్త



మండలం బల్లిపుట్టు, ఒంటూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి బడగల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అదే విధంగా రబీకి కావల్సిన రాగి విత్తనాలు మరియు మినుములు, పెసలు, విత్తనాలు ఎవరి ఎవరికి కావాలో తెలుసుకోవడం జరిగింది. రైతులు సబ్సిడీ ద్వారా తీసుకోవల్సిందిగా కోరడం జరిగింది. అంతే కాకుండా వ్యవసాయ యంత్రీకరణ మరియు రబీ పంటకు సంబంధించి ఇన్సురెన్స్ కోసం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ లలిత కుమారి, వ్యవసాయ సహాయకులు జగదీష్ అన్వేష్, గ్రామ పెద్దలు బార్ల చిన్నబాబు, పాండు దొలై, బార్ల జనార్ధనరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలపై నాగేంద్రుడు ఆశీస్సులు

జలుమూరు, నవంబర్ 5 ప్రభాతవార్త



నాగులచవితి సందర్భంగా ఎమె ్మల్యే బగ్గ రమణమూర్తి మబగాంలో కుటుంబ సభ్యులతో కలిసి నాగదేవతకు పూజలు నిర్వహించారు. నాగదేవతకు నిలయమైన పుట్టలో పాలు పోసి గుడ్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేంద్రుడు దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నాగుల చవితి సందర్భంగా కూటమి నాయకులకు, కార్యకర్తలకు, ఇతర ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడీలకు నేటికీ అందని గుడ్లు..?

ఆముదాలవలస, నవంబర్ 5 ప్రభాతవార్త



చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. అందులో భాగంగా చిన్నారులకు గుడ్డును రోజు అందస్తారు. ముందు నెల 25వ తేదీ నుంచి నెల మొదటి రోజుకి సంబంధిత ఏజెన్సీ వారు అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు అందించాల్సి ఉంది. నేటికి పది రోజులు గడుస్తున్నా ఇంకా గుడ్లు వేయలేదు. ఈ నాలుగు రోజులు పాత వాటితో సరిపెట్టి మొదటి విడత గుడ్ల పంపిణీకి మంగళం పాడనున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆముదాలవలస ఐసీడీఎస్ పరిధి పట్టణం, మండలం మొత్తం 117 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. బూర్జ, సరుబుజ్జిలి 147 కేంద్రాలు ఉన్నాయి. ఆముదాలవలస ఐసిడిఎస్ పరిధిలో పొందూరుకు వేరే ఏజెన్సీ ఉంది. ఆముదాలవలస బూర్జకు మాత్రం ఇప్పటికీ గుడ్లను అందించలేదని ఆయా అంగన్వాడీల కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. నాలుగు విడతలుగా కేంద్రాలకు వీటిని పంపిణీ చేయాల్సి ఉంది. ఆముదాలవలసకు మొదటి వారం, మూడవ వారం 36,850 వంతున రెండు వారాలు వేయవల్సి ఉంటుంది. అలాగే రెండవ వారం నాలుగో వారం 5150 వంతున కేంద్రాలకు అందించాలి. 117 కేంద్రాలకు 84వేల గుడ్లను నాలుగు విడతలుగా అందించాలి. అలాగే బూర్జ 147 ఏంద్రాలకు గాను 88 వేల గుడ్లను అందించాల్సి ఉంది. ఒకటి, మూడు వారాల్లో 38,150, రెండు నాలుగు ఒక్కొక్క వారాల్లో 5150 గుడ్లు అందించాలి. పది రోజులు గడుస్తున్నా నేటికీ వాటిని అందించలేదని విమర్శలు ఉన్నాయి. అలాగే ఆముదాలవలస ప్రాంతంలో బాలామృతం కూడా నేటికీ అందలేదని సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలు చెబుతున్నారు. పథకాలను పేదవారికి క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఇటువంటి పరిస్థితి ఎదురయ్యేది కాదని స్థానిక ప్రజానీకం అంటున్నారు. ఈ విషయమై స్థానిక ఐసీడీఎస్ పీఓ అనురాధను వివరణ కోరగా కొత్త ఏజెన్సీలు వచ్చాయని త్వరలోనే పూర్తిస్థాయి ఆహార వస్తువులందిస్తామన్నారు. ఎవరైనా విద్యార్థులకు సరుకులు అందించడం లేదని ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామన్నారు.

# మన్యంలో చిరుధాన్యాలు సాగు పెంపొందించాలి

## వ్యవసాయ శాఖ ఏడి రత్నకుమారి

సీతంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త




సీతంపేట మండలంలో గిరిజన రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని పాలకొండ నియోజకవర్గం వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రత్నకుమారి స్పష్టం చేశారు. మంగళవారం కడగండి సచివాలయ పరిధిలో ఉన్న చాకలిగూడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని ఆ సాగుపై రైతులు దృష్టి సారిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. దీనికి అవసరమైన ప్రోత్సహకాలు వ్యవసాయ శాఖ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. రబీలో జీడి పంటకు ఇన్సురెన్స్, జీడి పంటలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# హరిజన వీధిలో ఆకతాయి కుర్రాళ్ల కొట్లాట

రాజాం, నవంబర్ 5 ప్రభాతవార్త

రాజాం హరిజన వీధి సిరి కళ్యాణ మండపం సమీపంలో దీపావళి రోజున అర్ధరాత్రి సమయంలో ఆకతాయి కుర్రోళ్లు కొట్లాటకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాళ్లను అక్కడనుంచి తరిమి కొట్టే ప్రయత్నం చేశారు. రాత్రి 10 గంటల సమయం దాటిన తర్వాత పట్టణంలో రోడ్లపై ఎవరూ కూడా సంచారం చేయరాదని స్థానిక సీఐ అశోక్‌కుమార్ గతంలో చెప్పారు. కాని రాత్రి సమయాల్లో హరిజనవీధి సమీప రోడ్డుపైన కుర్రాళ్లు హల్‌చల్ చేస్తున్నారు. ఇలా హల్‌చల్ చేయడంతో అటుగా వెళ్లే స్థానికులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతూ వెళ్లవల్సి వస్తోందని వాపోతున్నారు. తక్షణమే అలాంటి ఆకతాయి కుర్రవాళ్లపై పోలీసులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

సీతంపే, నవంబర్ 5 ప్రభాతవార్త



ప్రాథమిక రంగాల ద్వారా ఇచ్చే ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఐటిడిఎ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖలకు సంబంధించిన పథకాలు గిరిజనులకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. డిసెంబర్ నాటికి నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమయ్యే వారికి మాత్రమే పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మత్స్యశాఖ పథకాలు అన్ని మత్స్య శాఖ సొసైటీలకు అందేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్.మన్మధరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి తిరుపతయ్య, మత్స్యశాఖ ఏడి సంతోష్, పిహెచ్ఓ గణేష్, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, పశుసంవర్ధకశాఖ ఏడి శ్రీనివాసరావు, ఎస్డీఓ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎంపిక

సీతంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరుగు జాతీయ స్థాయి క్రీడలకు పూతికవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. షాట్‌పుట్ విభాగంలో సవర నైమిశా 10వ తరగతి విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీడీ అన్నదొర అభినందించారు. మంగళవారం ఐటీడీఏ పీఓను తన కార్యాలయంలో కలిసి జాతీయస్థాయికి విద్యార్థి ఎంపికైనట్లు స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శారద, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తే ఫిర్యాదు చేయండి

ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తే ఫిర్యాదు చేయాలని సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. బెల్ట్‌షాపు ఏర్పాటు చేస్తే సరఫరా చేసిన దుకాణానికి మొదటి విడతగా 5లక్షల రూపాయల అపరాధ రుసుం విధిస్తామని, రెండవ సారి లైసెన్స్ రద్దు చేస్తామని చెప్పారు. మద్యం దుకాణాల్లో అవకతవకలు జరిగినా సీఐ 8639959250 నెంబరుకు లేదా ఎస్సై జిసిహెచ్‌వి రమణారావు 9440830385 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. అలాగే మద్యం బాటిళ్లను ఒరిస్సా నుంచి అక్రమంగా తరలిస్తున్న సన్యాసిపుట్టుగనకు చెందిన బాగ నాగరాజు, ఈదుపురంనకు చెందిన నౌపడ కామరాజులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 10 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో వ్యక్తిని ద్విచక్ర వాహనంతో సహా ఒరిస్సా బీరు సీసాలతో అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఒక వ్యక్తి 3 మద్యం సీసాలు కంటే ఎక్కువ రవాణా చేయకూడదని మద్యం దుకాణదారులు మూడు సీసాల కంటే ఎక్కువ అమ్మకూడదని, ఎంఆర్‌పి ధరలకే మద్యం అమ్మాలని చెప్పారు.

# ఘనంగా నాగులచవితి వేడుకలు



సంతబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో నౌపడ, భావనపాడు, లక్కివలస, బోరుభద్ర, సంతబొమ్మాళి దండుగోపాలపురం తదితర ప్రతి పల్లెల్లో కార్తీక శుద్ధ చతుర్థి పర్వదినాన మంగళవారం నాగులచవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ పర్వదినాన నాగేంద్రుడికి ఇష్టమైన పాలు, గుడ్డు, చలివిడి ముద్దలను పుట్టలో వేసి నైవేద్యం సమర్పించారు. నాగేంద్రునికి పాలు పోస్తే సర్వదోషాలు పోతాయని తాతల కాలం నుంచి వస్తున్న నమ్మకాన్ని ఆచరించారు. ప్రతి పల్లెల్లో పొద్దున సరికే పుట్టల వద్ద ఎక్కడ చూసిన పండగ వాతావరణంలో కిటకిటలాడింది. కుటుంబాలు సమేతంగా పుట్టల వద్దకు వెళ్లి మా కుటుంబాలను కాపాడాలంటూ మండల వాసులు నాగేంద్రునికి వేడుకున్నారు. పుట్టల వద్ద ప్రసాదాలు ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్నారులు యువకులు బాణాసంచా కాల్చి సందడి చేశారు. అలాగే సాయంత్రం సమయాన పొలానికి వెళ్లి చూస్తే పంటకు మంచి జరుగుతుందనే నమ్మకంతో రైతులు ముఖ్యంగా మహిళలు పొలాలకు వెళ్లి వచ్చారు.

శ్రీకాకుళం వార్త



# నేడు మహిళలకు ఉచిత కేన్సర్ పరీక్షలు

ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈ నెల 6 బుధవారం మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత కేన్సర్‌పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నందికి జాని, ఎఎంసి మాజీ ఛైర్మన్ సీపాన వెంకటరమణలు తెలిపారు. రైజ్ సంస్థల ఆధ్వర్యంలో ప్రవీణ్ పుల్లట పర్యవేక్షణలో విశాఖపట్నం మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మానసిక ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్య



కంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త

అనారోగ్యం కారణంగా మానసిక ఒత్తిడితో కంచిలి మండలం జాడుపూడి గ్రామానికి చెందిన కదంబాల ఆనందరావు (53) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు కదంబాల శ్రీను ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు

రేగిడి, నవంబర్ 5 ప్రభాతవార్త



మండలంలో లింగాలవలస, తోకలవలస, సంకిలి, శిర్లాం, గుల్లపాడు, ఖండ్యం, రేగిడి, బూరాడ, తదితర గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళవారం నాగులచవితి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు వేకువజామున నాలుగు గంటల నుంచి పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శివాలయాలకు వెళ్లి భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తులు మాట్లాడుతూ వంశపారపర్యంగా నాగేంద్రుడికి ప్రసాదంగా చిమిలి, ఆవుపాలు, వస్త్రంగా నాగుల గామాంచా సమర్పించడం వంశపారపర్యంగా ఆనవాయితీగా వస్తుందని మొక్కులు తీర్చుకుని నాగేంద్రస్వామి వారి ప్రసాదం స్వీకరించడం జరిగిందని తెలిపారు. చిన్నారులు మాట్లాడుతూ పెద్దలు ఆచరించిన విధి విధానాలు చూసి ఆధ్యాత్మిక విషయాలు, భక్తిమార్గం, పూజా విధానాలు, తెలుసుకోవడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాయితీపై వేరుశెనగ విత్తనాలు పంపిణీ



సంతబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త

రైతులకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వేరుశెనగ విత్తనాలను తెలుగుదేశం పార్టీ నాయకులు సంతబొమ్మాళిలో మంగళవారం పంపిణీ చేశారు. రబీలో వేసుకోవడానికి 30 కిలోల వేరుశెనగ విత్తనాలను ప్రభుత్వం రాయితీపై రైతులకు రూ.1750లకు అందిస్తుంది. ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పలువురు నాయకులు ధర్మార్జునరెడ్డి, విష్ణు పిలుపునిచ్చారు. మునుపెన్నడూ లేని విధంగా రాయితీపై నాణ్యమైన వేరుశెనగ విత్తనాలను రైతులకు సకాలంలో అందుబాటులోకి తేవడంలో కృషి చేసిన వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు మాట్లాడుతూ రాయితీ వేరుశనగ విత్తనం కావల్సిన రైతులు వారి వారి పట్టాదారు పాసుపుస్తకాలు మరియు ఆధార్‌కార్డులతో తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అభ్యుదయ రైతులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, చల్ల జగ్గారావు, తంగి రమణమూర్తి, సెవ్వాన ప్రసాదరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు దేవాది సాయిరాజు, బాలక సాయికిషోర్, రైతులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఓటరు జాబితా ఈ నెల 9 నాటికి సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, నవంబర్ 5 ప్రభాతవార్త




నీటి యాజమాన్య సంఘాల ఓటరు జాబితాలను ఈ నెల 9వ తేదీ నాటికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికల నాటికి ఎటువంటిపెండింగ్ పనులు లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎపి సేవా, మీసేవ, పిజిఆర్ఎస్ సంబంధించిన రెవెన్యూ, గృహనిర్మాణ సంస్థ, సిపిఓ, రహదారులు, భవనాలు, విద్య, పంచాయతీ, ఉద్యాన, ఎపిఈపీడిసిఎల్, డ్వామా, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించి పెండింగ్‌లో ఉన ్న మీ కోసం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యతతో కూడిన పరిష్కారాలపై కలెక్టర్ సమీక్షించారు. నీటి యాజమాన్య సంఘాల ఎన్నిక్లల నిర్వహణపై ఎస్ఈ ఇరిగేషన్ చేపట్టినర పనులపై ఆరా తీయగా ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం చేపడుతున్న పనులను వివరించారు. మన ఇల్లు, మన గౌరవం సమీక్షలో భాగంగా జిల్లా కలెక్టర్ గృహనిర్మాణ సంస్థ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గృహనిర్మాణాలపై శ్రద్ధ చూపాలని అలాగే మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో సహకరించి పనులు వేగవంతమయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో అపార్ ఐడి కార్డు నిర్వహణపై ఆరా తీయగా జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య జిల్లాలో నేటికి 60.679 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. పంచాయతీ శాఖ సమీక్ష నిర్వహిస్తూ డ్రైన్స్, గార్బజింగ్ హెప్స్, పోస్టింగ్స్ ఆఫ్ గ్రీన్ అంబాసిడర్స్‌పై ఆరా తీశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ సుధాకర్, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వరప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, జిల్లా వ్యవసాయాధికారి, టెక్కలి, పలాస, శ్రీకాకుళం ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు మండలాల ప్రత్యేక అధికారులు, మండల తహశీల్దార్, ఎంపీడీఓ మండల విద్యాశాఖాధికారులు సంబంధిత అధికారులు సంబంధిత మండలాల నుంచి పాల్గొన్నారు.

# ప్రతిరోజు గ్రామాల్లో సందర్శించాలి


## జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, నవంబర్ 5 ప్రభాతవార్త



ప్రతిరోజు గ్రామాల్లో సందర్శించి గ్రామస్తులతో మాట్లాడాలని, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ పొందూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి సిబ్బందికి స్టేషన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణ, స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ రూం, రిసెప్షన్ కౌంటర్‌లను పరిశీలించారు. పాత కొత్త నేరస్తులపై నిఘా ఉంచాలని,మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలుకట్టడి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాలు నివారించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరాల నియంత్రణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విధి నిర్వహణలో సిబ్బంది వృత్త నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, ప్రజా ఫిర్యాదుదారులు, బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ఎస్పీ వెంట శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ వివేకానంద, అముదాలవలస సీఐ సత్యనారాయణ, పొందూరు ఎస్సై సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో మనిక ఓటమి



**ఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్ టోర్నీలో భారత్ స్టార్ మనిక బత్రా తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. జర్మనీలో జరిగిన మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో ప్రపంచ 26వ ర్యాంకర్ మనిక 6-11, 11-13, 6-11తో 10వ ర్యాంకర్ దక్షిణ కొరియాకు చెందిన యుబిన్ చేతిలో ఓటమిపాలైంది. 22 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో మనిక తన సర్వీస్‌లో 14 పాయింట్లు గెల్చుకుంది. మనికకు 4,250 డాలర్లు (3 లక్షల 57 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 15వ ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## క్వార్టర్ ఫైనల్స్‌కు రిత్విక్



**ఢిల్లీ:** మోజెల్లి ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటిపి)-250 టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో హైదరాబాద్‌ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్‌చౌదరి రాకెట్ పట్టకుండానే క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. తొలి రౌండ్‌లో భారత్ ప్లేయర్ రిత్విక్-పోర్చుగల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కబ్రాల్ జోడీతో తలపడాల్సి న ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ కజాక్స్-హరోల్డ్ మయోట్ జంట గాయం కారణంగా బరిలోకి దిగ లేదు. దీంతో రిత్విక్-కబ్రాల్ ద్వయానికి తొలి రౌండ్‌లో వాకోవర్ లభించింది. వాస్తవానికి ఈ టోర్నీలో భారత్‌కే చెందిన అర్జున్ ఖడేతో రిత్విక్ జతగా పోటీ పడాల్సి ఉంది. అయితే గతవారం బ్రాటిస్లావాలో జరిగిన స్లోవాక్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ఛాలెంజర్ టోర్నీ సందర్భంగా అర్జున్‌కుగాయమైంది. దాంతో అర్జునమోజెల్లి ఓపెన్ టోర్నీ నుండి వైదొలగగా, పోర్చుగల్ ప్లేయర్ కబ్రాల్‌తో కలిపి రిత్విక్ పోటీ పడుతున్నాడు. కాగా స్లోవాక్ ఓపెన్‌లో రిత్విక్ సెమీస్‌కు చేరడంతో అతన ఏటీపీ డబుల్స్ ర్యాంక్ కూడా మెరుగైంది. గత వారం 85వ ర్యాంక్‌లో నిలిచిన రిత్విక్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో 5 స్థానాలు ఎగబాకి 80వ ర్యాంకుకు చేరుకున్నాడు. రిత్విక్ భాగస్వామి అర్జున్ ఖడే 76వ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, శ్రీరామ్ బాలాజీ 4 స్థానాలు పడిపోయి 65వ ర్యాంక్‌లో ఉన్నాడు. ఇక గత ఏడాది అగస్టు నుండి టాప్-10లో ఉన్నభారత్ వెటరన్‌స్టార్ రోహన్‌బోపన్న తాజార్యాంకింగ్స్‌లో 4 స్థానాఉల పడిపోయాయి. పారిస్ ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో భారత్ ప్లేయర్ బోపన్న-ఆస్ట్రేలియాకు చెందిన వెబ్డెన్ జోడీ రెండో రౌండ్‌లో నిష్క్రమించడంతో బోపన్న ర్యాంక్‌పై ప్రభావం చూపింది. ప్రస్తుతం బోపన్న 12వ ర్యాంక్‌లో ఉన్నాడు.

## ఆట

# రియాద్‌లో ఐపిఎల్ మెగా వేలం

### 24, 25 తేదీలు ఖరారు

### 46 ప్లేయర్ల రిటెన్షన్ వ్యయం రూ.558 కోట్లు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించిన మెగా వేలానికి అంతా సిద్ధమవుతోంది. ఇప్పటికే మొత్తం 10 ఫ్రాంచైజీలు రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాలను విడుదల చేశాయి. ఈ సారి ఊహించని రీతిలో ఐదుగురు కెప్టెన్లు వేలానికి సిద్ధమవుతున్నారు. ఈ ఐపీఎల్ మెగా వేలానికి సంబంధించి వేదిక, తేది ఖరారయ్యాయి. ఈ సారి ఐపీఎల్ వేలం సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిపేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. వేలం ఏయే తేదీల్లో జరిగేది కూడా నిర్ణయమైంది. ఈ నెల 24, 25 తేదీల్లో ఆటగాళ్ల కొనుగోలుకు ఈ మెగా వేలం జరగనుంది. అన్ని ఫ్రాంచైజీలకు ఈ మేరకు దీనికి సంబంధించిన సమాచారం అందింది. ఈ తేదీల్లో 204 స్లాట్స్ కోసం వేలం జరగనుంది. బిసిసిఐ నిబంధనల ప్రకారం అన్ని ఫ్రాంచైజీలు అక్టోబరు నెలాఖరుకు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాలను విడుదల చేశాయి. ఒక్కో ఫ్రాంచైజీకి కేటాయించిన 120 కోట్ల మొత్తం బడ్జెట్‌లో రిటెన్షన్ జాబితా తరువాత వాటి వద్ద ఇంకా ఎంత డబ్బులు మిగిలి ఉన్నాయో అనేది తెలిపోయింది. ఈ మిగిలిన డబ్బులతోనే వేలానికి దిగనున్నాయి. దాదాపు అన్ని జట్ల వద్ద చాలా తక్కువ డబ్బు మిగిలిఉండగా, కొనాల్సిన స్లాట్స్ ఎక్కువగా ఉండటం విశేషం. శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, అర్షదీప్ సింగ్, మొహమ్మద్ సిరాజ్, మొహమ్మద్ షమీ, మిచెల్ స్టార్క్, యజ్వేంద్ర చాహల్, గ్లెన్ మాక్స్‌వెల్, ఇషాన్ కిషన్ వంటి స్టార్ ఆటగాళ్లు వేలంలోకి రానున్నారు. ఇప్పటి వరకూ ఫ్రాంచైజీలు 46 మందిని రిటైన్ చేసుకున్నాయి. ఈ 46 మంది విలువ 558.5 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ సారి వేలంలోకి రావడంతో భారీ ఎమౌంట్ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తదితర ఫ్రాంచైజీలు ఇప్పుడు కొత్త కెప్టెన్ల కోసం వెదుకుతున్నాయి. ఫ్రాంచైజీలు నిలుపుదలలో అనేక ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకున్నాయి. ధృవ్ జురెల్, రింకూ సింగ్, మతీషా పతిరానాతో సహా కొంత మంది ఆటగాళ్లకు ఊహించని ప్రైజ్ మనీ దక్కింది. జురెల్ జీతం 20 లక్షల రూపాయల నుండి 14 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే రింకూ ఆదాయం 55 లక్షల రూపాయల నుండి 13 కోట్ల రూపాయలకు, పతిరానా జీతం 20 లక్షల రూపాయల నుండి 13 కోట్ల రూపాయలకు, మయాంక్ యాదవ్, రజత్ పటీదార్ల జీతం 20 లక్షల రూపాయల నుండి 111 కోట్ల రూపాయలకు పెరిగింది. దాంతో రానున్న మూడేళ్లకు కొత్త జట్ల స్వరూపం మారిపోనుంది.

## పేకాటలో భారత్‌కు రజత పతకం





**ఢిల్లీ:** బ్యూనస్ ఎయిర్స్ వేదికగా జరిగిన వరల్డ్ బ్రిడ్జ్ (పేకాట) ఒలింపియాడ్‌లో భారత్‌కు రజత పతకం దక్కింది. ఇండియా సీనియర్స్ బ్రిడ్జ్ జట్టు ఈ రతజ పతకాన్ని కైవసం చేసుకుంది. అమెరికన్లతో జరిగిన ఫైనల్స్‌లో భారత్ సీనియర్స్ తృటిలో స్వర్ణ పతకానిన చేజార్చుకున్నారు. ఫైనల్స్ మ్యాచ్‌లో భారత్ జట్టు 258-165 తేడాతో అమెరికా చేతిలో టోమి పాలైంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గేమ్ హోరా హోరీగా సాగింది. మొదటి రెండు రౌండ్ల తర్వాత ఇరు జట్ల స్కోఉ దాదాపు టై అయ్యాయి. మూడో రౌండ్‌లో అమెరికన్లు పైచేయి సాధించి స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకున్నారు.

## భారత్ ఫుట్‌బాల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్

### 24 మంది ఆటగాళ్లపై నిషేధం



**ఢిల్లీ:** భారత్ ఫుట్‌బాల్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్ సంచలనం అయింది. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై 24 మంది ఆటగాళ్లపై నిషేధం విధిస్తూ భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య నిర్ణయం తీసుకుంది. మిజోరం ప్రీమియర్ లీగ్‌లో పలువురు ఆటగాళ్లు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డారు. దాంతో సాన్థనిక పోలీసుల సాయంతో విచారణ చేపట్టిన మిజోరం ఫుట్‌బాల్ సమాఖ్య కఠిన నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ ఫిక్సింగ్‌తో సంబంధం ఉన్న 24 మంది ఆటగాళ్లపై మూడు క్లబ్స్‌పై నిషేధం విధించింది యాచ్ ఫిక్సింగ్‌కు సూత్రధారులుగా వ్యవహరించిన ఇద్దరిపై ఏకంగా జీవితకాలం నిషేధం విధిస్తూ ఫుట్‌బాల్ సమాఖ్య తీర్మానించింది. అలాగే 5గురు ఆటగాళ్లపై 4 సంవత్సరాలు, 19 మంది ఆటగాళ్లపై 3 సంవత్సరాలు, మరో 8 మంది ఆటగాళ్లపై ఒక సంవత్సరం పాటు నిషేధం అమల్లో ఉంటుందని ప్రకటించింది. ఈ సందర్భంగా మిజోరం ఫుట్‌బాల్ సమాఖ్య మంగళవారం ఒక ప్రకటనలో మిజోరాం ప్రీమియర్ లీగ్-11 సీజనుకు సంబంధించిన మ్యాచ్‌ల్లో ఫిక్సింగ్ జరిగినట్లు ఫుట్‌బాల్ సమాఖ్య దృష్టికి వచ్చింది. ఈ విషయమై స్థానిక పోలీసులతో కలిసి విచారించినట్లు వివరించింది. ఇందులో 24 మంది ఆటగాళ్లు అవినీతికి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందని స్పష్టం చేసింది. అందుకనే వాళ్లకు తగినశిక్ష వేశామని వెల్లడించింది. కాగా మ్యాచ్‌ఫిక్సింగ్‌తో సంబంధం ఉన్న మూడు క్లబ్‌లలో ఒకటైన సిహెఫెర్ వెంఘులున్ ఎఫ్‌సీ ఈ మధ్యే ముగిసిన మిజోరం ప్రీమియర్ లీగ్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. ఐజ్వాల్ ఎఫ్‌సీతో జరిగిన సెమీ ఫైనల్లో సిహెఫెర్ ఓటమిపాలైంది.

## ఆర్‌బిఐకి 98% రూ.2వేల నోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** రూ.2000 నోట్లు ప్రస్తుతం కనుమరుగైపోయాయి. పెద్దనోట్లను ఉపసంహరించుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత యేడాది కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ నోట్లకు సంబంధించి మరో విషయాన్ని వెల్లడించింది. రూ.2000 నోట్లలో 98.04 శాతం తిరిగి బ్యాంకులకు వచ్చాయని, కేవలం రూ.6,970 కోట్ల నోట్లు మాత్రమే ప్రజల వద్ద ఉన్నాయని తెలిపింది. మే 19, 2023న రూ.2000 బ్యాంకు నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. మే 19, 2023న బ్యాంకింగ్ వేళలు ముగిసే సమయానికి మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చెలామణిలో ఉన్నాయని ఆర్బీఐ తెలిపింది. అక్టోబర్ 31, 2024న ట్రేడింగ్ ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న నోట్ల విలువ రూ.6,970 కోట్లుగా ఉంది. మే 19, 2023 వరకు చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.04 శాతం తిరిగి వచ్చినట్లు ప్రకటనలో పేర్కొంది. ఈ నోట్లను డిపాజిట్ చేసే లేదా మార్చుకునే సదుపాయం అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంక్ శాఖలలో అందుబాటులో ఉంది. ఈ సదుపాయం ఇప్పటికీ రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది. సెంట్రల్ బ్యాంక్ రూ. 2000 బ్యాంకు నోట్లను చెలామణి నుండి తీసివేసినప్పుడు 7 అక్టోబర్ 2023 వరకు ప్రజలకు సమీపంలోని ఏదైనా బ్యాంకు శాఖలో డిపాజిట్ చేసుకునే వెసులుబాటును కల్పించింది. దీని తరువాత ప్రజలు 19 ప్రాంతీయ కార్యాలయాలు, ఆర్బీఐ పోస్టల ద్వారా నోట్లను మార్చుకునే సదుపాయాన్ని కల్పించారు. గత యేడాది మే 19 నుండి రిజర్వ్ బ్యాంక్ 19 ప్రాంతీయ కార్యాలయాలలో కూడా రద్దు చేసిన రూ.2,000 బ్యాంక్ నోటును మార్చుకునే సదుపాయం అందుబాటులో ఉంది. అయినప్పటికీ అక్టోబర్ 9, 2023 తర్వాత ఈ కార్యాలయాల్లో నోట్ల మార్పిడికి రద్దీ పెరిగింది. అప్పటి నుంచి ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు రూ.2000 నోట్లను కూడా స్వీకరిస్తున్నారు. దేశంలోని పోస్టాఫీసుల ద్వారా ప్రజలు రూ.2,000 నోట్లనుఆర్‌బీఐ కార్యాలయాలకు కూడా పంపుతున్నారు. ఈ డబ్బు వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. బ్యాంకు నోట్ల డిపాజిట్/మార్పిడి పనులు ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయంలో జరుగుతున్నాయి. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలో ఉన్నాయి.



## రికార్డు స్థాయిలో ఆన్‌లైన్ అమ్మకాలు


**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశవ్యాప్తంగా పండుగ సీజన్ సేల్ ముగియనుంది. గత కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్న ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్ ఇ-కామర్స్ కంపెనీలను పండుగ సీజన్‌లో విజయవంతంగా కొనసాగింది. పండుగ సీజన్‌లో ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు దాదాపు రూ. 1 లక్ష కోట్ల మొత్తం అమ్మకాలను నమోదు చేశాయని పరిశ్రమ డేటా పేర్కొంది. ఇది గత సంవత్సరం కంటే ఐదవ వంతు ఎక్కువ.



ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌లు, సౌందర్య ఉత్పత్తులు, బ్రాండెడ్ వస్తువుల గరిష్ట అమ్మకాలు జరిగాయి. 23 శాతం పెరిగిన అమ్మకాలు మెట్రోయేతర వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం, లగ్జరీ బ్రాండ్ల కొనుగోలు పెరగడం పండుగసీజన్‌లో వ్యాపారం పెరగడానికి దోహద పడింది. ఇ-కామర్స్ కన్సల్టెన్సీ డేటామ్ ఇంటెలిజెన్స్ ప్రకారం, గత సంవత్సరం రూ.81,000 కోట్లు, 2022లో రూ.69,800 కోట్లు స్థిరమైన నమూనాను కొనసాగిస్తూ, ఈ సంవత్సరం పండుగ విక్రయాలు 23పైగా పెరి గాయి. ఈ సీజన్‌లో సుమారుగా రూ. ఒక లక్ష కోట్ల (దాదాపు11.9బిలియన్ల) అమ్మకాలను నమోదు చేశాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 20 శాతానికిపైగా పెరిగింది. అయితే అమెజాన్ మెట్రోయేతర నగరాల నుండి 85కంటే ఎక్కువ కస్టమర్‌లను చేర్చుకుంది. ఇది స్మార్ట్‌ఫోన్‌లు, టెలివిజన్ సెట్‌లు, గృహోపకరణాలు, కిరాణ సామాన్లు, ఫ్యాషన్‌తో సహా అన్ని వర్గాలలో కనిపించిందని డాటమ్ ఇంటెలిజెన్స్ కన్సల్టెంట్ ఒకరు చెప్పారు. పరిశ్రమ అధికారుల ప్రకారం, పండుగల సీజన్‌లో జరిగే మొత్తం అమ్మకాల్లో ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, కిరాణా, సౌందర్యం, వ్యక్తిగత ఆరోగ్యం కోసం ఎక్కువ డబ్బుఖర్చు చేశారు. ఈ సీజన్‌లో స్మార్ట్‌ఫోన్‌లు ప్రముఖ కేటగిరీగా ఉద్భవించాయి. ఈసీజన్‌లో షాపింగ్‌మొత్తం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో దాదాపు 65 వాటాను కలిగి ఉంది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ నుండి వచ్చిన డేటా కూడా స్మార్ట్‌ఫోన్‌లను అత్యధిక సంపాదన వర్గంగా చూపుతుంది. ఫ్లిప్‌కార్ట్ టాప్ బ్రాండ్ల కోసం డిమాండ్‌లో 17శాతం పెరుగుదల నమోదైంది. ఈవిక్రయాలలో 70 శాతానికిపైగా చిన్న నగరాల నుండి వచ్చాయి.


## మార్కెట్లోకి మళ్లీ 'భారత్' బ్రాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 5:** అధిక ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించేందుకు కేంద్రం చర్యలకు ఉపక్రమించింది. భారత్ బ్రాండ్‌పై తక్కువ ధరకే గోధుమ పిండి, బియ్యం విక్రయాలను పునః ప్రారంభించింది. దీనికి సంబంధించిన రెండో దశను మంగళవారం ప్రారంభించింది. నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్, కేంద్రీయ భండార్, ఇ-కామర్స్ సంస్థల ద్వారా ఈ విక్రయాలు చేపట్టనున్నారు. ధరల భారం నుంచి ఉపశమనం కల్పించేందుకు తాత్కాలికంగా ఈ విక్రయాలు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఫేజ్-2 ప్రారంభం సందర్భంగా తెలిపారు. రెండో దశలో భాగం 3.69 లక్షల టన్నుల గోధుమలు, 2.91 లక్షల టన్నులు బియ్యాన్ని ఎఫ్‌సిఐ నుంచి సేకరించినట్లు మంత్రి తెలిపారు. కేటాయించిన స్టాక్ పూర్వయ్యే వరకు విక్రయాలు కొనసాగుతాయన్నారు. అవసరమైతే అదనపు కేటాయింపులు జరుపుతామని మంత్రి తెలిపారు. గోధుమ పిండిని కిలో రూ.30కే విక్రయిస్తామని మంత్రి తెలిపారు. ఇవి5, 10 కేజీల ప్యాకేట్స్‌లో లభిస్తాయి. బియ్యం కిలో రూ.34 చొప్పున విక్రయించనున్నారు. ఇవి కూడా 5, 10 కేజీల ప్యాకెట్ల రూపంలో లభిస్తాయి. గతేడాది అక్టోబరు నుంచి ఈ యేడాది జూన్ వరకు తొలి దశలో విక్రయాలు చేపట్టారు. మొత్తం 15.20లక్షల టన్నుల గోధుమలు, 14.58 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించారు. అయితే ఫేజ్-1లో గోధుమపిండిని రూ.27.5కి, బియ్యాన్ని రూ.29కే విక్రయించారు. గతంతో పోలిస్తే ఈ సారి వాటి ధరలను కాస్త పెంచారు. తమ ఉద్దేశం వ్యాపారం కాదని, వినియోగదారులకు ఊరట కల్పించడమేనని జోషి తెలిపారు. వినియోగదారులు కోరుకుంటే మరిన్ని చిన్న ప్యాకుల్లో సైతం వీటిని తీసుకొస్తామని పేర్కొన్నారు.



## ఓలా ఎలక్ట్రిక్ షేర్లు డౌన్

**ముంబై, నవంబరు 5:** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు మంగళవారం క్షీణించాయి. మూడు నెలల లాకిన్ పీరియడ్ ముగిసిన నేపథ్యంలో ఒత్తిడికి గురయ్యాయి. దీంతో ఓలా షేర్లు ఏకంగా 7శాతానికిపైగా క్షీణించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో 7.08 శాతం క్షీణించి రూ.75.08 వద్ద ట్రేడవుతున్నాయి. లాకిన్ పీరియడ్‌లో భాగంగా దాదాపు 18.2కోట్ల విలువైన షేర్లను విక్రయించడానికి లేదు. ఇవి మొత్తం ఈక్విటీల్లో 4శాతానికి సమానం. కంపెనీ ఐపిఓగా మార్కెట్లోకి రావడానికి ముందు ప్రమోటర్లు, యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సమీకరిస్తాయి. స్టాక్‌లలో ఆకస్మిక విక్రయాలు జరగకుండా ఉండేందుకు వీరికి కేటాయించిన షేర్లపై లాకిన్ పీరియడ్ విధిస్తాయి. అంటే మార్కెట్‌లో షేర్లు లిస్టయిన వెంటనే వీళ్లు తమ వాటాలను విక్రయించే అవకాశం ఉండదు. ఈ లాకిన్ పీరియడ్ గడువు ముగిసేంతవరకు ఓపెన్ మార్కెట్లో విక్రయించడానికి, ట్రేడ్ చేయడానికి కూడా వీలుండదు. సాధారణంగా ఈ లాకిన్ పీరియడ్ ఆరు నెలలు ఉంటుంది. ఒక్కోసారి యేడాది వరకు దీన్ని పొడిగిస్తారు. ఈ గడువు ముగిశాకే నిర్దిష్ట వాటాదారులు స్టాక్ మార్కెట్లో వారి వాటాలను విక్రయించగలుగుతారు. ఒక్కోసారి లాకిన్ పీరియడ్ ముగిసిన వెంటనే యాంకర్ ఇన్వెస్టర్లు భారీఎత్తున షేర్లను మార్కెట్లోకి వదులుతారు. దీంతో షేర్లపై ఒత్తిడి పెరుగుతుంది. ధర పడిపోయే అవకాశం ఉంటుంది.




# వాణిజ్యం


## టాప్‌గేర్‌లో టూవీలర్ విక్రయాలు

**ముంబై, నవంబరు 5:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీదారులైన టీవీఎస్ మోటారు కంపెనీ, హీరో మోటో కార్ప్, రాయల్ ఎన్ ఫీల్డ్ దేశీయ విక్రయాల్లో 13 నుంచి 26 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అయితే బజాజ్‌ఆటో మాత్రం ఈవిషయం లో క్షీణతను చవిచూసింది. పండగ సీజన్ అన్ని కంపెనీలకు ఉత్సాహాన్ని కలిగించగా, బజాజ్ ఆటో మాత్రం వెనుకబడింది. దీపావళి సందర్భంగా అక్టోబర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు బాగా జరిగాయి. చెన్నైకి చెందిన టీవీఎస్ మోటార్స్ దేశీయ అమ్మకాల్లో (వైఓవై) 13శాతం పెరుగుదలను సాధించింది. ఈ కంపెనీ 3,90,489 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో 3,44,957 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాదిలో పోల్చితే ఈసారి విక్రయాల్లో మంచి వృద్ధి నెలకొంది. అలాగే టీవీఎస్ ఎలక్ట్రిక్ వెహికల్ విభాగం లోనూ ముందంజలో దూసుకుపోతోంది. దాదాపు 45 శాతం మేర అమ్మకాలను పెంచుకుంది. దేశ ప్రజలకు టీవీఎస్ వాహనాల మీద నమ్మకానికి ఇదినిదర్శనంగా నిలుస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన హీరో మోటాకార్ప్ కూడా పండగ సమయంలో అమ్మకాలను గణనీయంగా పెంచుకుంది. దేశీయ విక్రయాల్లో 17.4 శాతం వృద్ధిని నమోదు చేసింది. గ్రాండ్ ఇండియన్ ఫెస్టివల్ ఆఫ్ ట్రస్టు ప్రచారం ద్వారా ఈ అక్టోబర్‌లో 657,403 యూనిట్లను విక్రయించింది. ముఖ్యంగా ధన్ తేరాస్‌లో జోరుగా విక్రయాలు జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కూడా హీరో మోటోకార్ప్ వాహనాలకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా 100 సీసీ, 125 సీసీ సెగ్మెంట్ వాహనాలపై కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. రాయల్ ఎన్ ఫీల్డ్ కూడా పండగ సందర్భంగా విక్రయాలను పెంచుకుంది. దాదాపు 26 శాతం వృద్ధిని సాధించింది. అక్టోబర్ నెలలో 1,01,886 యూనిట్ల అమ్మకాలు జరిగింది. గతేడాది ఇదే నెలలో 80,958 యూనిట్లను మాత్రమే విక్రయించింది. దీంతో ఈ దీపావళి ఆ కంపెనీకి ఉత్సాహం కలిగించింది. క్లాసిక్, కొత్త మోడళ్లకు బాగా డిమాండ్ ఏర్పడింది. బజాజ్ ఆటో కంపెనీకి మాత్రం దీపావళి కలిసి రాలేదు. ఈ సంస్థ వాహనాల విక్రయాలు 8శాతం తగ్గిపోయాయి. కేవలం 2,55,909 యూనిట్లను మాత్రమే అక్టోబర్ నెలలో విక్రయించగలిగింది. దేశంలోని ద్విచక్ర తయారీదారులు అక్టోబర్‌లో ఎగుమతుల్లో గణనీయమైన ప్రగతి సాధించారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు తర్వాత బలంగా పుంజుకొన్నాయి. ఇంట్రాడే కనిష్టాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర రాణించగా, నిఫ్టీ 24,200పాయింట్ల ఎగువన ముగిసింది. మెటల్, ఫైనాన్షియల్, బ్యాంకింగ్, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం భారీ నష్టాల నుంచి సూచీలు కోలుకున్నాయి. సెన్సెక్స్ ఉదయం 78,542.16 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,296.70 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివర్లో కొనుగోళ్ల మద్దతు కారణంగా పైకి ఎగబాకింది. చివరికి 694.39 పాయింట్లు పెరిగి 79,476.63 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 217 పాయింట్లు పెరిగి 24,213.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.11 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. సెన్సెక్స్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్‌బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.53 డాలర్లు వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,747 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.